fb/prajasakti, www.prajasakti.com

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 38 సంచిక : 81 | విజయవాడ, శనివారం 24 మార్చి 2018 | 12 + 12 పేజీలు వెల : 4.00



తెలుగు ప్రజలంతా ఏకమవ్వాలి

సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, రామకృష్ణ పిలుపు

7

లోక్‌పాల్ నియామకం కోసం అన్నా హజారే ఆమరణ నిరశన



9

అ తి విశ్వాసం!

'ఆ' సమయంలో సభలో 36 మందే

గైర్హాజరైన టిడిపి సభ్యులు

వాయిదా పడటంతో ఊపిరి పీల్చుకున్న రాష్ట్ర నేతలు

ఇక కాంగ్రెస్ అవిశ్వాసం



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నరేంద్రమోడీ ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం పట్ల రాష్ట్ర ఎంపీలు సీరియస్‌గా లేరా? శుక్రవారం లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు ఇదే అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి. టిఆర్‌ఎస్, ఎఐడిఎంకె నిరసనల నేపథ్యంలో స్పీకర్ ప్రతిరోజు మాదిరే వాయిదా వేశారు కాబట్టి సరిపోయింది. దానికి భిన్నంగా సభ్యుల లెక్కింపునకు ఆదేశాలు జారీ చేసిఉంటే పరిస్థితి మరోలా ఉండేది. అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు వచ్చే అవకాశం లేకుండా పోయి ఉండేది. ఆ సమయంలో అవిశ్వాస తీర్మానానికి పరిగణలోకి తీసుకోవడానికి అవసరమైన కనీస సభ్యులు కూడా సభలో లేకపోవడమే దీనికి కారణం. అయితే, స్పీకర్ వాయిదా వేయడంతో సభలో ఉన్న సభ్యులతో పాటు, బయట ఉన్న రాష్ట్ర నేతలు కూడా ఊపిరి పీల్చుకున్నారు. అవిశ్వాస తీర్మాన నోటీస్ ఇచ్చిన టిడిపి సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో గైర్హాజరు కావడం విశేషం. దీంతో టిడిపి చిత్తశుద్ధిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసిపి సభ్యులు సభలో ఉన్నప్పటికీ అవసరమైన మద్దతు కూడగట్టడంపై దృష్టి సారించకపోవడం కూడా విమర్శలకు దారి తీసింది. ఈ రెండు పార్టీల వైఖరి ఇలా ఉండగా కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి తాజాగా కాంగ్రెస్ పార్టీ నోటీస్ ఇచ్చింది. ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేత మల్లికార్జున ఖర్గే అవిశ్వాస నోటీస్‌ను స్పీకర్ కార్యాలయానికి అందచేశారు. మంగళవారం నాటి సభ కార్యక్రమాల్లో తమ నోటీస్‌ను చేర్చాలని ఆయన కోరారు.

సభలో ఏం జరిగింది?

లోక్‌సభలో ఆరో రోజూ పరిస్థితిలో మార్పు రాలేదు. శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే అమర వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళుర్పిస్తూ సభ మౌనం పాటించింది. మౌనం ముగిసిందనడానికి సూచనగా మిగతా 9లో

బీహార్‌లో భారీ పేలుడు

ఐదుగురు మృతి, 18 మందికి గాయాలు

పాట్నా : బీహార్ నలంద జిల్లాలో అక్రమంగా తయారు చేస్తున్న మందుగుండు తయారీ కేంద్రంలో గురువారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. 18 మంది గాయపడ్డారు. దీనిపై ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో నిందితుని ముగ్గురు పిల్లలతో పాటు సోదరి, మరో వ్యక్తి మృతి చెందగా, గాయపడిన వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పటల్‌కు తరలించారని డిఎం తెలిపారు. అక్రమంగా మందుగుండు తయారు చేస్తున్న వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మీ-సేవ బాదుడు

రూ.10 చొప్పున యూజర్ ఛార్జీల పెంపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మీ- సేవాల్లో డిజిటల్ ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు వసూలు చేసే యూజర్ ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రూ.25గా ఉన్న ఎ కేటగిరీ సర్వీసుల యూజర్ ఛార్జీని రూ.35కు, రూ.35గాను, బి కేటగిరీ సర్వీసుల ఛార్జీని రూ.45కు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఛార్జీలను పెంచాలని మీ సేవా నిర్వాహకుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మీ సేవా యూజర్ ఛార్జీలను పెంచడం వల్ల ధ్రువీకరణ పత్రాలను పొందే ప్రతిసారీ సామాన్యులపై భారం పడనుంది.

26న శ్రీరామ నవమి సెలవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీరామ నవమి సందర్భంగా ఈనెల 26ను సాధారణ సెలవుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. శ్రీరామ నవమి సెలవును మార్చి 25 (ఆదివారం) ప్రభుత్వం ముందు ప్రకటించగా, దేవాదాయ శాఖ అభ్యర్ధన మేరకు ఈ సెలవును 26కు మార్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ట్రంప్ టెర్రర్

చైనా పై వాణిజ్య ఆంక్షలు
దీటుగా ప్రతిస్పందన
కుప్ప కూలిన స్టాక్‌మార్కెట్లు

వాషింగ్టన్ : చైనా పై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం కార్పొరేట్ ప్రపంచాన్ని వణికించింది. వాణిజ్య యుద్ధం తప్పదన్న అంచనాలతో మార్కెట్ల పతనం ప్రారంభమైంది. అమెరికా, ఐరోపాలతో పాటు అన్ని దేశాల్లోనూ మార్కెట్లు నష్టాలతో ప్రారంభమయ్యాయిఈ అంచనాలకు తగ్గట్టుగానే చైనా దీటుగా స్పందించడంతో ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. భారత్ పై కూడా దీని ప్రభావం గణనీయంగా పడింది. సెన్సెక్స్, నిఫ్టీలు దిగువకు పరుగులు తీశాయి. అధికారంలోకి వచ్చినప్పటినుండి చైనాపై ఒంటికాలితో లేస్తున్న ట్రంప్ గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఆ దేశం నుండి చేసుకునే దిగుమతులపై భారీ ఎత్తున సుంకాలు వసూలు చేయాలని, పెట్టుబడులపై ఆంక్షలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. చైనా నుండి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినయంతో ఇతర సామాగ్రిపై సుంకాలు విధించాలని ఈ ఆదేశాల్లో ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా కార్పొరేషన్లు ఎదుర్కొంటున్న నష్టాలను తగ్గించడానికి సుంకాలను విధించామని అమెరికా అధికారులు తెలిపారు. చైనాకు సంబంధించిన 1300రకాల ఉత్పత్తులపై సుంకాలు విధించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. రానున్న రెండు మాసాల్లో ఈ నిర్ణయం పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని వివరించారు. మొత్తంగా 50 బిలియన్ డాలర్ల వరకు సుంకాలు విధిస్తామని చెప్పారు.

భయపడం ... చైనా

అమెరికా ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని ఎదుర్కొంటామని, బెదిరింపులకు భయపడమని చైనా పేర్కొంది. పరస్పరం ప్రయోజనకరంగా వున్న వాణిజ్య సంబంధాలను పట్టించుకోకుండా ఈ తరహా చర్యలు తీసుకోవడం సరికాదని తెలిపింది. అమెరికా వైఖరి ఇదే మాదిరి కొనసాగితే తాము కూడా అమెరికాపై వాణిజ్య ఆంక్షలు ప్రకటిస్తామని, ఆ దేశ ఉత్పత్తులపై సుంకాలు విధిస్తామని తెలిపింది. అమెరికాకు చెందిన ఏడు కేటగిరీలలోని 128 రకాల ఉత్పత్తులపై తాము కూడా సుంకాలు విధించే అవకాశం ఉందని చైనా వాణిజ్యమంత్రిత్వశాఖ తెలిపింది. డబ్ల్యుటిఓ నిబంధనలకు అనుగుణంగా, దిగుమతుల జాబితాలోని కొన్నింటిపై రాయితీలు నిలుపుచేయాలని చైనా నిర్ణయించింది. చైనాపై అమెరికా ఆంక్షల ప్రభావాన్ని సమీక్షించిన తరువాత పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

రోజంతా నష్టాల్లోనే....

అమెరికా చర్యకు దీటుగా చైనా ప్రతిస్పందించడంతో ప్రపంచవ్యాప్తంగా శుక్రవారమంతా మార్కెట్లు కోలుకోలేదు. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లవి సాయంత్రం వరకు అదే స్థితి. దేశంలో సెన్సెక్స్ 400 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టి 10,000 దిగువకు చేరింది.. అమెరికా డౌజోన్స్202 పాయించట్లు పడిపోగా, యూరప్‌లో జర్మని1.7,ఫ్రాన్స్ 1.38, ఇటలీ 1.85, గ్రీస్ 1.57 శాతం పడిపోయాయి.



హీరో మోటార్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

రాయలసీమలో అత్యుత్తమ ఆటోమొబైల్ హబ్

పరిశ్రమల ద్వారా 44 లక్షల మందికి ఉపాధి
'హీరో' మోటార్స్ శంకుస్థాపనలో చంద్రబాబు

ప్రజాశక్తి – తిరుపతి ప్రతినిధి

భారతదేశంలోనే అత్యుత్తమ ఆటోమొబైల్ హబ్‌ను రాయలసీమలోని చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో నిర్మించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఏర్పాటయ్యే పరిశ్రమల ద్వారా 44 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా సత్యవేడు మండలం మదనంపాళెంలో 'హీరో' మోటార్స్ పరిశ్రమకు సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ద్విచక్రవాహన కంపెనీ హీరో మోటార్స్ దక్షిణ భారతదేశంలోకి రావడం గర్వకారణమన్నారు. 600 ఎకరాల్లో రూ.1,600 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమ మిగతా 9లో



జెఎన్‌యు లాంగ్‌మార్చ్

మహారాష్ట్ర రైతాంగ లాంగ్ మార్చ్ నుంచి స్ఫూర్తి పొందిన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు) విద్యార్థులు, ప్రొఫెసర్లు చారిత్రాత్మక లాంగ్ మార్చ్ చేపట్టారు. విశ్వవిద్యాలయంలో యాజమాన్య నిరంకుశ చర్యలను విరమించుకోవాలని, లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలపై అరెస్టయిన ప్రొఫెసర్ అతుల్ జోహ్రీకి బెయిల్ రద్దు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం అందించాలని, విద్యా స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. జెఎన్‌యు విద్యార్థులు, ప్రొఫెసర్లు జెఎన్‌యు నుంచి పార్లమెంట్ వరకు శాంతియుతంగా నిర్వహించిన ప్రదర్శనపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. దీంతో పలువురు గాయపడ్డారు. విద్యార్థులకు, సిబ్బందికి మద్దతుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ప్రభృతులు మద్దతు తెలిపారు. (పూర్తి కథనం 8లో)

నిధులు అడిగితే రాష్ట్రంపై యుద్ధం

- అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్రం : టిడిపి
- ఎన్నికలకు వెళ్లండి చూద్దాం: బిజెపి
- జాతీయ విద్యా సంస్థల స్థితిపై సభలో వాడివేడిగా వాగ్వివాదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విభజన చట్టంలో పేర్కొన్న జాతీయ విద్యా సంస్థల కోసం వేల కోట్ల రూపాయల విలువైన భూములను కేటాయించినా నిర్మాణానికి నామమా త్రపు నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధిని కేంద్రం అడ్డుకుంటోందని చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి విమర్శించారు. చట్టంలో పేర్కొన్న జాతీయ విద్యా సంస్థల స్థితి అనే అంశంపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ సాగింది. ఈ సందర్భంగా టిడిపి, బిజెపి నేతలు పరస్పర ఆరోపణలకు దిగారు. ఒకరిపై ఒకరు విమర్శలతో సభను హోరెత్తించారు. ఎవరేం మాట్లాడుతున్నారో తెలియని గందరగోళ స్థితి నెలకొనడంతో స్పీకర్ జోక్యం చేసుకుని ఉభయ పార్టీల వారినీ ముదాయించారు. పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏడు జాతీయ విద్యా సంస్థలకు రూ.9,136 కోట్లు రావాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం రూ.119.34 కోట్లు మాత్రమే విడుదల చేశారని స్పష్టం చేశారు. చట్టంలో ఉన్నవి అడిగితే రాష్ట్రంపై యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. సెంటిమెంట్‌తో డబ్బులొస్తాయా అంటూ రాష్ట్ర ప్రజల్ని అవమానిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన వారు బతికి బట్టకట్టలేదని విషయాన్ని ప్రధాని మోడీకి చెబుతున్నామని హెచ్చరించారు. జాతీయ విద్యా సంస్థలకు కేంద్రం కేటాయింపులు చూస్తుంటే మొత్తం పూర్తవ్వాలంటే సుమారు వందేళ్లుపట్టే అవకాశం ఉందని ఎమ్మెల్యే రామానాయుడు చెప్పారు. ఢిల్లీ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలను బిజెపి సభ్యులు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి న్యాయ బద్ధంగా రావాల్సినవి కూడా ఇవ్వకుండా ఏదో ఇస్తున్నట్లు చెప్పడాన్ని తప్పు పడుతున్నామని ఎమ్మెల్యే శ్రావణకుమార్ తెలిపారు. ప్రధాని మోడీ తన జేబులో డబ్బులేమీ రాష్ట్రానికి ఇవ్వడం లేదన్నారు. భూములిస్తే డబ్బిచ్చినట్లేనా అని అడగటం బిజెపికి తగదని ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు.

ఎన్నికలకు వెళ్లండి చూద్దాం: విష్ణుకుమార్‌రాజు

టిడిపి ఎమ్మెల్యే వ్యాఖ్యలను బిజెపి ఎమ్మెల్యేలు ఆకుల సత్యనారాయణ, విష్ణుకుమార్‌రాజు తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్) భూ కేటాయింపులకు 2018 మార్చి 8న జీవో విడుదల చేసినట్లు గుర్తు చేశారు. కొన్ని సంస్థలకు కేటాయించిన భూమి లిటిగేషన్‌లో ఉందని, మరికొన్ని సంస్థలకు కేటాయించిన భూమికి ప్రహరీ కూడా నిర్మించలేదని తెలిపారు. విష్ణుకుమార్‌రాజు అసహనం వ్యక్తం చేస్తూ 'మీరు కూడా రాజీనామాలు చేసి ఎన్నికలకు వెళ్లండి చూద్దాం' అంటూ సవాలు విసిరారు. కేంద్రంపై బురద మిగతా 9లో

బిసి కమిషన్ చైర్మన్ మంజునాథ్ రాజీనామా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జస్టిస్ మంజునాథ్ తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం తన రాజీనామా లేఖను ఇమెయిల్ ద్వారా ముఖ్యమంత్రికి పంపారు. ప్రభుత్వం తనకు అప్పగించిన పని పూర్తి చేశామని, నివేదికను కూడా ప్రభుత్వానికి అందజేశామని, దీంతో తన బాధ్యతలు పూర్తి అయ్యాయని, అందుకే తాను రాజీనామా చేస్తున్నట్టు మంజునాథ్ తన లేఖలో పేర్కొన్నట్టు తెలిసింది. కాపు రిజర్వేషన్ అంశంలో జస్టిస్ మంజునాథ్‌ను బిసి కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే.

కొవ్వొత్తుల ప్రదర్శన

మచిలీపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న మధు, రామకృష్ణ, చలసాని శ్రీనివాసరావు, రఘు పద్మశ్రీ తదితరులు



హోదా కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - మచిలీపట్నం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, మాజీ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) నాయకత్వంలో జిల్లా కోర్టు సెంటర్ నుంచి కోనేరుసెంటర్ వరకు జరిగిన ఈ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొన్నారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్న ఈ ప్రదర్శన ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీలకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా విషయంలో నిద్రపోతున్నారని మండిపడ్డారు. ప్యాకేజీకి కక్కుర్తి పడ్డారని విమర్శించారు. నేడు బిజెపి మోసం చేసిందంటూ గగ్గోలు పెడుతూ.. హోదా అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఉద్యమం అంతం కాదని ఆరంభం మాత్రమేనన్నారు. జిల్లా కేంద్రం మచిలీపట్నంలో చేపట్టిన ఈ కొవ్వొత్తుల ప్రదర్శన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో, మండలాల్లో చేస్తామన్నారు. హోదా సాధించిన తర్వాత విజయోత్సవ సభ కోనేరు సెంటర్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మండిపడ్డారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఆర్.రఘు, సిపిఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, వైసిపి నాయకులు పేర్ని వెంకట్రామయ్య, జనసేన నాయకులు వాలిశెట్టి మల్లి తదితరులు పాల్గొన్నారు.



కోస్తాలో పొడి వాతావరణం

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

కోస్తాలో రాబోయే నాలుగురోజుల పాటు పొడి వాతావరణం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ శుక్రవారం ప్రకటించింది. పశ్చిమ బెంగాల్ పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, అక్కడి నుంచి గ్యాంగ్‌టక్, ఒడిశా, కోస్తాంధ్రప్రదేశ్, రాయలసీమ మీదుగా అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలోని శ్రీలంక తీరంలో 1.5 నుంచి 2.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని తెలిపింది. శనివారం రాయలసీమలో 40 నుంచి 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది.

ప్రజ్ఞ

1. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు మెచ్చిన గమ్యస్థానాల్లో ఢిల్లీకి లభించిన స్థానం?
2. ఫేస్‌బుక్ సీఈవో ఎవరు?
3. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైనదెవరు?
4. ఐదు రోజుల పర్యటనలో భాగంగా గురువారం భారత్‌లో వచ్చిన జర్మన్ అధ్యక్షుడు ఎవరు?
5. రష్యాకు మరోసారి అధ్యక్షుడుగా ఎన్నికైన వ్యక్తి?

సమాధానాలు 7లో

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగ పడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి దినపత్రిక, ఎంబి విజ్ఞానకేంద్రం, డోర్.నెం.27-30-4, గవర్నరుపేట, విజయవాడ-520002కు కానీ editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

రెండేళ్లలో లక్ష విద్యుత్ వాహనాలు

- ఎలక్ట్రిక్ వాహన సంవత్సరంగా 2018
- త్వరలో నూతన పాలసీ
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో




ఎలక్ట్రిక్ వాహనాల సంవత్సరంగా 2018ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు ప్రకటించారు. రెండేళ్లలో రాష్ట్రంలో లక్ష వాహనాలను ప్రవేశ పెట్టాలనేది లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడంతో, యువతకు ఉపాధి కల్పించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తామన్నారు. ఎలక్ట్రిక్ వాహన రంగం అభివృద్ధికి గల అవకాశాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అందించాల్సిన ప్రోత్సాహంపై అధికారులు, తయారీదారులతో సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులకు భారీగా ప్రోత్సాహకాలు అందిస్తామని, త్వరలోనే ఇందుకు సంబంధించి పాలసీని రూపొందిస్తామని చెప్పారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ముందుగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించేలా కార్యాచరణ చేపడతామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో వాతావరణ కాలుష్యంలో వచ్చిన మార్పులను సైతం అంచనా వేస్తామన్నారు. ముందుగా పది వేల ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగిస్తామని, ఆర్టీసిలో కూడా ఎలక్ట్రిక్ బస్సులు ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో చేకూరే ప్రయోజనాలను, ఈ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ వివరించారు. 'ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ వాహన రంగ విధానం' ముసాయిదాను ప్రస్తావించారు. ముందుగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలని యోచిస్తున్నామని, రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు, ఎస్‌జిఎస్‌టిలో మినహాయింపులకు పాలసీలో అవకాశం వుంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ యూనిట్లను వీలున్న ప్రతి చోటా ఏర్పాటు చేసేలా ఔత్సాహికులను ప్రోత్సహిస్తామని, ఇది వారికి మంచి ఆదాయ వనరు అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ప్రతి అపార్ట్‌మెంట్‌లో విద్యుత్ శాఖ ద్వారా నేరుగా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్లు, స్టార్టప్‌లకు సంబంధించి ఎంఎస్‌ఎంఇల ఏర్పాటుకు ప్రత్యేకంగా సెజ్ ఏర్పాటు చేస్తామని, ఇ-రిక్షాలను నడిపేందుకు వీలుగా త్వరలోనే అనుమతులు ఇస్తామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో యూఎస్, చైనా, నెదర్లాండ్, ఫ్రాన్స్, జపాన్, దక్షిణకొరియాలు అగ్రగామిగా ఉన్నాయని, వాటిని అధిగమించేలా ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రోడ్లపై తిరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు వాహనదారులు అప్‌గ్రేడ్ కావడం వల్ల అయ్యే వ్యయభారం, చేకూరే ప్రయోజనంపైనా ముఖ్యమంత్రి సమావేశంలో చర్చించారు. ఇఇఎస్ఎల్ భాగస్వామ్యంతో పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో 300 ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. 10 వేల వాహనాలు పంపిణీ చేసేందుకు ఇఇఎస్ఎల్‌తో ఇటీవల అవగాహన ఒప్పందం కుదరగా, వీలైనంత త్వరలో 10 వేల వాహనాలు సమకూర్చాలని ఇఇఎస్ఎల్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాన్ని చార్జింగ్ చేసేందుకయ్యే సమయాన్ని తగ్గించే టెక్నాలజీని అభివృద్ధి చేయాలన్నారు. పవన విద్యుత్‌లో దేశంలోనే రాష్ట్రం అత్యధిక ఉత్పత్తి సాధించినందుకు గాను నెడ్‌క్యాప్‌కు 'బెస్ట్ ఫర్ఫార్మింగ్ నోడల్ ఏజెన్సీ అవార్డు'ను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ ఇవ్వడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. 2016-17 సంవత్సరంలో 2,187.45 మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి చేశామని నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు వివరించగా, ముఖ్యమంత్రి అభినందించారు. సమావేశంలో చివరగా ఇఇఎస్ఎల్‌తో సిఆర్‌డిఎ, ఇపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, విఎంసి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

నేటి నుంచి బస్సు జాతాలు

సిపిఎం అఖిల భారత మహాసభలపై ప్రచారం

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో



సిపిఎం 22వ అఖిల భారత మహాసభల ప్రచారం కోసం ఆ పార్టీ తెలంగాణ కమిటీ బస్సుజాతలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శనివారం రెండు చోట్ల నుంచి ఈ బస్సు జాతాలు ప్రారంభమవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం (మంచాల మండల ఆరుట్ల) నుంచి ప్రారంభం కానున్న బస్సుజాతాను సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభిస్తారు. ఈ బస్ జాతా రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటించనుంది. ఈ జాతాకు రాష్ట్ర కేంద్రం నుంచి కిల్లె గోపాల్, స్కైలాబ్ బాబు నాయకత్వం వహిస్తారు. రెండోజాతను భువనగిరిలో సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంబి.స్తారు. ఈ జాతా యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం. భద్రాద్రి, కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ అర్బన్, అండ్ రూరల్, మహబూబా బాద్, జనగాం జిల్లాల్లో పర్యటించనుంది. ఈ జాతాకు రాష్ట్ర కేంద్రం నుంచి జాన్ వెస్లీ, సాంబశివ నాయకత్వం వహిస్తారు. ఈ జాతా పర్యటనల్లో భాగంగా పలు జిల్లాల ప్రచారంలో సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్, సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పి మధు, తెలంగాణ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొంటారని సిపిఎం తెలంగాణ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రచార రథాలను అఖిల భారత మహాసభల ప్రచార కమిటీ చైర్మన్ జాలకంటి రంగారెడ్డి, తెలంగాణ కమిటీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకట్ శనివారం పరిశీలించారు.

తెలంగాణ అభివృద్ధికి 25న సిపిఎం సెమినార్

సిపిఎం 22వ అఖిల భారత మహాసభల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి సెమినార్‌ను రాష్ట్ర కమిటీ నిర్వహించనుంది. ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా' అంశంపై పూర్తి రోజు సెమినార్ నిర్వహించనున్నారు. తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధ్యక్షతన జరిగే ఈ సెమినార్‌లో శాసన మండలి మాజీ సభ్యులు కె నాగేశ్వర్, అఖిల భారత కిసాన్‌సభ జాతీయ సహాయ కార్యదర్శి విజూ కృష్ణన్, 'నవతెలంగాణ' ఎడిటర్ ఎస్ వీరయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, టీమాస్ ఫోరం చైర్మన్ కంచె అయిలయ్య, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ తిరుమలి, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొంటారు.

రాజ్యసభ మూడు స్థానాలూ టిఆర్‌ఎస్‌కే

విప్ ధిక్కరించిన ఎమ్మెల్యేలపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు


ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో రాజ్యసభ సీట్ల ఖాళీలకు జరిగిన ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ విజయం సాధించింది. ఎన్నిక జరిగిన మూడు రాజ్యసభ స్థానాలనూ టిఆర్ఎస్ కైవసం చేసుకుంది. మొత్తం 108 ఓట్లు పోలవ్వగా తెరాస అభ్యర్థులు బండ ప్రకాశ్‌కు 33 ఓట్లు, బడుగుల లింగయ్యకు 32 ఓట్లు, జోగినిపల్లి సంతోష్ కుమార్‌కు 32 ఓట్లు వచ్చాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహాచార్యులు వారిని విజేతలుగా అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు 10 ఓట్లు లభించాయి. ఆయనకు 11 ఓట్లు రావాల్సి ఉన్నప్పటికీ స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఓటును ఇసి పరిగణలోకి తీసుకోలేదు. కాంగ్రెస్ ఏజెంటుకు చూపించి ఓటు వేయడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇసికి ఫిర్యాదు చేశారు. దీంతో నిబంధనల ప్రకారం దొంతి మాధవరెడ్డి ఓటును అధికారులు పరిగణలోకి తీసుకోలేదు. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలు విప్ ధిక్కరించారని కాంగ్రెస్ ఇసికి ఫిర్యాదు చేసింది. టిడిపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఏప్రిల్ 2న రాజ్యసభ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత హక్కుల కోసం పోరాటం

పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత హక్కుల కోసం పోరాటం చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అన్యాయంపై ఎదురుతిరగడంలో వారిచ్చిన స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. బానిస శృంఖలాల నుంచి భరతమాతను విడిపించేందుకు 1931 మార్చి 23న మాతృదేశం కోసం బలిదానాలు చేశారన్నారు. వారి ఆత్మార్పణలను తెలుగు రాష్ట్రాల యువత ప్రత్యేకంగా స్మరించుకోవడం గర్వకారణమన్నారు. ఆర్థికంగా మెరుగైన పరిస్థితులను తీసుకురావడంలో ప్రభుత్వాలు విఫమయ్యాయని, భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో జనసేన హక్కుల కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.



ఆర్‌జిఐ ఎయిర్‌పోర్ట్ విస్తరణకు సహకారం

ఇంధన సుంకాన్ని తగ్గిస్తాం: తెలంగాణ సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'దశాబ్దపు శ్రేష్టత' పేరుతో కార్యక్రమాన్ని ఎయిర్‌పోర్టులోని హజ్ టెర్మినల్ వద్ద శనివారం నిర్వహించారు. ముందుగా ఎయిర్‌పోర్టు విస్తరణపై జిఎంఆర్ సంస్థ చైర్మెన్ గ్రంధి మల్లికార్జునరావుతో కెసిఆర్ చర్చించారు. అనంతరం దేశంలోనే తొలి స్మార్ట్, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు సిటీని ప్రారంభించారు. దశాబ్దపు శ్రేష్టతను పురస్కరించుకుని స్మారక స్టాంప్, ఎన్వలప్‌ను విడుదల చేశారు. దేశంలోనే అతిపెద్ద ఎగ్జిబిషన్, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి పునాదిరాయి వేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టును దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దినందుకు జీఎంఆర్ సంస్థకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్‌పోర్టు అభివృద్ధికి వీలుగా ఇంధన సుంకం తగ్గిస్తామని చెప్పారు. మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో 50 ఎకరాల్లో రూ.750 కోట్లతో ఎయిర్‌పోర్టు సిటీ నిర్మాణం, ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. జీఎంఆర్ సంస్థ చైర్మెన్ గ్రంధి మల్లిఖర్జునరావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో ఎయిర్‌పోర్టు విస్తరణ వేగవంతం చేస్తామన్నారు. 2014లో ప్రయాణికుల వృద్ధిరేటు ఏడు శాతం ఉండగా నేడు అది 21 శాతానికి పెరిగిందని చెప్పారు. ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో జాతీయ ఆస్తులను సృష్టించడాన్ని గర్వంగా భావిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి స్వప్నం సాకారం చేయడానికి జీఎంఆర్ ఎయిర్‌పోర్టు తోడ్పాటునందిస్తూ సమ్మిళిత అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు.

నన్నయ సెట్-2018 నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-అమలాపురం(తూర్పుగోదావరి)

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (నన్నయ సెట్)-2018 నోటిఫికేషన్‌ను ఉప కులపతి ముర్రు ముత్యాలనాయుడు శుక్రవారం విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని ఎస్‌కెబిఆర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్ట్సులో 14 పీజీ కోర్సులు, సైన్సులో 17 పీజీ కోర్సులకు సంబంధించి ఈ సెట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తుదారులు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, పిహెచ్‌సి అభ్యర్థులు రూ.300 చెల్లించాలని తెలిపారు. మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వీలుంటుందన్నారు. మే 7న సెట్ నిర్వహిస్తామని తెలిపారు. మే 1 నుంచి హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు www.aknuboa.in, www.nannayauniversity.info, www.aknu.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఉత్సాహంగా ఎస్‌ఎఫ్‌ఐ సాంస్కృతిక మేళా

ప్రజాశక్తి - ఎఎన్‌యు(గుంటూరు)



ఎఎన్‌యులో నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా 'ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు జ్ఞాపకాలతో ప్రతిభా వేదిక' పేరుతో శుక్రవారం సాంస్కృతిక మేళా నిర్వహించారు. విద్యార్థులను ఆటా.. పాటలతో ఉత్సాహపరిచారు. పాశ్చాత్య సంస్కృతికి భిన్నంగా గేయాలను ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విసి రాజేంద్రప్రసాద్ తొలుత భగత్‌సింగ్, ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ ఎంవిఎస్ పేరుతో స్కూల్ ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తుండడం అభినందనీయమన్నారు. సామాజిక బాధ్యతతో చేస్తున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని చెప్పారు. దర్శకులు కె.శాంతారావు మాట్లాడుతూ యువత నవశక్తితో సామాజిక స్పృహతో దిశ నిర్దేశం చేయగలిగేలా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అభ్యుదయ గేయాలను ఆలపించడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ రిజిస్ట్రార్ సిహెచ్.హరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.భగవాన్‌దాస్, వర్శిటీ వికాస నాయకులు కె.భానుప్రసాద్, కె.నాగలక్ష్మి, పిఎన్ఎం నాయకులు పివి.రమణ, కిన్నెర్, ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, సురేఖ పాల్గొన్నారు.

ప్రత్యేకం

పోలవరం అథారిటీపై స్పష్టత ఇవ్వాలి

- కేంద్రానికి నిపుణుల కమిటీ సూచన
- నిధుల వ్యయాన్ని ఆన్‌లైన్‌లో ఉంచాలని సూచన
- పనుల తీరుపై పెద్దగా స్పందించని కమిటీ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి



పోలవరం ప్రాజెక్టు అథారిటీ విధి విధానాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని అధ్యయనం చేసేందుకు నియమించిన కేంద్ర నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. ఈ మేరకు పలు సూచనలతో కమిటీ కేంద్రానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ ప్రతిని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పంపించింది. కమిటీ నివేదికలోని అనుకూల, ప్రతికూల అంశాలను రాష్ట్ర అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

ప్రాజెక్టు భౌతిక నిర్మాణ పనులపై ఎటువంటి వ్యతిరేక సూచనలూ కమిటీ తన నివేదికలో పెద్దగా చేయక పోవడాన్ని అధికారులు స్వాగతిస్తున్నారు. అయితే వ్యయం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పెట్టాలని, ఇతర అంశాల్లో చేసిన మరికొన్ని సూచనలు రాష్ట్ర నీటి పారుదల అధికారులకు ఇబ్బందికరంగానే ఉంటాయన్న భావన వ్యక్తమవుతోంది. రూ. 58 వేల కోట్లకు పెంచిన అంచనాలపైనా పరిశీలన అవసరమంటూ కమిటీ చేసిన వ్యాఖ్యల వల్ల సమస్యలు రావచ్చంటున్నారు. మొత్తంగా కమిటీ సిఫార్సులు మిశ్రమ ఫలితాలుగా ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు విశ్లేషిస్తున్నారు. ప్రాజెక్టును వేగవంతం చేసేందుకుగాను ముందుగా సరిహద్దు రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్‌గఢ్ లలో పబ్లిక్ హియరింగ్‌లు (పజాభిప్రాయ సేకరణ) నిర్వహించాలని కమిటీ స్పష్టం చేసింది. ఈ రెండు రాష్ట్రాలు పోలవరంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, ప్రాజెక్టు ముంపు ప్రాంతాల సమస్యలపై ఆ రాష్ట్రాలతో చర్చించాలని, ఆ రెండు రాష్ట్రాలూ కేంద్రంతోనూ మాట్లాడాల్సి వుంటుందని కమిటీ పేర్కొంది. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా తెచ్చుకో వాలని అథారిటీకి సూచించింది. పోలవరం ప్రాజె క్టుకు సంబంధించి 22 ప్యాకేజిలు, వాటిలో చేస్తున్న పనులు, చేసిన ఖర్చు, కాంట్రాక్టర్ల వివరాలను కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని సూచించింది.

పోలవరం ప్రాజెక్టు అథారిటీకి విధి విధానాలపై స్పష్టత లేదన్న భావాన్ని కమిటీ వ్యక్తం చేసింది. అథారిటీ పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం పనులపై అథారిటీ పాత్రని స్పష్టం చేయాలని సూచించింది. అలాగే పోలవరం డ్యామ్ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది.

ప్రాజెక్టు అంచనా వ్యయం పెంపుపైనే కమిటీ స్పందించింది. ఇప్పటికే రూ.16 వేల కోట్ల చనాలను కేంద్రం ఆమోదించిందని, అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 58 వేల కోట్లకు అంచనాల పెంచుతూ కొత్త ప్రతిపాదనలు పంపించిదని కమిటీ పేర్కొంటూ, ఇవి సిడబ్ల్యుసి పరిశీలనలో ఉన్నాయని, ఈ పెంపునకు కారణమైన పత్రాలను కూడా పంపించిన తరువాత మాత్రమే పెంపు ప్రతిపాదనపై ఒక నిర్ణయం తీసుకుంటారని కమిటీ వ్యాఖ్యానించింది. ప్రాజెక్టు ప్రాంతంలో డంపింగ్ యార్డ్, కార్మికులకు వసతి, కార్యాలయాలకు సంబంధించిన వాటికి స్థలాన్ని లీజు పద్ధతిని తీసుకోవాలని, రానున్న కాలంలో వాటిని ఇతర అవసరాలకు ఉపయోగించుకునే అవకాశాలు ఉంటాయని కమిటీ సూచించింది.

ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ, ప్రస్తుతం ఎంత సేకరించారు, ఇంకా ఎంత సేకరించాల్సి ఉందన్న వివరాలను కూడా కేంద్రానికి తమ నివేదికలో కమిటీ పేర్కొంది. స్పిల్‌వే, హెడ్ వర్క్స్ పనుల్లో కొంత జాప్యం ఉన్నప్పటికీ, సీరియస్‌గా తీసుకునేంత స్థాయిలో లేదన్న భావాన్ని కమిటీ వ్యక్తం చేయడం కొంతవరకు అధికారులకు ఊరటనిచ్చేదిగా భావిస్తున్నారు.

సంక్షిప్తం

లేపాక్షి ఉత్సవాలకు అదనపు నిధులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లా లేపాక్షిలో నిర్వహించనున్న లేపాక్షి ఉత్సవాల నిర్వహణకు రూ.రెండు కోట్లు అదనంగా కేటాయించారు. ఈ మేరకు పర్యాటక శాఖ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ నుంచి అందిన ప్రతిపాదన మేరకు సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ, సంప్రదాయ క్రీడల నిర్వహణ, హెరిటేజ్ వాక్, 5కె రన్, సైకిల్ ర్యాలీల నిర్వహణ కోసం అదనపు నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

సత్యసాయి సమాధిని దర్శించుకున్నగవర్నర్

ప్రజాశక్తి- పుట్టపర్తి అర్బన్ (అనంతపురం)

తెలుగురాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. శుక్రవారం బెంగుళూరు నుంచి అనంతపురం జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి చేరుకున్న గవర్నర్‌కు శాంతిభవన్ వద్ద కలెక్టర్ వీరపాండియన్, ఎస్‌పి జివిజి అశోక్‌కుమార్, ఒయస్‌డి ఐశ్వర్యస్తోగి, ట్రస్టు సభ్యులు ఆర్‌జె.రత్నాకర్, చక్రవర్తి, కార్యదర్శి ప్రసాద్‌రావు, మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, ఆర్డీవో రామమోహన్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ బాబా సమాధిని దర్శించుకున్నారు. గవర్నర్‌కు మున్సిపల్‌చైర్మన్, కౌన్సిలర్లు శాలువాలతో సత్కరించి, బాబాచిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మధ్యాహ్నం 2.10 గంటలకు ఆయన బెంగుళూరుకు వెళ్లారు.

నీరవ్ మోడీ ఆస్తులు వెనక్కి : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో నీరవ్‌మోడీ సంస్థకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కెటి రామారావు అన్నారు. ప్రస్తుతం ఆ ఆస్తులు ఐటీ, ఈడీ సంస్థలు అటాచ్ చేశాయని చెప్పారు. రాష్ట్రంలో 19 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు కర్నె ప్రభాకర్, ఎంఎస్ ప్రభాకర్‌రావు అడిగిన ప్రశ్నలకు కెటిఆర్ సమాధానమిచ్చారు.

ఒక్క శాతం మంది వద్దే
73 శాతం సంపద ..!

- రాష్ట్రంలో 20 శాతం మంది పేదలే!
- సమ్మిళిత వృద్ధితోనే
- అసమానతలకు చెక్
- ఆర్థిక మంత్రి యనమల



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

. రాష్ట్రంలోని 73 శాతం సంపద కేవలం ఒక్క శాతం మంది వద్దే ఉండి పోయిందని, అసమానతలు తగ్గడం లేదని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆర్థికాభివృద్ధిలో అందరినీ భాగస్వాములుగా చేయకుంటే ఈ అసమానతలు పెరుగుతాయని స్పష్టం చేశారు. 344వ నిబంధన కింద సమ్మిళిత వృద్ధి అనే అంశంపై శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. తాజాగా ఆక్సఫర్డ్ యూనివర్సిటీ వారు చేసిన మల్టీ డైమన్షనల్ సర్వే ప్రకారం రాష్ట్రంలో పేదలు 21 శాతమని తేలిందన్నారు. పేదరిక నిష్పత్తి తగ్గినా పేదల సంఖ్య పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌ను పావర్టీ ఫ్రీ స్టేట్‌గా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అయితే అభివృద్ధిలో పేదలకు స్థానం లేకపోవడం సమస్యకు కారణమని ఆయన విశ్లేషించారు. సర్వీస్ సెక్టార్ బావుంటే అసమానతలు తగ్గి రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధి సాధ్యమవుతుందని యనమల అంచనా వేశారు. అందుకే సంక్షేమం కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో సుమారు రూ.67 వేల కోట్లు కేటాయించామన్నారు. పేదల ఆదాయం పెరగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశానికి అనుగుణంగా కేటాయింపులు చేసినట్లు వివరించారు. సోషల్ ఎంట్రప్రెన్యూర్స్‌ని తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వారు కూడా పెట్టుబడులు పెట్టగలిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత ఆంధ్రప్రదేశ్‌లో 71 శాతం జనాభా గ్రామాల్లో ఉండటం కూడా సమ్మిళిత వృద్ధి కుంటుబడటానికి కారణాలని తెలిపారు. ముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, సుగణమ్మ, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు.

500 ఎకరాలకే 'స్మార్ట్'

- పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్మార్ట్ సిటీ అంటే సిటీ మొత్తం స్మార్ట్‌గా తీర్చిదిద్దుతారనే అభిప్రాయాన్ని సభ్యులు మార్చుకోవాలని పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ సభ్యుల ప్రశ్నకు శుక్రవారం శాసనసభలో సమాధానంగా చెప్పారు. సిటీలో ఎంపిక చేసిన కేవలం 500 ఎకరాల పరిధిలో మౌలిక వసతులన్నీ కల్పించడమే స్మార్ట్‌సిటీ అని ఆయన వెల్లడించారు. హాకర్ జోన్లు, రోడ్లు స్మార్ట్ సిటీ పరిధిలోకి రావన్నారు. విశాఖలో ఈ పథకం కింద 47 ప్రాజెక్టులకు రూ.1,471 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. బిజెపి శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విశాఖ నగరంలోని తన నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయంలో వివక్ష చూపుతున్నారన్నారు. ధర్మానగర్ రైల్వే స్థలంలో రహదారి నిర్మాణానికి అనుమతి కోసం లేఖరాస్తే ఆ శాఖ అనుమతి ఇవ్వలేదన్నారు. నగర విస్తరణకు వై జంక్షన్ నుంచి బీచ్ రోడ్డు వరకూ రహదారి నిర్మించాలని కోరారు. మంత్రి జవాబిస్తూ కొండ ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేనందున ఇటీవల ఎస్ఎస్ఆర్ రేట్లను సవరిస్తూ సర్క్యులర్ జారీ చేశామన్నారు

కర్నూలుకు శాశ్వతంగా తాగునీరు

కర్నూలు నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అమృత పథకంలో రూ.250 కోట్ల వ్యయంతో హెచ్ఎన్ఎస్ఎస్ 118 కిలో మీటరు వద్ద గాజులతిన్నెకు 2 టిఎంసిల నీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ప్రస్తుతం 6 నెలలకు మునగాలపాడు సమ్మర్‌స్టోరేజి ట్యాంక్‌కు, గాజులతిన్నె నుంచి 1.18 టిఎంసిల నీటిని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ నెలాఖరున లేపాక్షికి హంద్రీ నీవా నీరు: మంత్రి దేవినేని

లేపాక్షికి ఈ నెలాఖరున హంద్రీనీవా నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేస్తారని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ఏప్రిల్‌లో హిందూపూర్, చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు, మేలో మడకశిరకు నీరు విడుదలవుతుం దన్నారు. ఈ ప్రాజెక్టుకు మూడున్నరేళ్లలో రూ.1,278 కోట్లు కేటాయిస్తే, రూ.3,202 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. దీంట్లో భాగంగా 69 లిఫ్టులున్నాయన్నారు. ఆరు లక్షల ఎకరాలకు సాగు, 30 లక్షల మందికి తాగునీరు ఈ ప్రాజెక్టు అందిస్తుందన్నారు. ప్రత్తిపాడు మండలంలో 4,938 ఎకరాలకు సాగునీరందించే చంద్రబాబు సాగర్ కింద జులై నాటికి సాగునీరందిస్తామని తెలిపారు. కుడి ప్రధాన కాల్వ పనులవుతున్నాయని, ఎడమ ప్రధాన కాల్వ తవ్వవలసి ఉందని చెప్పారు. వీటికి ప్యాకేజిలకు గాను రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. 4,938 ఎకరాలకు ఈ ప్రాజెక్టు కింద సాగునీరు అందిస్తామని తెలిపారు.

ఆర్ అండ్ బి కి కేటాయింపుల్లో కోత
అయ్యన్న అసంతృప్తి



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రోడ్లు భవనాల శాఖకు బడ్జెట్‌లో గతంలో కన్నా 16 శాతం అధికంగా నిధులు కేటాయించారనేది గారడీయేనని, వాస్తవానికి 16 శాతం తక్కువగా నిధులు కేటాయించారని సాక్షాత్తూ ఆ శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడే శుక్రవారం శాసనసభలో వెల్లడించారు. అవసరాల మేరకు ఆర్అండ్ బికి నిధులు పెంచాలని ఆయన ఆర్థిక శాఖ మంత్రి యనమలను కోరారు. అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గలదిగా సభ్యులు గౌతు శ్యాం సుందర శివాజీ లేవనెత్తిన అంశంపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ నిధుల కొరత వల్లే పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆర్అండ్‌బికి బదలాయించిన రోడ్లను అభివృద్ధి చేయలేకున్నామని చెప్పారు. తమకు 6,036 కిలో మీటర్లు బదలాయించగా, 1,376 కిలోమీటర్ల మేరకు రూ.737 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పారు. కేంద్రం సిఆర్ఎఫ్, ఇతర పద్దుల కింద నిధులు మంజూరు చేస్తొందనే ఉద్దేశంతో రహదారుల బదలాయింపును ప్రభుత్వం చేపట్టిందన్నారు. కేంద్రం నుంచి నిధుల మంజూరు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సమస్యలు ఏర్పడినట్లు చెప్పారు. మిగిలిన రహదారుల అభివృద్ధికి బ్యాంక్ రుణాలు, ఇతర మార్గాలలో నిధులు సమీకరించి ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని సిఎం చంద్రబాబునాయుడు చూచించినట్లు చెప్పారు. ఈ చర్చలో సభ్యులు శ్రావణ్‌కుమార్, బాల వీరాంజనేయ స్వామి తదితరులు మాట్లాడారు.

ఒక్క ఐటి కంపెనీనైనా తేగలరా?
ప్రతిపక్షానికి మంత్రి లోకేశ్ సవాలు

విశాఖలో ఫ్రాంక్లిన్ టెంప్లిటన్ సంస్థకు భూకేటాయింపులపై జరిగిన చర్చకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ 11 సంస్థలకు 12 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. 135 ఎకరాలు ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, ఈ సంస్థల పనితీరు సమర్థంగా ఉంటే మరికొంత భూమి కేటాయించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ అంశంలో రూ.400 కోట్ల అవినీతి జరిగిందని ప్రతిపక్షం ఆరోపించడాన్ని ఆయన తప్పుబట్టారు. 'మీకు అవకాశం ఇస్తాను, ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. మీరు ఒక్క ఐటి కంపెనీని తీసుకురండి." అంటూ ఆయన పతిపక్షానికి సవాలు విసిరారు. 11 కేసుల్లో ఎ1 ముద్దాయిగా ఉండి తనపై ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టారు. ఐటిలో 16,583 మందికి, ఎలక్ట్రానిక్స్ రంగంలో 15,500 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి, అనంతపురాలను 2029 నాటికి సైబర్ నగరాలుగా తీర్చిదిద్దుతామన్నారు.

మురికివాడల్లో పేదలకు ఇళ్లు ప్రమాదకరం

- గృహాలు కట్టించి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత
- మండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించకుండా మురికివాడల్లోనే నిర్మించడం ప్రమాదకరమని, దీని ప్రభావం భవిష్యత్‌లో తెలుస్తుందని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గృహ నిర్మాణ రంగంపై శుక్రవారం శాసన మండలిలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ మురికివాడల్లోనే ఇళ్ల నిర్మాణం అనారోగ్య సమాజానికి సూచికన్నారు. మరికొన్ని చోట్ల మనుషులు నివసించలేని ప్రాంతాల్లో గృహాలు నిర్మిస్తున్నారని, ఈ నిర్మాణాల వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగమూ ఉండదన్నారు. ఇల్లు అనేది పేదల హక్కు అన్నారు. ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడాన్ని ప్రభుత్వం బాధ్యతగా భావించాలన్నారు. స్థలం లేని వారు, చిన్నా చితకా పనులు చేసుకునే వారు, పునాదులు కూడా నిర్మించుకోలేని వాళ్లకు మంజూరు చేసి మీరే కట్టించుకోవాలంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. పేదలకు బహుళ అంతస్తుల భవనాలు కడితే వాటిలో వారు ఉండటానికి అసౌకర్యంగా భావిస్తున్నారని, అవి నివాసయోగ్యంగా ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయలు ప్రజా ధనం వెచ్చించి ఇటువంటి భవనాలు నిర్మించే ముందు లబ్ధిదారుల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కేవలం కాంట్రాక్టర్లను దృష్టిలో ఉంచుకునే కాకుండా వేలాది మంది భవన నిర్మాణ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరికి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో అనేక అక్రమాలు జరిగాయంటున్నారని, వాటిపై తీసుకున్న చర్యలేమిటని ప్రశ్నించారు.

మధ్యలో ఆగిపోయిన
గృహాలపై సర్వే చేయాలి: యండపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు అర్థాంతరంగా మధ్యలోనే ఆగిపోయిన ఇళ్లు ఎన్ని ఉన్నాయనే దానిపై సర్వే చేయాలని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసుల రెడ్డి కోరారు. అసలైన లబ్ధిదారులకు ఇళ్లు చేరడం లేదన్నారు. లక్షల సంఖ్యలో ఇళ్లు మంజూరు చేసినా, ఇంతవరకు సంపూర్ణంగా నిర్మించిన గృహాలు కేవలం 75 వేలు మాత్రమే అన్నారు. గృహనిర్మాణ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. మెటీరియల్ ధరలు పెరుగుతున్న కారణంగా యూనిట్ ధరను కూడా పెంచాలన్నారు. చాలా ఇళ్లు లోపభూయిష్టంగా ఉంటున్నాయని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు.

సాంకేతిక సమస్యల వల్ల చర్యలు చేపట్టలేకున్నాం
– మంత్రి కాల్వ శ్రీనివాసులు

గతంలో జరిగిన అక్రమాల పై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని, కానీ సాంకేతిక సమస్యల వల్ల నిందితులపై చర్యలు తీసుకోలేకపోతున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. రికార్డుల్లో లబ్ధిదారుల వివరాలే ఉన్నాయని, దళారులు లబ్ధిదారులకు తెలియకుండా సంతకాలు చేయించుకున్నట్టు విజిలెన్స్ కమిటీ పేర్కొందన్నారు. అయితే 554 మంది అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 42 మందిని డిస్మిస్ చేశామన్నారు. యూనిట్ ధరలో రూ. 95 వేలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా, మిగిలిన రూ. 55 వేలను ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు సుమారు 400 కోట్లు ఎన్ఆర్ఇజిఎస్ పథకం నిధులతో నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు.



బిజెపిని ప్రాంతీయ పార్టీలేవీ నమ్మవు
వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి



ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

భవిష్యత్తులో బిజెపిని ప్రాంతీయ పార్టీలేవీ నమ్మవని, ప్రధాని మోడీ, అమిత్‌షా మిత్ర ధర్మానికి చెల్లుచీటి ఇచ్చారని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ గరుడ, ద్రవిడ, కుమార అంటూ ఇప్పుడు మాట్లాడటం కాదని, 2015 అసోం ఎన్నికలలో అమిత్‌షా ఆపరేషన్–7 అని క్లియర్‌గా చెప్పారని తెలిపారు. ఆపరేషన్–7 అంటే ఎపి, తమిళనాడు, కేరళ, కర్నాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతోనే అలా అన్నారని అనుకున్నామన్నారు. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్‌డిఎ పాలనా కాలంలో జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన టిడిపికి మిత్రధర్మం గురించి తెలుసన్నారు. తెలంగాణలో టిడిపితో బిజెపి తెగతెంపులు చేసుకున్నప్పటికీ నిర్మలా సీతారామన్, సురేష్‌ప్రభులను రాజ్యసభకు పంపించామని తెలిపారు. జగన్‌తో ప్రధాని అంతరంగిక చర్చలు జరిపారని ఆయన ఆరోపించారు. 16నెలలు జైలులో ఉన్న వ్యక్తికి 45నిమిషాలు ఎలా అపాయింట్‌మెంట్ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 మంత్రి పదవులకు రెండు మంత్రి పదవులు బిజెపికి ఇచ్చామని తెలిపారు. కేంద్రంలో 80 మంత్రి పదవులకు రెండు మాత్రమే టిడిపికి ఇచ్చారని సోమిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని కార్యాలయం, డైనింగ్‌హాల్‌లో విజయసాయిరెడ్డి కనిపిస్తుంటే ప్రజలకు ఎటువంటి మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని బిజెపిని మంత్రి ప్రశ్నించారు. 14 రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చి ఏపికి ఏమీ ఇవ్వకుండా వైసిపితో లాలూచీ పడ్డారన్నారు.

విశ్వ విద్యాలయాలకు ఉమ్మడి క్యాలెండర్

- మంత్రి గంటా శ్రీనివాసరావు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్ని విశ్వ విద్యాలయాలకు ఉమ్మడి క్యాలెండర్ అమలు చేస్తామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శుక్రవారం పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. ఉమ్మడి క్యాలెండర్ లేకపోవడంతో విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే పిజి సెట్ రాయడానికి అవకాశం లేకుండా పోతుందని చెప్పారు. మంత్రి జవాబిస్తూ అన్ని విశ్వవిద్యాలయాలల్లో 2018–19 విద్యాసంవత్సరం నుంచి ఉమ్మడి క్యాలెండర్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. మోడల్ క్యాలెండర్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రారంభించి, విశ్వవిద్యాలయాలకు పంపి, దీన్ని అమలు చేయాలని విశ్వవిద్యాలయాలను కోరిందన్నారు.

బడిబయట 2 లక్షల మంది విద్యార్థులు

రాష్ట్రంలో ఉచిత నిర్బంధ విద్య చట్టం సక్రమంగా అమలు కావడం లేదని మండలి సభ్యులు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. 2009 ఉచిత నిర్బంధ విద్య, బాలల హక్కు చట్టం అమలుపై ప్రభుత్వం ఏదైనా అంచనా వేసిందా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి రత్నబాయి ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల్లో భవనాలు లేక పశువుల పాకల్లో తరగతులు నిర్వహిస్తున్నారని ఆమె చెప్పారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2009 చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలు బడి బయట ఉండకూడదన్నారు. ఎంతమంది పిల్లలు బడిబయట ఉన్నారనే సంఖ్యను ఏ సర్వే తేల్చలేక పోతోందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1.3లక్షల మంది విద్యార్థులు బడిబయట ఉన్నారని, డైస్ లెక్కల ప్రకారం ఈ సంఖ్య 6 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు మండల స్థాయిలో నైవాహిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కల్పించాలనే నిబంధన అమలు కావడం లేదని సభ్యులు ఎఎస్ రామకృష్ణ అన్నారు. 14ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనే చట్టం చేయాలని సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి సూచించారు. హోం, కార్మిక శాఖల సహకారంతో చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సభ్యులు రాము సూర్యారావు కోరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ బడిబయట ఉన్న విద్యార్థులను గుర్తించడానికి బడికొస్తా వంటి కార్యక్రమాలను, వారి కోసం హాస్టళ్లను ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ పాఠశాలలు పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని, ఫీజుల విషయంలో తేడా వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును తీసుకోవడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టులో ఉందన్నారు.

పాఠశాలల్లో వసతుల కొరత : కత్తి నరసింహారెడ్డి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు సరిగా లేవని కత్తి నరసింహారెడ్డి అన్నారు. మౌలిక వసతుల కొరతతో పాఠశాలలు అధ్వానంగా ఉన్నాయని చెప్పారు. పాఠశాలల్లో ప్రాథమిక అవసరాల కోసం ఆర్ఎంఎస్ఎ, ఎస్ఎస్ఎ నిధులు విడుదల చేసిందని చెప్పారు. ప్రస్తుతం నిధులు సక్రమంగా రావడం లేదని, దీంతో పాఠశాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలకు ప్రహరీ బాగున్నాయని చెప్పారు. జిల్లా పరిషత్ నిధులన్ని పాఠశాలల కోసం కేటాయించిందని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ఇలా ఎందుకు నిర్వహించలేకపోతుందని ప్రశ్నించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి నిధులు కొరత కాదని, మనసు కొరత అని వ్యాఖ్యానించారు.

వాటర్ గన్స్‌కు తుప్పు : శమంతకమణి

రాయలసీమలో వ్యవసాయం కోసం కొనుగోలుచేసిన వాటర్ గన్స్ తుప్పు పట్టాయని టిడిపి ఎమ్మెల్సీ శమంతకమణి అన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురంలో ఉండి వీటిని ప్రారంభించారని గుర్తు చేశారు. వీటికోసం రూ.121కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. అధికారులు వీటిని జాగ్రత్త చేయడంలో నిర్లక్ష్యం చేశారని, అందువల్లే ఇవి తుప్పు పట్టాయని, వీటిని కాపాడుకుంటే మళ్లీ ఉపయోగపడతాయని చెప్పారు. రైతులకు సబ్సిడీతో వీటిని అందిస్తే ఉపయోగం ఉంటుందని టిడిపి ఎమ్మెల్సీ జగదీష్, దీపక్ రెడ్డి సూచించారు.

ఎఫ్ఎలకు పారితోషికం పెంచాం : మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పారితోషికం పెంచామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. 344వ నిబంధన కింద సమ్మిళిత వృద్ధి అనే అంశంపై శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. అర్హత ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, టెక్నికల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించినట్లు చెప్పారు.

అనుమతులు వచ్చాకే
శ్రీశైలం–ఆత్మకూరు రహదారి పనులు

శ్రీశైలం–ఆత్మకూరు రహదారి పనులకు అటవీ శాఖ అనుమతులకు దరఖాస్తు చేశామని, అనుమతులు వచ్చాక పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. రూ.150 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధికి ప్రతిపా దనలు సిద్ధం చేశామన్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండానే పొరపాటున టెండర్లు పిలిచేశారన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారులపై 71 ఫ్లైఓవర్లలో వాటిలో ఒక్కటి పూర్తయ్యిందని, ఏడు పురోగతిలో ఉన్నాయని, మరో 63 ప్రతిపాదనల దశలో ఉన్నా యని తెలిపారు. తేతలిలో రూ.101.79 కోట్లతో, ఉండ్రాజవరంలో 143.8 కోట్ల వ్యయంతో ఆరులైన్ల ఫ్లైఓవర్, సర్వీసు రోడ్లులను ఎన్‌హెచ్ఎఐ నిర్మించనుందని సభ్యులడిగిన ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

వైసిపి అండతో బిజెపి అన్యాయం: జూపూడి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

వైసిపి అండతో రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేస్తోందని, విలువలు లేని జాతీయ పార్టీ బిజెపికి, వైసిపి వత్తాసు పలుకుతోందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద విమర్శించారు. ఆర్థిక నేరారోపణలున్న వారికి పిఎంఒ స్థావరంగా మారిందా అని ప్రశ్నిస్తే, ముఖ్యమంత్రిపైనే సభాహక్కుల ఉల్లంఘన పెడతామంటారా అని ప్రశ్నించారు. ప్రత్యేకహోదా లేదని చెప్పి, ప్యాకేజికీ కాలయాపన చేస్తున్నారని, మోడీ నియంత పోకడలు అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు.

జీరో అవర్‌లో ప్రభుత్వ విప్‌పై స్పీకర్ సీరియస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీలో శుక్రవారం జరిగిన జీరో అవర్ నిర్వహణకు సంబంధించి స్పీకర్ కోడెల శివప్రసాద్ సీరియస్ అయ్యారు. సన్నద్ధమవ్వని సభ్యుల పేర్లు ఇవ్వడంపై ప్రభుత్వ విప్ కూన రవికుమార్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జీరో అవర్‌లో భాగంగా ఎమ్మెల్యే శ్యామ్ సుందర్ శివాజీ పేరును కూన స్పీకర్‌కు సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే శివాజీ పేరును స్పీకర్ పిలవడంతో సభలో నిలబడిన ఎమ్యెల్యే తన పేరును ఇవ్వలేదని అందుకే తాను సన్నద్ధం కాలేదని తెలిపారు.

దీనిపై అసహనం వ్యక్తం చేసిన కోడెల ఇలా చేస్తే కష్టమంటూ ఇటువంటివి పునరావృతం కానివ్వొద్దని విప్ రవికుమార్‌కు స్పష్టం చేశారు. అనంతరం జీరో అవర్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి కొడవలూరు, రాజుపాలెం మధ్య రైల్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) మంజూరు చేయాలని, దీని వల్ల సుమారు 60, 70 గ్రామాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. నాగులదిన్నె బ్రిడ్జిని సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి కోరారు. ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సంబంధిత మంత్రులు హామీ ఇచ్చారు.

నెల్లూరు కేన్సర్ ఆస్పత్రిని తరలించొద్దు



పిడిఎఫ్ మండలి ఫ్లోర్ లీడర్ బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరులోని ప్రభుత్వ కేన్సర్ వైద్యశాలను తరలించొద్దని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం కోరారు. శాసన మండలిలో ప్రత్యేక ప్రస్తావన ద్వారా చైర్మన్ ఫరూక్ దృష్టికి శుక్రవారం ఈ విషయాన్ని తీసుకొచ్చారు. ఎన్‌సిసి–డిసిఎస్ కార్యక్రమం కింద ఈ ఆసుపత్రి నెల్లూరుకు మంజూరైందన్నారు. దీన్ని విశాఖకు తరలించాలని ఆదేశాలు వచ్చాయని తెలిపారు. నెల్లూరు చుట్టు పక్కల కేన్సర్ ఆస్పత్రులు లేవన్నారు. ఈ ఆస్పత్రిని తరలించకుండా అదనంగా ప్రొఫెసర్లను నియమించి పటిష్ట పరచాలని కోరారు.

జర్నలిస్టుల సంక్షేమానికి
రూ.500 కోట్లు కేటాయించాలి: బొడ్డు నాగేశ్వరరావు

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు కోరారు. శాసన మండలిలో ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు గృహ నిర్మాణం అమలు చేయాలని, వారికి సంక్షేమ నిధి, అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.

ఉప పశు వైద్య శాలలను అప్‌గ్రేడ్ చేయాలి

రాష్ట్రంలోని ఉప పశు వైద్య శాలలను అప్‌గ్రేడ్ చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 250 ఉప పశువైద్యశాలలు ఉన్నాయని, వీటిని అప్‌గ్రేడ్ చేసి ఖాళీగా ఉన్న 1,127 పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

పిఆర్‌సి బకాయిలు చెల్లించాలి

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పదో పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి ప్రత్యేక ప్రస్తావన అందజేశారు. ఉద్యోగులకు సుమారు రూ.4 వేల కోట్లు పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని తెలిపారు. 11వ పిఆర్‌సికి కమిటీ నియమించాలని కోరారు.

సంపాదకీయం

మార్కెట్లో మన సమాచారం

ప్రఖ్యాత సోషల్ మీడియా వేదికైన ఫేస్‌బుక్‌లో వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించి, వారి ఇష్టాయిష్టాలను విశ్లేషించి అంగడి సరుకుగా మార్చేస్తున్న వైనం కార్పొరేట్ సంస్థల వికృతానికీ, పాలక పక్షాల కుయుక్తులకూ దర్పణం పడుతోంది. బ్రిటన్‌కు చెందిన కేంబ్రిడ్జి ఎనలిటికా (సిఎ) సంస్థ కోట్లాది మంది ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని విశ్లేషించి దానిని అమెరికా సహా వివిధ దేశాల్లోని పాలక పక్షాల ఎన్నికల వ్యూహాల కోసం విక్రయించడం తాజాగా పెను దుమారం రేపింది. మన దేశంలోని ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లు ఈ మకిలీలో భాగస్వామ్యం కావడం మరింత ఆందోళన కలిగించే పరిణామం. 2014 నుంచి సామాజిక మాధ్యమాల్లో తిమ్మిని బమ్మిని చేస్తున్న బిజెపి, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌తో పాటు జెడియు వంటి ప్రాంతీయ పార్టీలూ తమ క్లయింట్‌లుగా ఉన్నాయని సిఎకు భారతీయ భాగస్వామిగా ఉన్న ఒవలెనొ బిజినెస్ ఇంటెలిజెన్స్ (ఒబిఐ) ప్రకటించింది. సోషల్ మీడియాలో తామే రారాజులమని, ప్రజాదరణ కలిగిఉన్న ఘనమైన నాయకులమంటూ స్వీయ భుజకీర్తులు తగిలించుకొని విర్రవీగుతున్న నరేంద్ర మోడీ ఆయన పార్టీ బిజెపిల బండారాన్ని ఇది బయటపెట్టింది. పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించి దాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా వారు పబ్బం గడుపుతూ వస్తున్నారని తేలిపోయింది.

విభజించు..పాలించు సిద్ధాంతంతో కుల, మతాల చిచ్చు రాజేయడం ద్వారా ప్రజల ఐక్యతపై దెబ్బకొట్టి లబ్ధి పొందుతూ వస్తున్న కాషాయ పార్టీ ప్రజల వ్యక్తిగత ఇష్టాయిష్టాలను, వారి ప్రవర్తనను బేరీజు వేసుకొని తదనుగుణంగా వారిని విడగొట్టి మెజారిటీ మతస్తులను తమవైపు తిప్పుకునేందుకు అవసరమైన ప్రచారవ్యూహాలను రూపొందించుకుందని, దాని ద్వారా ఎన్నికల్లో లబ్ధిపొంది గద్దెనెక్కిందని ఈ ఉదంతం బట్టబయలు చేసింది. వాస్తవానికి సామాజిక మాధ్యమాల వల్ల భావ వ్యక్తీకరణ విస్తృతి పెరిగింది. సామాన్యులు సైతం క్రియాశీలంగా వ్యవహరించేందుకు ఈ మాధ్యం తోడ్పాటు నందిస్తోంది. ఏ మూల ఏ అన్యాయం జరిగినా అది క్షణాల్లో సామాజిక మాధ్యమాలకెక్కుతోందంటే అది ప్రజలకు చేరువగా ఉండడమే కారణం. ఆక్యూపై వాల్‌స్ట్రీట్, అరబ్ స్ప్రింగ్ లాంటి ఆందోళనల్లో సోషల్ మీడియాదే ప్రధాన భూమిక.

ఇదంతా నాణేనాకి ఒక వైపు మాత్రమే. రెండో వైపు సిఎ లాంటి సంస్థలు ఈ మాధ్యమాల్లోకి అధికారికంగానో, అనధికారికంగానో చొరబడి వ్యక్తిగత సమాచారాన్ని కొల్లగొట్టి అనైతిక కార్యాక్రమాలకు పాల్పడుతున్నాయి. స్వేచ్ఛాయుత భావ వ్యక్తీకరణను భ్రష్టు పట్టిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఒక పార్టీకి 'సమ్మతి'ని లేదా 'అసమ్మతి'ని కృత్రిమంగా సృష్టించి ప్రజలంతా తమ వైపే ఉన్నట్టు వాతావరణం సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుండటం దుర్మార్గం. ఈ క్రూరమైన అప్రజాస్వామిక చర్యలో సమాచార మాధ్యమం ఫేస్‌బుక్‌ది పెద్ద పాత్ర. వ్యక్తుల సమాచారాన్ని చౌర్యం చేసిన మాట వాస్తవమేననీ, ఈ వ్యవహారంలో తమ కంపెనీ కొన్ని పొరపాట్లు చేసిందని ఫేస్‌బుక్ అధినేత జుకర్‌బర్గ్ ఎట్టకేలకు అంగీకరించారు. దీనికి గాను ఆయన 'క్షమాపణ' కూడా చెప్పారు. భారత్‌తో సహా మరే ఇతర దేశంలోని ఎన్నికల్లో జోక్యం చేసుకోబోమని 'హామీ' ఇచ్చారు. కానీ ఈ క్షమాపణలు, ఈ హామీలు ఎంతవరకు నమ్మవచ్చునన్నది ప్రశ్న. ఎందుకంటే పౌరల సమాచారాన్ని అనేక విధాలుగా తస్కరిస్తున్న ఈ కంపెనీలు కార్పొరేట్‌లకు అమ్మేస్తున్నాయి. అలా అమ్మేశాక ఆ సమాచారంపై ఈ సంస్థలకు అజమాయిషీ ఉండదు. వ్యక్తుల సమాచారాన్ని అమ్మబోమని ఇప్పటికీ జుకర్‌బర్గ్ హామీ ఇవ్వడం లేదు.

అమెరికా ఎన్నికల వ్యవహారంలో ఈ సంస్థల జోక్యాన్ని పౌరులు అనుభవపూర్వకంగా గ్రహిస్తున్నారు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో సిఎం సంస్థ డోనాల్డ్ ట్రంప్ కోసం ఎన్ని మాయలు చేసిందో తాజా వివాదంతో బహిర్గతమైంది. ప్రజా ఉద్యమాలను, వామపక్ష, సామ్యవాద కథనాలు, భావాలు విస్తరించకుండా సంబంధిత వెబ్‌సైట్లపై ఆంక్షలు విధించడంలోనూ డేటా ఎనలైటిక్స్‌దే కీలక పాత్ర. ప్రజాస్వామ్యాన్ని 'నేతి బీర చందం'గా మార్చేస్తున్న సిఎ లాంటి అనైతిక సంస్థల ప్రాపకాన్ని పొందడానికి మన దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ వెంపర్లాడుతుండటం దిగ్భ్రాంతికరం. ఓటర్లను స్వీయ ఆలోచనల్లేని వ్యక్తులుగా, మరమనుషులుగా మార్చి పబ్బం గడుపుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా, ఒక ప్రైవేటు సంస్థ ప్రయత్నించినా ఆ చర్య ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేయడమే అవుతుంది. సామాన్య ప్రజానీకం నుంచి సర్వోన్నత న్యాయస్థానం వరకు వద్దు..వద్దు అంటున్నా అన్నిటికీ ఆధార్ ముడివేసి ఆ నెపంతో సేకరించిన సమాచారాన్ని అంగట్లో అమ్మేశారన్న అనుభవం ఉన్న భారత్‌లాంటి దేశాల్లో తాజా సిఎ వివాదం ప్రజలకు గొప్ప మేలుకొలుపు కావాలి. పాలకుల కపట నాటకాల లోగుట్టును రట్టు చేస్తూ ప్రజాస్వామ్య పునాధులను పరిరక్షించుకోవడం ఈ దిశగా వ్యక్తిగత సమాచార భద్రత కోసం పటిష్టమైన చట్టాలను తీసుకొచ్చేందుకు పాలకులపై ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్యవాదులందరి బాధ్యత.

ఇదీ విషయం



దక్షిణాదిపై పట్టుకు
కాషాయానికి దాహం...
పదవీ వ్యామోహులతో
ఎడతెగని వ్యూహం!

కోట్లు గుమ్మరించైనా
ఓట్లు కొల్లగొట్టాలట...
అడ్డదారి తొక్కైనా
అందలం ఎక్కాలట!

- కొల్లూరు వెంకట్

ఏది సత్యం..ఏదసత్యం!

విశ్లేషణ

ప్రత్యేక హోదా విషయంలో అన్ని పార్టీలూ స్వరం మార్చాయి. నిన్నటి వరకూ మిత్రులుగా ఉన్న వారు, నేడు శత్రువులయ్యారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలు ఏమాత్రం పట్టకుండా నాలుగేళ్లపాటు అంటకాగిన వారు ఇపుడు 'హోదా' రాజకీయం చేస్తున్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి ఎంతో చేశాం అని ఒకరు, కాదు, కాదు, మోసం చేశారని మరొకరు పోటీ పడి మరీ ప్రజల్ని మభ్యపెడుతున్నారు. తాము ఏం చేశామో ప్రజలకు వివరించేందుకు, అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ బిజెపి వినియోగించుకొంటోంది. అయితే దీనిలో వాస్తవాలు ఎంత? అని చెప్పే పనిలో తెలుగుదేశం యంత్రాంగం నిమగ్నమై వుంది. మరి ఇన్నేళ్లుగా (నాలుగేళ్ల పాటు) కేంద్రం అన్నీ ఇస్తోందంటూ రాష్ట్ర ప్రజల్ని నమ్మించిన తెలుగుదేశం పార్టీ అధినేత ఇప్పుడు ఎందుకు యూటర్న్ తీసుకున్నారు? అటు బిజెపి చెప్పే గణాంకాల్లో వాస్తవాలు ఎంత? తెలుగుదేశం అధినాయకత్వం చెప్పే వాటిల్లో నిజాలెంత అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది.



కంచల జయరాజ్

వాస్తవాలు ఇవీ...!

రాష్ట్ర విభజనే రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిందనేది వాస్తవం. దీనికి అన్ని పార్టీలు తలో చేయి వేశాయి (సిపిఎం మినహా). కేవలం వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయా పార్టీలు రాష్ట్ర విభజనకు సహకరించాయి అనడంలో సందేహం లేదు. అయితే అవే పార్టీలు తర్వాత కాలంలో, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించారు, రాజధాని కూడా ఎక్కడో చెప్పకుండా రోడ్డున పడేశారు అంటూ గగ్గోలు పెడుతున్నాయి. ఒక విధానం అంటూ లేకుండా రాష్ట్రాన్ని విభజించారని తెలుగుదేశం పార్టీ పదే పదే పేర్కొంటోంది. మరి విభజనను ఆమోదిస్తూ అప్పట్లో ప్రతిపక్షంలో వున్న చంద్రబాబు ఇచ్చిన లేఖ గురించి టిడిపి నాయకులెవరూ మాట్లాడటం లేదు. విభజన తర్వాత ఆస్తులు, అప్పులు, వసతులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వంటివి ఏవీ సరైన దిశలో రాష్ట్రానికి అందలేదన్నది నిజం. దీనిపై కేంద్రాన్ని నిలదీసి, విభజన హామీలను సాధించుకునే క్రమంలో నాలుగేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం విఫలం అయిందనేది కూడా అంతే వాస్తవం. విభజన నాటికి ఏపి రూ.16 వేల కోట్ల లోటులో ఉందని కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదిక (కాగ్) పేర్కొంది. ఈ లోటు బడ్జెట్‌ను కేంద్రమే అందించాలి. కానీ ఇప్పటి వరకూ రూ.3,979.5 కోట్లే విడుదల చేసినట్లు కేంద్రం చెప్తోంది. 2015-20 నాటికి రూ.22,113 కోట్లు ఇస్తామని చెపుతోంది. అయితే ఇప్పటి వరకూ రూ.3,800 కోట్లు మాత్రమే అందించింది. అయితే



2016లో స్పెషల్ అసిస్టెన్స్ ప్రకటించేటపుడు లోటు రూ.7,509 కోట్లు అని పేర్కొన్నారు. రుణమాఫీకి వేరే ప్రణాళికను అమలు చేశారు. అన్ పెయిడ్ బిల్లులు వాటిల్లో కలిపి రూ.16 వేల కోట్లుగా లోటు బడ్జెట్ చూపితే ఇస్తామని చెప్పి ఇప్పుడు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చును కూడా కేంద్రమే భరించాల్సి ఉంది. ఇప్పటి వరకూ కేంద్రం ఇచ్చింది కేవలం రూ.1500 కోట్లే. కానీ రూ.3,500 కోట్లు ఇచ్చామని చెపుతోంది. దీని ప్రకారం చూసినా చేసిన కేటాయింపులు ఏమూలకూ రావు. రాజ్‌భవన్, సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ, కౌన్సిల్ హాలు వంటి వాటి నిర్మాణాలతో పాటు మౌలిక వసతులకు రూ.42,935 కోట్లు అవసరం అవుతాయని అంచనా. విజయవాడ-గుంటూరు డ్రైనేజీకి రూ.వెయ్యి కోట్లు ఇచ్చారు. మెట్రో రైల్వే ఇంతవరకూ ఊసే లేదు. రాజధానికి రైల్వే ప్రాజెక్టులు మంజూరు కాలేదు. ఇప్పటికే అభివృద్ధి అయిన బెంగుళూరు రైల్వే నెట్‌వర్క్ కోసం రూ.17 వేల కోట్లు కేటాయించారు. దీన్ని బట్టి చూస్తే రాజధాని నిర్మాణానికి కూడా కేంద్రం చేసిన కేటాయింపులు ఏమాత్రం లేవనే చెప్పాలి. ఇచ్చిన రూ.1500 కోట్లతో తాత్కాలిక నిర్మాణాలకు కూడా సరిపోలేదు. వెనుక బడిన ఏడు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. ఈవిషయంలోనూ కేంద్రం అన్యాయమే చేసింది. బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ఇస్తామని పార్లమెంటులో హామీ ఇచ్చారు. బుందేల్‌ఖండ్‌కు రూ.6 కోట్లు ఇచ్చిన కేంద్రం, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు రూ.24,350 కోట్లు ఇవ్వాల్సి ఉంటే కేవలం రూ.1,050 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. ఇది పూర్తిగా బాధ్యతారహితమే. పోలవరానికి నిధుల విషయంలోనూ ఇదే

> **రాష్ట్ర ప్రయోజనాలను ఆశించే వారే అయితే జెండాలను, వ్యక్తిగత అజెండాలను పక్కన బెట్టి సంఘటితంగా మారి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేసేవారు. దీనికి అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబే చొరవ తీసుకోవాలి. కానీ ఈ విషయంలో ఆయన జాప్యం చేస్తున్నారు. దీని వల్ల రాష్ట్రానికే కాదు, తెలుగుదేశం పార్టీకీ తీరని నష్టమే జరుగుతుంది.**

దగా కొనసాగిస్తున్నారు. నూరు శాతం నిధుల్ని కేంద్రమే భరించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ రూ.4,662.28 కోట్లు విడుదల చేసింది. 2014-15లో రూ.54 వేల కోట్ల అంచనాలతో కేంద్రానికి పంపారు. తర్వాత ఇది రూ.58 వేల కోట్లకు చేరింది. భూపరిహారం, పునరావాసం వంటి వాటి కోసం రూ.33 వేల కోట్లు అవుతుంది. దీన్ని కేంద్రం తమకు సంబంధం లేదంటోంది. ఎవరు భరించాలనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. పోలవరానికి ఇప్పటి వరకూ రూ.7,900 కోట్లు ఖర్చు పెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెపుతోంది. దీనిలో ఇంకా రూ.3,500 కేంద్రం నుంచి రావాల్సి ఉందని పేర్కొంటోంది. దీనిపై రావాల్సిన వడ్డీనే రూ.300 కోట్లు ఉందని లెక్కగట్టింది. ఇలాంటి పరిస్థితుల్లో పోలవరం 2019 నాటికి పూర్తవడం అసాధ్యమే. ప్రత్యేక సాయం విషయంలోనూ కేంద్రం ఇదే ధోరణి ప్రదర్శిస్తోంది. ప్రత్యేక హోదా 15 ఏళ్లు ఇస్తామన్నారు. తర్వాత మాట మార్చి 2017 తర్వాత హోదా ఉన్న రాష్ట్రాలకు కూడా హోదా తీసేస్తామని చెప్పి, పొడిగించారు. ఈఏపీ కింద రూ.18,857 కోట్ల ప్రతిపాదనలకు ఇంతవరకూ దిక్కు దివాణం లేదు. ఇలాంటి అనేక అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. విభజన చట్టంలో అధికారికంగా ఉన్న అంశాలను అమలు చేసే విషయంలో కేంద్రం కావాలనే దాటవేత ధోరణి అవలంబిస్తోంది.

ఇప్పుడూ తలో దారేనా?

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని దీనికి కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న టీడీపీలు బాధ్యత వహించాల్సి ఉందని ప్రజలు భావిస్తున్నారు. కానీ తెలుగుదేశం మాత్రం బిజెపిదే బాధ్యత అంటోంది. వాస్తవానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాల సాధన కోసం వామపక్షాలు, ప్రతిపక్షం, ప్రజాసంఘాలు ఆరంభం నుంచీ పోరాడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ మాత్రం ఈమధ్య కాలం వరకూ విభిన్న ప్రకటనలు చేస్తూ వచ్చింది. కేంద్రం పదే పదే తేల్చి చెప్పడం, ప్రజాగ్రహం వ్యక్తం అవ్వడంతో ఆలస్యంగా తెలుగుదేశం అధినేత మేల్కొన్నారు. అయితే కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయడం, ఎన్డీయేలో నుంచి బయటకు రావడం, పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ ఎంపీలు నిరసన తెలపడం వరకే పరిమితమయ్యారు. ఇప్పటి వరకూ మౌనంగా ఉన్న చంద్రబాబు కేంద్రంతో మిత్రబంధం కొనసాగించిన కాలంలో కూడా ఏమీ సాధించుకోలేకపోయారు. తన బలం చాలడం లేదని అప్పుడైనా అర్థం కావాల్సింది. అదే జరిగి ఉంటే రాజకీయాలను పక్కనబెట్టి అన్ని పక్షాలనూ కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రణాళిక రూపొందించే వారే. కానీ ఇప్పటికీ ఆయన అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఫిబ్రవరి 8న వామపక్షాలు బంద్‌కు పిలుపునిస్తే తెలుగుదేశం యంత్రాంగం దూరంగా ఉంది. మార్చి 22న జాతీయ రహదారుల దిగ్బంధనం చేస్తే తెలుగుదేశం యంత్రాంగం పాల్గొనలేదు. పార్లమెంటులో సైతం వైసిపి, టీడీపిలు తలో దారిలోనే వ్యవహరిస్తున్నాయి. రాజకీయ ప్రయోజనాలతోనే వ్యవహరిస్తున్నాయనడానికి ఇవే నిదర్శనాలు. రాష్ట్ర ప్రయోజనాలను ఆశించే వారే అయితే జెండాలను, వ్యక్తిగత అజెండాలను పక్కన బెట్టి సంఘటితంగా మారి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేసేవారు. దీనికి అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబే చొరవ తీసుకోవాలి. కానీ ఈ విషయంలో ఆయన జాప్యం చేస్తున్నారు. దీని వల్ల రాష్ట్రానికే కాదు, తెలుగుదేశం పార్టీకీ తీరని నష్టమే జరుగుతుంది. అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో తెలుగుదేశం అధినేత ఇంతవరకూ యోచన చేయలేదు. ఇప్పటి వరకూ తనకు అపారమైన బలం ఉందని భావించారు. కేంద్రంపై స్వయంగా ఒత్తిడి తెచ్చి సాధించుకోగలనని నమ్మారు. అవేవీ సాధ్యం కావని తేలిపోయిన తర్వాత కూడా అందరినీ కలుపుకొని, రాష్ట్ర ప్రయోజాలను సాధిద్దామనే వ్యూహాన్ని చంద్రబాబు ఎందుకు రూపొందించ లేకపోతున్నారో స్వపక్షంలోని వారికీ అంతుపట్టడం లేదు. అందరినీ కలుపుకొని వెళితే తన ప్రాధాన్యం తగ్గుతుందనే భావన ముఖ్యమంత్రిలో ఉన్నట్లు కన్పిస్తోంది. భేషజాలకు పోకుండా అందరినీ కలుపుకొని కేంద్రంపై పోరాటం చేస్తేనే ఫలితం ఉంటుంది. ఈ దిశగా చంద్రబాబు చొరవ తీసుకుంటే రాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయి.

(రచయిత 10 టీవీ, డిప్యూటీ ఇన్‌పుట్ ఎడిటర్, సెల్ : 8498084059)

మాటకు మాట



✦ మోడీ ఫాలోవర్స్‌లో 60 శాతం ఫేక్!– వార్త
అది వాపు అని ఇప్పటికి బయటపడింది

✦ ముఖ్యమంత్రి ఓపికను పరీక్షించవద్దు : కేంద్రానికి టిడిపి ఎంపీల హెచ్చరిక
నేను లేస్తే మంచోడ్ని కాదన్నట్టుంది...



✦ టిడిపి రోడ్లపైనే జగన్ పాదయాత్ర : మంత్రి లోకేష్
చినబాబుతో మా చెడ్డ చిక్కొచ్చి పడిందే. గవర్నమెంటువన్నీ సొంతవేననుకుంటే ఎట్టా!?

✦ ఏపి ప్రజలు కష్టం వస్తే బాధపడతారేగానీ, రోడ్లపైకి రారు. మోడీతో కూడా ఈ విషయం చెప్పా : సిఎం చంద్రబాబు
తెలుగు ప్రజలకు బాధ పెట్టినోళ్ల భరతం పట్టడమూ తెలుసు...




✦ ఎన్ని వాగ్దానాలను టిడిపి నెరవేర్చింది? బిజెపి ఎమ్మెల్సీ వీర్రాజు
మీరెన్నిసార్లు ప్రశ్నించారో ముందు చెప్పండి

✦ రైల్వేజోన్ ఇవ్వలేం : తేల్చి చెప్పిన కేంద్రం
ఇది కూడా పాయే



✦ బీజేపీతో పొత్తు ప్రసక్తే లేదు : తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి
కాదంటే అవునని... అవునంటే కాదనా!

✦ అసెంబ్లీలో చంద్రబాబు కంటనీరు : వార్త
మొసలి కన్నీరంటే ఇదేమరి...



✦ చంద్రబాబును బోనులోకి ఎక్కిస్తా! : విజయసాయి రెడ్డి
సీన్ రివర్సా.. సాయి గారూ

✦ పవన్‌ది నిమిషానికో మాట : చంద్రబాబు
మీరేమన్నా తక్కువా? హోదాపైనే ఎన్నిసార్లు మాట మార్చారూ...



✦ హోదా కోసం ప్రాణత్యాగానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా? : టీడీపీ నేతలకు పోసాని సవాల్
ఆ ఒక్కటీ అడక్కూ..!

✦ హోదా కోసం 29 సార్లు ఢిల్లీ వెళ్లా : చంద్రబాబు
ప్రయోజనం లేని ప్రయాణాలు ఎన్ని చేస్తే ఏం లాభం?

- ఉదయ

జన వాక్యం

టైపింగ్ పరీక్షలా కంప్యూటర్ పరీక్ష


టైపు రైటింగ్ హయ్యర్, లోయర్ పరీక్షలాగా కంప్యూటర్ కోర్సులకు కూడా పరీక్షలు నిర్వహించాలి. పదో తరగతి, ఇంటర్ మీడియట్ చదివిన వారికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టి వారికి శిక్షణ ఇవ్వాలి. దీని ద్వారా కంప్యూటర్ ఆపరేటర్ల లోటు కొంతైనా భర్తీ అవుతుంది. పాలిటెక్నిక్‌లో కూడా సిలబస్‌ను ఏర్పాటు చేసి ఒక సంవత్సరపు కాలపు డిప్లొమో సర్టిఫికెట్‌ను అందజేయాలి. గతంలో టైపు రైటింగ్ సర్టిఫికెట్ ఉన్న వారినే ప్రభుత్వ ఉద్యోగాలకు తీసుకునే వారు. ఇప్పుడు కూడా కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ సర్టిఫికెట్ ఉన్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచవచ్చు. ప్రస్తుతం డిటిపి ఆపరేటర్లు, ప్రింటింగ్ ప్రెస్‌లు, గ్రాఫిక్ డిజైనర్ల వద్ద వీరంతా పని చేస్తున్నారు. వీరికి సరైన శిక్షణ అందించే విభాగాలు లేవు. ప్రభుత్వ సాధారణ విభాగాలలో వీరి అవసరం చాలా ఉంది. పదవ తరగతి, ఇంటర్ మధ్యలో చదువు మానివేసిన వారికి ఈ కోర్సుల్లో శిక్షణ ఇస్తే వారి జీవన ఉపాధి ఎంతైనా మెరుగుపడుతుంది. తక్షణం ఉన్నతాధికారులు, పాలకులు ఈ అంశంపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ భారతంలో నిరుద్యోగులుగా ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ యువతను ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రచించాలి.

కాట్రగడ్డ నరసయ్య,
విజయవాడ.

వ్యాసాలు, ఉత్తరాలు పంపాల్సిన చిరునామా
editpageps@gmail.com

తేనెపూసిన కత్తి జీవో నెం.27

వ్యాసం



వై. నేతాజి

వైద్య, ఆరోగ్య రంగంలోని కాంట్రాక్టు ఉద్యోగులు మూడున్నరేళ్లుగా జీతాల పెంపుదల కోసం ఎదురు చూస్తున్నారు. దీని కోసం 2018 మార్చి 16న జీవో నెం.27ను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే ఆ జీవో వారి పాలిట తేనె పూసిన కత్తిగా తయారైంది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2001 నుండి వైద్య, ఆరోగ్య రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం ప్రారంభమైంది. జిల్లా సెలక్షన్ కమిటీ (డిఎస్‌సి) ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి బేసిక్, డిఎ, హెచ్‌ఆర్‌ఎ లాంటి అలవెన్సులతో సహా పర్మినెంట్ ఉద్యోగుల వంద శాతం స్థూలవేతనంతో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించారు. ఆ తరువాత మేల్ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితర పోస్టులలో దఫదఫాలుగా నియమితులయ్యారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వీరు వంద శాతం స్థూల వేతనాన్ని పొందుతున్నారు.

ఈ డిపార్టుమెంటులోనే వివిధ పథకాలలో అనేక పోస్టులకు కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలు జరిగాయి. గత ప్రభుత్వాల హయాంలో జీవో నెం.3ని వర్తింపజేశారు. ఆయా పోస్టుల బేసిక్ వేతనాన్ని వీరికి జీతాలుగా చెల్లించారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వ పథకాల నిబంధనల ప్రకారం కొందరికి ఏటా ఇంక్రిమెంట్లు కూడా ఇచ్చారు. గత ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం మూడేళ్ళు కసరత్తు చేసి, రెగ్యులరైజ్ చేసేందుకు సుప్రీంకోర్టు తీర్పు ఆటంకమని ఎవరినీ రెగ్యులరైజ్ చేయకూడదని తీర్మానించింది. దీంతో ఉద్యోగుల ఆశలు అడియాశలయ్యాయి.

2016లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 151 జీవో ద్వారా, ఇతర డిపార్టుమెంటు కాంట్రాక్టు ఉద్యోగులకు జీవో నెం.90 ద్వారా జీతాలు పెంచింది. వైద్య, ఆరోగ్య రంగ కాంట్రాక్టు ఉద్యోగులకు మరో జీవో ఇస్తామని చెప్పారు. వైద్య, ఆరోగ్య రంగ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ న్యాయం చేసేలా కసరత్తు జరుగుతున్నదని, అందుకే ఆలస్యం అవుతున్నదని చెబుతూ వచ్చారు. ఉద్యోగులు ఇంతకాలం ఓపికగా ఎదురుచూశారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో నెం 27 ఉద్యోగులకు నిరాశను, అసంతృప్తిని, ఆగ్రహాన్ని కలిగించింది.

జీవో ప్రకారం...

1) గత 17 ఏళ్ళుగా బేసిక్, డిఎ, హెచ్‌ఆర్‌ఎ, ఎఫ్‌టిఎ తదితర అలవెన్సులతో కూడిన వంద శాతం స్థూల వేతనం, ప్రతి ఆరు నెలలకు పెరిగే డిఎ అమలు తదితర సౌకర్యాలన్నింటినీ ఈ జీవో రద్దు చేస్తుంది. వాటన్నింటినీ కలిపి గంపగుత్త మొత్తంగా చేసి, దాన్నే జీతంగా నిర్ణయించింది. అంటే 17 ఏళ్ళ క్రితం నియమితులైన వారికీ, గతేడాది చేరిన వారికీ ఒకే జీతం చెల్లిస్తారు.

2) ఈ జీతం తప్ప ఇక ఏ రకమైన అలవెన్సులు ఈ ఉద్యోగులకు వర్తించవు. అందుకు అనుగుణంగా గతంలో ఉన్న జీవోలన్నింటినీ రద్దు



చేశారు. వాటి స్థానంలో ఈ జీవో అమలులోకి వస్తుంది. మళ్ళీ ప్రభుత్వం జీతాల పెంపుదలకు నిర్ణయం చేసేంత వరకు ఎన్నేళ్ళయినా ఇదే జీతం ఉంటుంది.

3) నేషనల్ హెల్త్ మిషన్ పథకం ఉద్యోగులకు గతంలో ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్లు ఇక ఉండవు. ప్రస్తుతం పెంచిన జీతాల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే భవిష్యత్తు నిధుల ద్వారా భర్తీ అయ్యే వరకు ఎలాంటి జీతాల పెంపుదల ఉండదు.

4) చంద్రన్న సంచార చికిత్స, 108 ఉద్యోగులు, అర్బన్ హెల్త్ సెంటర్ల ఉద్యోగులు, బ్లడ్ బ్యాంక్ తదితర రంగాల ఉద్యోగులకు గతంలో ఇచ్చిన జీవో 151, జీవో 94 గానీ ప్రస్తుత జీవోగానీ వర్తింపచేయడం లేదు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వీరంతా జీతాల పెంపుదల అమలు కాని ఉద్యోగులుగా మిగిలిపోయారు.

5) మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగుల జీతాల పెంపుదలను 2017 ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రతిపాదిస్తే జీవోలో 2018 ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తామని ఇచ్చారు. దీని వల్ల ఒక సంవత్సరం పెంపుదల ఫలితాన్ని ఉద్యోగులు కోల్పోతారు.

అసంబద్ధ నిర్ణయాలు

ఈ రంగంలో ఒకే డిజిగ్నేషన్‌తో ఒకే పని చేసే ఉద్యోగులకు వివిధ రంగాల జీతభత్యాలు ఇప్పటివరకు ఇచ్చారు. ఏడాదిన్నర క్రితం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పింది. ఈ తీర్పు అమలు చేయడం వల్ల ఉద్యోగుల వేతన వ్యత్యాసాలు రూపుమాపాలని, ఈ కాలమంతా ఉద్యోగులు పోరాడుతూ వచ్చారు.

ఈ అసమానతలు తగ్గించేందుకే జీవోను విడుదల చేస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. కానీ కాంట్రాక్టు ఉద్యోగులలో అసమానత్వాన్ని తగ్గించేందుకు వంద శాతం స్థూలవేతనాన్ని ఎత్తివేశారు. అయినా ఈ జీవోలో కూడా ఒకే క్యాడర్ ఉద్యోగులకు వివిధ యాజమాన్యాల కింద నియమితులైన వారికి, వివిధ రకాల జీతభత్యాలు నిర్ణయించారు.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ద్వారా నియమితులైన స్టాఫ్ నర్సులకు నెలకు రు.34,318, ఏ.పి. వైద్య విధాన పరిషత్, ఏ.పి. వి.వి.పి. ట్రామాలో నియమితులైన వారికి రు.34,000లు, ఇతర ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల ఆస్పత్రులు, నేషనల్ హెల్త్ మిషన్‌లో నియమితులైన వారికి నెలకు రు.22,500లుగా నిర్ణయించారు. దాదాపు 1/3 వంతు తేడా ఉంది.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, వైద్య విధాన పరిషత్‌లో ఏఎన్‌ఎంలకు నెలకు రు.28,000, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్‌లోని ఇసి ఏఎన్‌ఎమ్‌లకు నెలకు రు.21,000లు, నేషనల్ హెల్త్ మిషన్ ఏఎన్‌ఎమ్‌లకు నెలకు రు.18,975లుగా నిర్ణయించారు.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కెజిహెచ్‌లో నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్లకు నెలకు రు.28,000లు, ఏ.పి. వి.వి.పిలో వారికి నెలకు రు.24,421లు, ట్రామా కేర్‌లో వారికి రు.24,000లు, రిమ్స్ ఆస్పత్రులలో వారికి నెలకు రు.21,230లు, నేషనల్ హెల్త్ మిషన్, టిబిలలో వారికి నెలకు రు. 19,019లుగా నిర్ణయించారు.

రిమ్స్ ఆస్పత్రులలో ఫార్మసిస్టులకు నెలకు రు.21,230, నేషనల్ హెల్త్ మిషన్‌లో వారికి నెలకు రు.19,019లు, మిగతా అన్నిచోట్ల ఉన్న వారికి నెలకు రు.28,000లుగా నిర్ణయించారు.

ఆర్.టి.సిలో...

కండక్టర్ల కంటే డ్రైవర్లకు జీతం ఎక్కువ. టెక్నికల్ పని, ప్రమాదాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అధికారులను, రోగులను సురక్షితంగా, వేగంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన డ్రైవర్లు, టెక్నికల్ వర్కర్లైన ఎలక్ట్రీషియన్లను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి జీతాలు నిర్ణయించాలి. అందుకు భిన్నంగా అన్ స్కిల్డ్ వర్కర్లైన స్వీపర్లతో సమానంగా నెలకు రు.12,000 జీతాలు నిర్ణయించారు.

ఒకే విద్యార్హత, ఒకే డిజిగ్నేషన్, ఒకే పని ఉన్న వారికి ఒకే జీవోలో ఉద్యోగులు నియమించిన అధికారిని బట్టి జీతభత్యాలలో భారీ తేడాలు నిర్ణయించడం ఈ ప్రభుత్వానికే చెల్లించింది. అందువల్లనే రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య రంగ కాంట్రాక్టు ఉద్యోగులందరూ ఈ జీవో పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డిఎస్‌సి ద్వారా రిక్రూట్ అయిన వారందరికీ వంద శాతం స్థూలవేతనం ప్రస్తుత పిఆర్‌సి ప్రకారం ఇవ్వాలని, అన్ని అలవెన్సులు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని మిగిలిన వారందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జీవో నెం.27ను సవరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకా జీతాలు పెంపుదల చేయని చంద్రన్న సంచార చికిత్స, 108, అర్బన్ హెల్త్ సెంటర్లు, బ్లడ్ బ్యాంకు, ఆయుష్, ఏ.పి. శాక్స్ తదితర ఉద్యోగులందరికీ జీతాలు పెంపుదల చేయాలని కోరుతున్నారు. జీవో విడుదల అయిన నాటి నుండి ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేస్తున్నారు. అంతిమంగా తాడోపేడో తేల్చుకునేందుకు ఛలో విజయవాడకు సన్నద్ధం అవుతున్నారు.

(రచయిత జిల్లా ఛైర్మన్ జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, వర్కర్స్ అండ్ టీచర్స్, గుంటూరు జిల్లా)



నైతికత ఎవరికైనా సమానమే

ఫ్యామిలీ కౌన్సెలింగ్

వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారు. ఇరువైపుల పెద్దలు వద్దన్నాగానీ.. పెళ్లి చేసుకున్నారు. వారిద్దరికీ ఇద్దరు ఆడపిల్లలు. ఇప్పుడతను భార్యాపిల్లల్ని వదిలేసి, పెళ్లయిన మేనకోడలిని తీసుకుని, తన ఇంట్లోనే ఉంటుంటే ఆమె ఏం చేయాలి? పైగా ఆమెను, ఆమెవైపు వారందరినీ అనుమానిస్తూ మాట్లాడుతుంటే ఏం సమాధానం చెప్పాలి? ఈ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్న ఆమె 'ఐద్వా అదాలత్'కు వచ్చింది. చివరికి తనకు ఎలాంటి న్యాయం జరిగిందో తెలుసుకోవాలంటే ఈ వారం 'ఫ్యామిలీ కౌన్సెలింగ్'లోని 'కేస్ స్టడీ' చదవండి.

ఆమె పేరు సబిత. అతని పేరు సతీష్.

సబిత తల్లి శ్యామల అంగన్‌వాడీ టీచర్. తండ్రి పిల్లల చిన్నప్పుడే చనిపోవడంతే తల్లి శ్యామలే పిల్లల్ని బాగా చదివించింది. సబితను నర్సింగ్ కోర్సు వరకూ చదివించింది. సబితకు చదువు పూర్తయ్యాక మంచి సంబంధం చూసి, పెళ్లి చేయాలనుకుంది. ఆ తరుణంలో ఏమీ చదువుకోని, వడ్రంగి పనిచేసుకుంటున్న సతీష్‌ను ప్రేమించానంది సబిత. అందుకు సబిత తల్లి ఒప్పుకోలేదు. చాలా తర్జనభర్జనలు జరుగుతున్న క్రమంలోనే సబిత, సతీష్ పెద్దలకు చెప్పకుండా పెళ్లి చేసుకుని వచ్చేశారు. ఆ తర్వాత పెద్దలు అంగీకరించి, మళ్లీ వాళ్ల సమక్షంలో వివాహం చేశారు. సబిత, సతీష్ కొన్నాళ్లు బాగున్నారు. సబిత కూడా ఒక ప్రయివేటు నర్సింగ్‌హోమ్‌లో నర్సుగా చేరింది. ఇద్దరు అమ్మాయిలు పుట్టారు. అయితే అప్పుడప్పుడూ ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు పొడచూపేవి. ఆమె చదువుకునేప్పుడు తన తోటి అమ్మాయిలతో మాట్లాడొచ్చుగానీ, అబ్బాయిలతో మాట్లాడకూడదనేది అతని కండిషన్. ఒకసారి ఆమె ఫ్రెండ్స్ అందరూ కలుసుకున్నప్పుడు అబ్బాయిలతో మాట్లాడిందని ఇద్దరి మధ్య పెద్ద రాద్ధాంతమే జరిగింది. హాస్పటల్లో పేషెంట్ల తాలూకు వాళ్లు సలహా కోసం ఆమె ఫోన్ నెంబరు తీసుకునేవారు. ఏదైనా తెలియనప్పుడు ఫోను చేసి అడిగేవారు. ఆ సందర్భాల్లో కూడా అతను ఆమెను అనుమానించేవాడు.

అడ్రస్
కుటుంబ న్యాయ సలహా కేంద్రం
మోటూరు ఉదయం ట్రస్టు
ఎంబి భవన్
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఫోన్ 9494383220

ఆమె ఫోను ప్రతిరోజూ అతను చెక్ చేస్తుండేవాడు. అనుమానం కలిగినట్లు ఫోను నెంబర్లున్నా గొడవపడేవాడు. అతను ఎవరితో మాట్లాడినా, ఏం చేసినా ఆమె మాత్రం ఒక్క మాట అడిగినా సమాధానం కాదు, ముందు కొట్టేవాడు. దీంతో వారిమధ్య గొడవలు తారాస్థాయికి చేరాయి. భార్యాభర్తలు ఒకదగ్గర ఉన్నారంటే గొడవే. సబితనే కాదు, ఆమె తల్లిదండ్రుల్ని, వాళ్లమ్మ అక్కచెల్లెళ్లనీ అనుమానిస్తూ, ఎవరెవరితోనే సంబంధం అంటగడుతూ గోల చేసేవాడు. ఈ వేధింపులు భరించలేక సబిత పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. అటూ ఇటూ పెద్దమనుషులు కూర్చోబెట్టి ఇద్దరికీ నచ్చజెప్పారు. వాళ్లు చెప్పినదానికి అంగీకరించి ,మళ్లీ ఇద్దరూ కలిసి ఉండేవారు. ఇలా ఓ పదిహేనుసార్లు అయినా పంచాయితీలు జరిగాయంటే వాళ్ల మధ్య గొడవలు ఎలా కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఇటీవల సతీష్ భార్యాపిల్లల్ని వదిలేసి, అప్పటికే పెళ్లయిన తన మేనకోడల్ని తీసుకొచ్చి, వాళ్లింట్లోనే ఉండటం మొదలుపెట్టాడు. ఈ పరిస్థితుల్లో మేనకోడలి భర్త తన భార్యను అప్పగించమంటూ సతీష్‌తో గొడవపడ్డాడు. సతీష్ అతన్ని కొట్టి, పంపేశాడేకానీ, మేనకోడల్ని మాత్రం వదల్లేదు. ఈ విషయం తెలిసి సబిత పిల్లలతో సహా వెళ్లి, సతీష్‌ని నిలదీసింది. "దానికి నేనంటే ఇష్టం. నాకూ అదంటే ఇష్టం. నీ యవ్వారాలు నువ్వు చేసుకుంటున్నావుగా.. నా ఇష్టమొచ్చినట్లు నేనుంటాను" అంటూ ఆమెను కొట్టి పంపేశాడు.


దీంతో సబిత తల్లికి, బంధువులకు, పెద్దమనుషులకు విషయం తెలియజేసింది. వాళ్లంతా వచ్చి సతీష్‌ను నిలదీశారు. తప్పు తెలుసుకోకపోగా, వచ్చినవాళ్లపై తిరగబడ్డాడు. సబితను జుట్టు పట్టుకుని కొట్టాడు. ఇలాంటి పరిస్థితుల్లో సబిత పిల్లలతో మళ్లీ పుట్టింటికి వచ్చేసింది. దీంతో, ఈసారి సబితను తీసుకుని, తల్లి శ్యామల 'ఐద్వా అదాలత్'కు వచ్చింది.

శ్యామల : ఈ అమ్మాయిని నర్సింగ్ చేయించింది, దానికి మంచి భవిష్యత్తు ఉంటుందని. ఎన్నో కష్టాలు పడి చదివిస్తే, ఏమీ చదువుకోని ఇతన్ని పెళ్లి చేసుకుంది. చదువుకోకపోయినా ఫర్వాలేదు. ఇద్దరూ కష్టపడుతున్నారు. ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. హాయిగా ఉండొచ్చు. మా అమ్మాయితో ఉద్యోగం చేయించొద్దని అనడం లేదే... అసలు ఆమె మేనకోడల్ని అంతగా ఇష్టపడినప్పుడు మా అమ్మాయిని ఎందుకు పెళ్లి చేసుకున్నట్లు? ఇతని ప్రవర్తనే సరిగా లేదు. నోటికి హద్దే ఉండదు. నన్నూ, నా అక్కచెల్లెళ్లను అందరినీ తప్పుడు వాళ్ళు గా చిత్రీకరిస్తాడు. నా కూతురుని నిత్యం వేధించడమే. మీరే మా అమ్మాయికి న్యాయం చేయాలి. అతన్ని పిలిపించి, మీరే భయం పెట్టాలి.

సబిత : సతీష్ పెళ్లయిన మేనకోడల్ని తీసుకొచ్చుకుని ఇంట్లోనే ఉంటున్నాడు. మరి వాళ్లమ్మానాన్న అతనికి బుద్ధి చెప్పాలిగా? వాళ్లన్నయ్య అయినా అతన్ని రెండు దెబ్బలేసైనా మంచిది కాదని అమ్మాయిని పంపేసి, అతనికి భయం చెప్పాలిగా? అదేంలేదు... ఆయన ఇష్టమొచ్చి నట్లు వ్యవహరిస్తే.. ఎవరూ మాట్లాడకపోతే ఎలా? ఈ పిల్లలూ, నేనూ ఏం కావాలి? మా అమ్మతో మాట్లాడినా "ఈ ఫోను నెంబరు కాదే మీ అమ్మదీ.." అంటూ అనుమానిస్తాడు. నాతో మాట్లాడటమంటే అనుమానించడం తప్ప మరో మాటకు అవకాశం లేదు. "నర్సింగ్ చేసేవాళ్లు అందరితో సంబంధాలు పెట్టుకుంటారు.. వాళ్లు ఎలాంటోళ్లో నాకు చిన్నప్పటి నుంచీ తెలుసు" అంటాడు.

బాధ్యులు పంపిన లేఖ అందుకుని, సతీష్ తన కుటుంబసభ్యులు, ఊరి పెద్దలతో వచ్చాడు.

"సతీష్! నీ మేనకోడల్ని కూడా తీసుకుని రమ్మన్నాముగా.. ఆమెను తీసుకురాలేదే?" అని బాధ్యులు అడిగారు.



సతీష్ : ఆమె వాళ్లాయన దగ్గరకు వెళ్లిపోయింది. నేను చేసింది తప్పే. కానీ సబితేమీ కరెక్టు కాదు. ఆమె చాలామంది అబ్బాయిలతో ఫోనుల్లో మాట్లాడుతుంది. అడిగితే సరిగ్గా సమాధానం చెప్పదు. ఏదేదో చెబుతుంది. అలా చెబుతుందంటే.. వాళ్లతో సంబంధం ఉన్నట్లేగా? వాళ్లమ్మ, పిన్నీవాళ్లు కూడా మంచోళ్లు కాదు. వాళ్లు వేరే వాళ్ల బండి మీద వెళితే నేను చూశాను. నేను ఒకసారి ఇంటికి వెళితే వేరొకతనెవరో వాళ్ల పిన్నితో మాట్లాడుతుంటే నేను నా కళ్లారా చూశాను. అయినా ఈ అమ్మాయి నన్ను ప్రేమించిందంటే పెళ్లిచేసుకున్నాగానీ.. నేను మోసపోయాను. నా భార్యాపిల్లల్ని నేనిప్పుడే తీసుకెళతాను. ఆమె దగ్గర ఫోను మాత్రం ఉండకూడదు. అమ్మాయి పేరుతో నెంబర్ ఫీడ్ చేసి, అబ్బాయిలతో మాట్లాడుతుంది. అలా ఎందుకు చేయాలి? అలా చేస్తుందంటే తప్పుపని చేస్తున్నట్లేగా?

బాధ్యులు ఏమన్నారంటే?!

"సతీష్! నువ్వు చేసింది తప్పే అని ఒప్పేసుకున్నంత మాత్రాన మంచోడివి అయిపోవు. నీవు తప్పు చేశాక, దాన్ని సమర్థించుకోవడానికి నీ చుట్టూ ఉన్నవాళ్లనీ, నిన్ను ప్రశ్నిస్తున్న వాళ్లనీ అనుమానిస్తూ.. వాళ్లకు లేనిపోని సంబంధాలు అంటగట్టి మాట్లాడు తున్నావు. అది నీ మానసిక ప్రవర్తన వల్లే. నీ తప్పుల్ని వాళ్లు ఎంచకుండా ఉండేందుకు నీవు చేస్తున్న నీచమైన ఎత్తుగడ. అది సరికాదు. నీ తప్పు ఒప్పుకోవడమే కాకుండా.. మరోసారి అలాంటి తప్పు జరగకుండా నిన్ను నువ్వు తీర్చిదిద్దుకోవాలి. అందుకు మేమంతా నీకు సపోర్టు చేస్తాం. నీ భార్య ఫోనులో మాట్లాడితే వాళ్లతో సంబంధం ఉన్నట్లేనా? ఎవరైనా ఇంటికి వస్తే సంబంధం పెట్టుకున్నట్లా? ఇలాంటి ఆలోచనలు మానుకో. అసలు ఈ ఫోనువల్లే అంటూ, ఆమె దగ్గర ఫోను వద్దంటున్నావు. నీవు అనుమానిస్తున్నావనే ఆమె అలా పేర్లు మార్చి పెడుతుందనుకోవచ్చు కదా?! అయితే ఫోను ఇద్దరూ వాడొద్దు. కానీ ఈ రోజుల్లో ఫోను లేకుండా నిత్య జీవితంలో చాలామటుకు పనులు కాని పరిస్థితి. అయినా మీ సమస్య ఫోనుల వల్లే జరుగుతుందని అనుకుంటున్నారు కాబట్టి.. కొంతకాలం ఇద్దరూ ఫోనులు మానేయండి. నీకూ ఆ అనుమానం తగ్గుతుంది. పెళ్లయిన మేనకోడల్ని నీవు అలా తీసుకొస్తే, ఆమె భవిష్యత్తు ఏమిటి? నీవు అలా చేయడం వల్ల పిల్లల్ని నిన్ను చూసి ఏం నేర్చుకోవాలి? నైతిక విలువలు పాటించడం ఎవరికైనా ఒక్కటే. మగవాళ్లు తప్పు చేసినా ఫర్వాలేదు. ఆడవాళ్లు మాత్రం ఎవరితోనూ మాట్లాడకూడదు. నీ కనుసన్నల్లోనే నీ భార్య ప్రతి కదలికా ఉండాలనే ధోరణి సరికాదు. ఇది నీ మానసికనారోగ్యానికి సంకేతం. కొంతకాలం చూద్దాం. అప్పటికీ నీ పరిస్థితిలో మార్పు రాకపోతే డాక్టర్ దగ్గర వైద్యం చేయించాల్సిందే. ప్రస్తుతం నీ భార్యా పిల్లల్ని తీసుకుని వెళ్లు. ఆమెవి, పిల్లలవి బట్టలు మీ అత్తగారు తీసుకుని వస్తారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మీరు ఎలా ఉంది మాకు చెప్పాలి.

నైతిక విలువలు పాటించడం ఎవరికైనా ఒక్కటే. మగవాళ్లు తప్పు చేసినా ఫర్వాలేదు. ఆడవాళ్లు మాత్రం ఎవరితోనూ మాట్లాడకూడదు. నీ కనుసన్నల్లోనే నీ భార్య ప్రతి కదలికా ఉండాలనే ధోరణి సరికాదు.


బాధ్యులు చెప్పిన దానికి ఇద్దరూ అంగీకరించడంతో ఇరువైపుల పెద్దలనీ పిలిచి, విషయం చెప్పారు. అందరూ బాధ్యులు చెప్పినదానికి అంగీకరించడంతో ఆమేరకు రిజష్టరులో రాసి, సంతకాలు చేయించారు.

సతీష్ భార్య సబితను, పిల్లల్ని తీసుకుని తన ఇంటికి వెళ్లిపోయాడు.

ఇరువైపుల పెద్దలూ బాధ్యులకు థ్యాంక్స్ చెప్పి, కదిలారు.

- శాంతిశ్రీ

పిల్లల చర్యలను గమనించాలి



తమ పిల్లల బాగోగులే తల్లిదండ్రులకు అన్నింటికన్నా ముఖ్యం. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అనునిత్యం తపన పడుతుంటారు. చిన్నారులను బాగా చదివించి, వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. సమాజంలో వారు ఉన్నత స్థానంలో నిలబడాలని శక్తికి మించి శ్రమిస్తారు. పిల్లలు ఎప్పుడు ఏం అడిగినా కాదనకుండా అమర్చి పెడతారు. వారికి అన్నివిధాలా స్వేచ్ఛ ఇస్తారు. కానీ, తాము కొన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులు అంతగా అనుకోరు.

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతరుల ముందు చిన్నబుచ్చు కోకూడదని వారేం అడిగినా ఇవ్వడానికి వెనుకాడరు. ఖరీదైన బహుమతులు, స్నేహితులకు ఖర్చుపెట్టడానికి డబ్బులూ ఇస్తూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో పిల్లలు చెడు సావాసాలకు లోనయ్యే ప్రమాదం ఉంది. ఈ విషయం తల్లిదండ్రులు తెలుసుకునేలోపు పరిస్థితి చేయి దాటిపోవచ్చు. ఇటీవలి కాలంలో కొందరు తల్లిదండ్రులు ఇతరుల ముందు తమ పిల్లల స్టేటస్ తగ్గకూడదని వారికి ల్యాప్‌టాప్‌లు, టాబ్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చేస్తున్నారు. వాటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్నా అంతగా పట్టించుకోవడం లేదు. కంప్యూటర్‌తో పిల్లలు ఏం చేస్తున్నారో, ఇంటర్నెట్‌లో వారు ఏం చూస్తున్నారో తెలుసుకునేంత ఓపిక, తీరిక కొందరు తల్లిదండ్రులకు ఉండదు. మంచి కంటే చెడు వేగంగా వ్యాపిస్తుంది. పిల్లలు ఇంటర్నెట్‌కు అలవాటుపడితే కొన్నిసార్లు విపరీత ధోరణులు ఎదురయ్యే పరిస్థితి ఉంది.

'ఊరంతా తెలిసిన తర్వాతగానీ మనకి తెలియదన్నట్లు పిల్లలు చెడు సావాసాల బాట పట్టిన తర్వాతగానీ తల్లిదండ్రులకు అసలు విషయం తెలియదు. అందుకే పిల్లల ప్రవర్తన మీద ఒక కన్నేసి ఉంచాలి. వారి అలవాట్లు, వారు తిరుగుతున్న ప్రదేశాలు, వారి స్నేహితుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. 'ఏమీ కాదులే' అని ఉదాసీనంగా వ్యవహరిస్తే వారు చేయి దాటిపోయే ప్రమాదం ఉంది.



వయసుకు మించిన వ్యవహారాలు చేయడం, చిన్నాపెద్దా లేకుండా పిల్లలు మాట్లాడడాన్ని చాలామంది తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకుంటారు. తమ పిల్లలు చాలా తెలివైన వాళ్లని భ్రమపడతారు. పెద్దలతో ఎలా మెలగాలో చిన్నారులకు నేర్పాలి. మంచీ మర్యాదా, మన్నన అబ్బేట్లు చేయాలి. చదువుకునే వయసులో పుస్తకాలపైనే దృష్టి నిలపాలని వారికి మంచిమాటలు చెబుతూ అవగాహన కల్పించాలి. తరగతులు ముగిసినా ఇంటికి ఆలస్యంగా రావడం, ప్రైవేటు క్లాసులని, స్నేహితులతో పని ఉండి వెళ్లానని పిల్లలు చెప్పే మాటలను గుడ్డిగా నమ్మకూడదు. వారు చెప్పేది ఎంతవరకు నిజమో స్వయంగా తెలుసుకోవాలి. తరచూ ఇంట్లో నుంచి అధిక మొత్తంలో పిల్లలు డబ్బు తీసుకెళుతుంటే వారు దేనికి ఖర్చు చేస్తున్నారో ఆరా తీయాలి. డబ్బు, కాలం విలువ గురించి వారికి చెబుతుండాలి.

పిల్లలను అనుక్షణం గమనిస్తూ వారిని మంచి దారిలో నడిచేలా తీర్చిదిద్దాలి. నిఘా పెట్టినట్లు కాకుండా తగిన జాగ్రత్తలతో ఇవన్నీ చేయాలి. స్నేహంగానే మెలుగుతూనే వారిని తీర్చిదిద్దడం తమ బాధ్యత అని తల్లిదండ్రులు గుర్తించాలి. ★

తగినంత.. పెరుగు తినాలి!

వేసవిలో ఎండల నుంచి శరీరం ఉపశమనం పొందడానికి తీసుకునే పదార్థాలలో అతి ముఖ్యమైనది పెరుగు. దీన్ని ఈ సీజన్‌లో రోజూ 200 గ్రాముల వరకు ప్రతి ఒక్కరు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అలా క్రమం తప్పకుండా తింటే కలిగే లాభాలు

- వేసవిలో జీర్ణవ్యవస్థ పనితీరు సక్రమంగా ఉండదు. తిన్న ఆహారం త్వరత్వరగా జీర్ణం కావడం. లేదంటే అసలు జీర్ణం కాకపోవడం, మలబద్ధకం, లేదంటే నీళ్ల విరేచనాలు, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు వస్తుంటాయి. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. రోజూ పెరుగును ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో పలు ఆహార పదార్థాల ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు, శరీరంలో ఉత్పన్నమయ్యే వేడి తగ్గుతాయి. ఈ క్రమంలో జీర్ణ సమస్యలు కూడా దూరమౌతాయి.



- పెరుగువల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టమవుతుంది. దీంతో ఈ సీజన్‌లో సహజంగా వచ్చే ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. జీర్ణాశయం, పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరిగి చెడు బ్యాక్టీరియా నశించి వ్యాధులకు అడ్డుకట్ట వేస్తుంది.
- ఎవరైనా ఎండలో కొంత సేపు తిరిగితే తీవ్రమైన అలసటకు గురవుతారు. నీరసంగా అనిపిస్తుంది. అలాంటి వారు పెరుగు తింటే తక్షణశక్తి లభించి యాక్టివ్‌గా ఉంటారు. ★

ఒత్తిడివల్ల చదవలేకపోతున్నా

సైకాలజి



డిగ్రీ పూర్తి చేశా. కుటుంబ అవసరాల కోసం చిన్న ఉద్యోగం చేస్తున్నాను. కష్టపడి చదివి గవర్నమెంట్ ఉద్యోగం సాధించాలని ఉంది. ప్రస్తుతం చేస్తున్న జాబ్ మానేయలేను. జాబ్ చేస్తూ చదవాలంటే పని ఒత్తిడి వల్ల చదవలేకపోతున్నాను. నేను ఏం చేయాలో సలహా ఇవ్వండి.

- ఒక సోదరి

మీరు ముఖ్యంగా దృష్టి పెట్టాల్సింది సమయపాలన మీద. ఉద్యోగం చేసుకుంటూ చదవడం కష్టమనే విషయం అబద్ధమేమీ కాదు.. అలాగని అసాధ్యం కాదు. మీకున్న శక్తి సామర్థ్యాలు, తెలివితేటలు, పట్టుదల వీటన్నింటిని పోగు చేసుకుని, సమయాన్ని వినియోగించుకోండి. ముఖ్యంగా ఇంటిపనులు, ఆఫీసు పనులు, ట్రావెలింగ్ సమయాన్నీ విభజించుకుని, కనీసం రోజులో కొద్దిసేపు.. సమయం నిర్ణయించుకుని ప్రణాళికా బద్ధంగా చదువుకుంటే గవర్నమెంట్ ఉద్యోగం సంపాదించడం అసాధ్యమైన విషయమేమీ కాదు. ముందుగా మీరు దేని గురించి క్షుణ్ణంగా చదవాలో నిర్ణయించుకుని, దానికి ఒక కచ్చితమైన ప్రణాళికను ఏర్పరుచుకోండి. ఏ రోజు ఏ సబ్జెక్టును ఎంతవరకు చదవాలో మనసులో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుంటూ.. ఆ లక్ష్యానికి అనుగుణంగా చిన్నచిన్న లక్ష్యాలు ఏర్పరుచుకోండి. అలా మీరు ముందుకు వెళితే మీకు కావల్సిన విధంగా చదవగలుగుతారు. సబ్జెక్ట్ మీద ఒక అవగాహన వచ్చిన తర్వాత, ఏ పరీక్షకైతే ప్రిపేర్ అవ్వాలనుకుంటున్నారో ఆ పరీక్ష తాలుకా పాత పేపర్లను సేకరించండి. వాటిని సాల్వ్ చేయడం ద్వారా మీకున్న పరిజ్ఞానాన్ని మీరు పరీక్షించుకున్న వారవుతారు. అలా చేసినందువల్ల ఏ పద్ధతిలో అయితే త్వరగా సాల్వ్ చేయగలరో మీకు తెలుస్తుంది.

ఎక్కడైనా కోచింగ్ సెంటర్‌లలో చేరడం ద్వారా కూడా మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు. వర్కింగ్ డేస్‌లో ఎలా కోచింగ్ సెంటర్‌లకు వెళ్ళాలి? అనే ఆలోచన మీకు రావడం సహజమే. మీరు వర్కింగ్ సమయంలో కాకుండా వారాంతంలోగాని, ఖాళీ సమయాల్లోగానీ కోచింగ్ ఎక్కడైనా అందుబాటులో దొరుకుతుందేమో చూడండి. కొంతమందికి ఉదయాన్నే లేచి చదవడం అలవాటు.. అయితే మరికొంతమందికి ఆలస్యంగా చదవడం అలవాటు. మీ ఆరోగ్యం దెబ్బతినకుండా.. మీ రోజువారీ పనులలో ఆటంకం రాకుండా చూసుకోండి. మీకు ఏ సమయం అయితే అనుకూలంగా ఉంటుందో ఆలోచించి చదువుకోండి. అలాచేస్తే అసాధ్యమనుకున్న దానిని సుసాధ్యం చేసుకోవచ్చు. ★



డా. పద్మజ, సైకాలజిస్టు

జీవన సౌరభం

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది. ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.

ముఖసౌం

మరిగే నీటిలో ఉసిరికాయలు వేసి మరిగించి, చల్లారిన తరువాత ఆ నీటితో ముఖాన్ని కడిగి.. మరోసారి చల్లని నీటితో కడిగేస్తే ముఖం తాజాగా ఉంటుంది.



విద్య S.S.C. MODEL PAPER

SOCIAL PAPER-I

ప్రాక్టీస్ బిట్ పేపర్లు

PART - B(1)

Time : 30mts. Max. Marks : 10

Instructions:1. Write the CAPITAL LETTERS showing the correct answer for the following questions in the brackets provided against each question.
2. Each question carries 1/2 marks.
3. Answer all the questions.
4. Answers are to be written in the question paper only.
5. Marks will not be awarded in case of any over writing and rewriting or erased answers.

Section - IV 20x1/2=10M

Instructions:
1. Answer all questions.
2. Each question carries 1/2 mark.

14. Special Feature of Peninsular Plateau ( )
A) Red Soil B) Black Soil
C) Alluvial Soil D) Laterile Soil

15. This mountain range is not situated in Himalayas ( )
A) Everest B) Annapurna
C) Dodabetta D) Nanda Devi

16. Tungabhadra is shared by the two southern states, ... and Andhra Pradesh ( )
A) Kerala B) Tamilnadu
C) Karnataka D) Orissa

17. Present fertility rate in India is ( )
A) 4.6 B) 3.8 C) 3.1 D) 2.7

18. The following is not a Himalayan river ( )
A) Ganga B) Sindhu
C) Brahmaputra D) Mahanadi

19. Literacy rate in women as per census - 2011 is ( )
A) 65.46% B) 82.14% C) 70.14% D) 62.34%

20. ....is the largest port city in Andhra Pradesh ( )
A) Kakinada B) Machilipatnam
C) Krishnapatnam D) Visakhapatnam

21. According to national census, every .... person in India is a migrant ( )
A) Second B) Third
C) Fourth D) Fifth

22. Largest population city in India is ( )
A) Mumbai B) Delhi
C) Kolkata D) Hyderabad

23. The Southernmost Tip as India is found in Nicobar Island called as ( )
A) Nicobar point B) Indira point
C) Hindu piont D) Kanya Kumari point

24. GDP is the total value of produced during a particular year ( )
A) All goods services
B) All final goods and services
C) All International goods services
D) All Intermediate and final goods and services

25. More than half of the workers in the country are working is the sector, producing only one sixth of the GDP ( )
A) Agriculture B) Secondary
C) Tertiary D) Organised

26. Kudankulam Project is related to ( )
A) Hydro Power Project
B) Thermal Power Project
C) Solar Power Project
D) Nuclear Power Project

27. The Main reason of success in all aspects of Himachal Pradesh ( )
A) Low Density population
B) It focussed on Education
C) It is a hilly region
D) It is industrially developed

28. Kanyakumari area is some what hotter than that of Delhi because ( )
A) Kanyakumari is nearer to Tropic of Cancer
B) Delhi is nearer to Equator
C) Kanyakumari is very High
D) Kanyakumari is nearer to Equator

29. The National Food Security Act was enacted in the year ( )
A) 2010 B) 2011 C) 2012 D) 2013

30. Which state of Government banned the use of Chemical Fertilizers? ( )
A) Kerala B) Sikkim
C) Tripura D) Bihar

31. If you want to do your area as a model like Hiware Bazar, what will you do? ( )
A) I will encourage plantation and stop deforestation in our area.
B) I will prohibit alcoholic drinks
C) I will encourage the people for voluntary labour
D) All are correct.



Observe the following India map and answer the Question no. 32 & 33

32. In the given India Map "B" shows which place ( )
A) Haryana B) Madhya Pradesh
C) Gujarat D) Karnataka.

33. In the given India map, "H" shows which place ( )
A) Jammu & Kashmir B) Rajastan
C) Punjab D) Uttaranchal.

PART - B

Time : 30mts. Max. Marks : 10

Instructions:1. Write the CAPITAL LETTERS showing the correct answer for the following questions in the brackets provided against each question.
2. Each question carries 1/2 marks.
3. Answer all the questions.
4. Answers are to be written in the question paper only.
5. Marks will not be awarded in case of any over writing and rewriting or erased answers.

Section - IV 20x1/2=10M

Instructions:
1. Answer all questions.
2. Each question carries 1/2 mark.

14. Mahabharatha Ranges are here : ( )
A) Greater Himalayas B) Outer Himalayas
C) Lesser Himalayas D) Aravali Range

15. The State which is spending more from the State budget on Education ( )
A) Gujarat B) Bihar
C) Himachal Pradesh D) Karnataka

16. The premonsoons in Andhra Pradesh are known as ( )
A) Mango Showers B) Orange Showers
C) Coconut Showers D) Custard Apple Showers

17. I P C C conference 2013 was held at ( )
A) Warsaw B) New Delhi
C) London D) Dhaka

18. Most of the Peninsular rivers except ...... and Tapati flow from West to East ( )
A) Godavari B) Narmada
C) Krishna D) Cavery

19. The Census of India is taken once in ( )
A) 5 Years B) 20 Years
C) 15 Years D) 10 years

20. United Nations Development Programme (UNDP) considers Standared publish a country's developmental report : ( )
A) Educational level of people
B) Health condition C) Per capita Income
D) All are correct

21. Match the following : ( )
1. India's population in 2011 (a) 1.9
2. The fertility percentage in Andhra Pradesh (b) 1210 mil lions
3. India's population density (c) 15-59 yrs in 2011
4. Working age (d) 382 Sq.kms
A) 1-(a),2-(b),3-(c),4-(d)
B) 1-(b),2-(a),3-(d),4-(c)
C) 1-(b),2-(d),3-(c),4-(a)
D) 1-(b),2-(a),3-(c),4-(d)

22. Main reason for woman migration ( )
A) Education B) Employment
C) Marriage D) Loss in Business

23. A group of houses within the revenue village ( )
A) Town B) Hamlet
C) Village D) City

24. Match the following : ( )
A) B)
1) Rajiv Gandhi International Airport a) Delhi
2) Suvarna Bhoomi International Airport b)Bangkok
3) Indira Gandhi International Airport c) Hyderabad
A) 1-c, 2-b, 3-a B) 1-b, 2-c, 3-a
C) 1-a, 2-b, 3-c D) 1-b, 2-a, 3-c

25. Benefit to the Local company of joint production with MNCs ( )
A) Money from MNCs for additional investments
B) Moral Support C) Cultural exchange
D) All the above.

26. National Institute of Nutrition (NIN) is in
A) Delhi B) Mumbai ( )
C) Hyderabad D) Chennai


27. MSP (Minimum Support Price) is declared by the government agency for every ( )
A) 1 Year B) 2 Years C) 4 Years D) 5 Years

28. Right to life is laid down in Article ( )
A) 15 B) 16 C) 21 D) 18

29. In India the first census was taken in the year
A) 1901 B) 1872 C) 1891 D) 1921 ( )

30. Arrange the following places from North to South : Delhi, Kanyakumari, Bangalore, Bhopal
A) Delhi, Bhopal, Kanyakumari, Bangalore ( )
B) Delhi, Bhopal, Bangalore, Kanyakumari
C) Bhopal, Bangalore, Delhi, Kanyakumari
D) Bangalore, Bhopal, Delhi, Kanyakumari

31. There are no boundaries in the flowing of .... water ( )
A) Lake B) River
C) Tank D) Underground



Observe the following India map and answer the Question no. 32 & 33

32. In the given India Map"M"Shows ..... place
A) Haryana B) Uttaranchal ( )
C) Madhya Pradesh D)Karnataka.

33. In the given India Map, "F" stands for
A) Arunachal Pradesh B) Kerala ( )
C) Punjab D) Meghalaya

Part -B (1) (Answers)

14-B	15-C	16-C	17-D	18-D
19-A	20-D	21-C	22-A	23-B
24-B	25-A	26-D	27-B	28-D
29-D	30-B	31-D	32-C	33-B

Part -B (2) (Answers)

14-C	15-C	16-A	17-A	18-B
19-D	20-D	21-B	22-C	23-B
24-A	25-A	26-C	27-B	28-C
29-B	30-B	31-D	32-B	33-A



ట్రేడ్ వార్ టెర్రర్

- మదుపరికి లక్షన్నర కోట్ల నష్టం
- సెన్సెక్స్ 400 పాయింట్ల పైగా పతనం
- ఐదు నెలల కనిష్టానికి క్షీణత
- 10వేల దిగువకు నిఫ్టీ
- నాలుగో వారమూ నేల చూపులు
- బేర్‌మన్న ప్రపంచ మార్కెట్లు


ముంబయి : ప్రపంచ మార్కెట్లలో అమెరికా ట్రేడ్‌వార్ మరోమారు టెర్రర్ సృష్టించింది. దిగుమతులపై యుఎస్ భారీగా సుంకాలు పెంచుతూ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం ఇతర దేశాలకు విస్తరిస్తుంది. తాజాగా అమెరికాకు ధీటుగా చైనా కూడా పలు చర్యలకు దిగడంతో ప్రపంచ మార్కెట్లు పతనాన్ని ఎదుర్కొన్నాయి. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌ను బంబేలెత్తించింది. దీనికి తోడు దేశీయంగా మోడీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మాణ ప్రయత్నం మార్కెట్లపై ఒత్తిడి పెంచింది. ఈ పరిణామాల మధ్య సెన్సెక్స్ ఐదు నెలల కనిష్టానికి దిగజారింది. నిఫ్టీ 10,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 409.73 పాయింట్లు లేదా 1.24 శాతం క్షీణించి 32, 596.54కు పతనమయ్యింది. గతేడాది అక్టోబర్ 23న సెన్సెక్స్ ఈ స్థాయిలో నమోదయ్యింది. ఇంట్రా ట్రేడింగ్‌లో 32,720-32,484 మధ్య కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 116.70 పాయింట్లు లేదా 1.15 శాతం దిగజారి 9,99 8.05కు పడిపోయింది. ఈ క్రమంలో మదుపర్లు 1.57 లక్షల కోట్లు నష్టపోవడంతో విలవిలమన్నారు. దీంతో వరుసగా నాలుగో వారంలోనూ మార్కెట్లు నష్టాలను చవి చూసినట్లయ్యింది. క్రితం ఐదు సెషనల్లో సెన్సెక్స్ స్థూలంగా 579 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 197 పాయింట్లు పడిపోయింది.

ప్రపంచ మార్కెట్లు..

ఈ పరిణామాల మధ్య ఆసియా పసిఫిక్ షేర్లు నష్టాలను చవి చూశాయి. జపనీస్ నిక్కీ 4.51 శాతం, హాంగ్ కాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ 2.45 శాతం, షాంగై సూచీ 3.39 శాతం చొప్పున పతనమయ్యాయి. యూరోపియన మార్కెట్లలో పారిస్ సిఎసి 40 సూచీ 1.69 శాతం, ఫ్రాంక్‌ఫర్ట్ డిఎఎక్స్ 1.81 శాతం, లండన్ ఎఫ్‌టి ఎఎస్ఇ 0.85 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

ఐటి, టెక్ సూచీలు మాత్రమే..

బిఎస్ఇలో రియాల్టీ సూచీ 3.31 శాతం, లోహ 2.89 శాతం, బ్యాంకింగ్ 2.08 శాతం, ఫినాన్స్ 1.73శాతం, కాపిటల్ గూడ్స్ 1.56 శాతం, వైద్య 1.48 శాతం, పిఎస్‌యు 1.30 శాతం, ఇంధనం 1.15 శాతం, ఆటో 0.85 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.85 శాతం చొప్పున అధికంగా నష్టపోయాయి. కాగా టెక్, ఐటి సూచీలు మాత్రమే 0.32 శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇ లో స్మాల్ క్యాప్ 1.54 శాతం, మిడ్‌క్యాప్ 1.36 శాతం చొప్పున నష్టాలు చవి చూశాయి. గీతాంజలి సూచీ పతనం కొనసాగుతూ తాజాగా మరో 4.93 శాతం క్షీణించి రూ.9.65 వద్ద ముగిసింది. సెన్సెక్స్ -30లో 25 కూడా నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంకు 3.92 శాతం, యస్ బ్యాంకు 3.77 శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 3.19 శాతం, ఎస్‌బిఐఎన్ 2.94 శాతం, బజాజ్ ఆటో 2.54 శాతం, టాటా మోటార్స్ 2.28 శాతం చొప్పున అధిక నష్టాలు చవి చూసిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.



17 లక్షల కోట్లు హాంఫట్

వివిధ పరిణామాల మధ్య గత రెండు నెల ల్లోనే మదుపర్లు రూ.17 లక్షల కోట్లు పైగా నష్టపోయారు. అమెరికా సృష్టించిన వాణిజ్యం యుద్దానికి తోడు పంజాబ్ నేషనల్ బ్యాంకు లో నీరవ్ మోడీ భారీ మోసం, మోడీ ప్రభుత్వంపై అవిశ్వాసం తదితర పరిణామాలు దేశీయ స్టాక్ మార్కెట్లను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో క్రితం రెండు నెలల్లో బిఎస్ఇ, నిఫ్టీలు 10 శాతం మేర విలువ కోల్పోయాయి. శుక్రవారం ముగింపు నాటికి బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.1.39 లక్షల కోట్లకు పడి పోయి ంది. జనవరి 23న రూ.1.56 లక్షల కోట్లుగా ఉంది. దాదాపుగా 17 లక్షల కోట్లు ఆవిర య్యా యి. కేవలం ఎస్‌బిఐ మార్కెట్ కాపిట లై జేషన్ 72వేల కోట్లు నష్టపోయింది.

తరువాయి 7లో

దళిత భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నర్సీపట్నం (విశాఖ)

దళిత, గిరిజనులకు చెందిన ల్యాండ్ సీలింగ్ భూమిని ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పశుమూర్తి కామేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, గిరిజన సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రావికమతం మండలం బాదంపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎఒ ప్రకాశ్‌రావుకు వినతి ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు మాట్లాడుతూ.. బాదంపాడు గిరిజన రెవెన్యూ గ్రామ పరిధిలోని భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు ఆక్రమించారని, దీనిపై ఐదేళ్లుగా అనేక సార్లు ఆర్‌డిఒ, తహశీల్దార్లకు ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు.



నంది నాటకోత్సవం
ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థల ఆధ్వర్యాన కాకినాడలో శుక్రవారం నిర్వహించిన నంది నాటకోత్సవాలలో 'బంధాల బరువెంత' నాటికలో ఓ సన్నివేశం

ఉత్సాహంగా నంది నాటకోత్సవాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థల ఆధ్వర్యాన కాకినాడలోని ది యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్‌లోని దంటు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న 2017 నంది నాటకోత్సవాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం పలు సాంఘిక నాటికలను ప్రదర్శించారు. పంతం సత్యనాథన్ రచించిన 'జో అచ్యుతానంద' సాంఘిక నాటికను శ్రీకాకుళానికి చెందిన శ్రీముత్యాలమ్మ కళానికేతన్ కళాకారులు ప్రదర్శించారు. భార్యాభర్తల మధ్య అనుమానాలు రేకెత్తితే జీవితం ఎలా ఛిద్రమవుతుందో దర్శకుడు కె.వేణు అద్భుతంగా చూపించారు.

అనంతరం భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో మెజార్టీ కోసం సమాజాన్ని నాశనం చేస్తున్న విధానాన్ని రసధ్వని గ్రామీణ సాంస్కృతిక సేవాసమితి (పొగిరి) సమర్పణలో 'మెజార్టీ' సాంఘిక నాటిక ద్వారా తెలియజేశారు. దీన్ని సిహెచ్.శ్రీనివాసరావు రచించగా, కెఎల్ స్వామి దర్శకత్వం వహించారు. అనంతరం వి.జగ్గ అప్పారావు రచించిన 'స్త్రీ జూదం' నాటికను మునకపాకకు చెందిన శ్రీమిత్ర కళా నాట్యమండలి ప్రదర్శించింది. పిఠాపురానికి చెందిన శ్రీమణికంఠ ఆర్ట్స్ వారి 'బంధాల బరువెంత' నాటిక ప్రేక్షకులను కట్టిపడేసింది. చెలికాని వెంకట్రావు దీనికి దర్శకత్వం వహించారు. ప్రస్తుత సమాజంలో సంబంధ బాంధవ్యాలు ఎలా ఉన్నాయనే దానిని కళ్లకు కట్టినట్టు చూపారు. విశాఖకు చెందిన బహురూప నట సమాఖ్య సమర్పణలో కొరటాల ప్రభాకరరావు దర్శకత్వంలో 'సిగ్గు' సాంఘిక నాటికను ప్రదర్శించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు బాలురు మృతి చెందారు. ఈ సంఘటన కృష్ణా జిల్లా తిరువూరులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తిరువూరు నగర పంచాయతీ శివారు పి.టి.కొత్తూరుకు చెందిన నెల్లూరి వెంకయ్య, రమాదేవి దంపతుల కుమారుడు చక్రవర్తి (10), గుంటూరు జిల్లా తెనాలి మండలం, గురుకుపాలెం గ్రామం నుండి వచ్చిన రమణ, పావని దంపతుల కుమారుడు లోకేష్(7)లు ఆడుకుంటూ పక్కనే గల దేవసముద్రం వైపు వెళ్లి చెరువు నీటిలో మునిగి మృతి చెందారు. **తిరువూరు (కృష్ణా)**

6వ పేజీ తరువాయి

33	207/2B	1.08	0.08	స.నంజ	అనంతుల ఇందిరాదేవి భర్త సూర్యనారాయణ	207/2A	218	207/3B	207/2A	కొబ్బరి-7, జామాయిల్-13, మామిడిమొక్కలు-1, వేప-1,టాడి-1,2...	--
34	207/3B	1.33	1.14	స.నంజ	అనంతుల సూర్యనారాయణ తండ్రి గంగరాజు	196, 207/3A	218	207/4	207/2B	వెదురు,టాడి-32, మామిడిమొక్క-1, [illegible] -12,వేపమొక్కలు-3	కరెంటు ట్రాన్స్ [illegible] పైపులైను
35	207/4A1	1.36	0.74	స.నంజ	అనంతుల వెంకటకృష్ణ తండ్రి చిన వెంకన్న	196	218	208	207/3B	టాడి-9, జామాయిల్ తోట	--
36	207/4A2		0.62	స.నంజ	అనంతుల వెంకట మునేశ్వరరావు తండ్రి చిన వెంకన్న	196	218, 207/4B	208	207/4A	జామాయిల్‌తోట, టాడి-2,వేప-4, కుంకుడు-1, మునగ-1	--
37	196/4B	1.38	0.62	స.నంజ	సంగీడి శ్రీను తండ్రి వెంకన్న	195	196/5B	208	196/4A	జామాయిల్ తోట టాడి-10,వేప-5	--
38	196/5B	1.05	0.78	స.నంజ	కనుమూరి దుర్గారావు తండ్రి రాములు	196/4B	207	208	196/5A	జామాయిల్ తోట టాడి-12	--
39					కనుమూరి నాగేశ్వరరావు తండ్రి రాములు					జామాయిల్ తోట టాడి-12	--
40	195/2C2	1.21	0.05	స.నంజ	ఆకుల శోభనాద్రి, తండ్రి వెంకట గురుకృష్ణ సత్యనారాయణ	195/2C1	196	195/3B	195/2C1	వెదురు, టాడి-5, మునగ-1,వేప-1	--
41	195/2C3		0.22	స.నంజ	వడ్డమూడి వెంకటేశ్వరరాజు తండ్రి సత్యనారాయణరాజు	195/2C1	196	195/3C	195/2C2	వెదురు, టాడి-1	--
42	195/3B	4.46	0.13	స.నంజ	వడ్డమూడి సత్యనారాయణరాజు తండ్రి సత్యనారాయణరాజు	195/3A	210	194	195/2C2	వెదురు,మామిడి-1 కొబ్బరి-1	పైపులైను
43	195/3C		0.58	స.నంజ	వడ్డమూడి వెంకటేశ్వరరాజు తండ్రి సత్యనారాయణరాజు	195/2D	196, 210	195/3D	195/2C3	వెదురు, వేప-6, టాడి-16,కుంకుడు-1	--
44	195/3D		1.51	స.నంజ	గుడ్ల శ్రీనివాసరావు తండ్రి గంగరాజు	195/3B	210	194	195/3A	జామాయిల్ తోట	పైపులైను
45	194/1	0.40	0.40	స.నంజ	వడ్డమూడి సత్యనారాయణరాజు తండ్రి సత్యనారాయణరాజు	193	194/5	194/2	195	వెదురు	బోరు-1, పైపులైను
46	194/2	0.44	0.44	స.నంజ	జగదాల రామానుజమ్మ భర్త సుబ్బారావు	193	194/5	194/3A	194/1	మొక్కజొన్న	కరెంటు ట్రాన్స్ లేని బోరు, బోరు షెడ్డు(చిన్నది) పైపు లైను
47	194/3A	0.34	0.34	స.నంజ	బందారు దుర్గారావు తండ్రి సత్యనారాయణ	193	194/5, 3B	194/4A, 3B	194/2	జాడు	--
48	194/4A	0.11	0.11	స.నంజ	బందారు ఏసుబాబు తండ్రి వెంకన్న	193	194/4B	194/4B	194/3A	--	--
49	194/6A	1.00	1.00	స.నంజ	వడ్డమూడి సత్యనారాయణరాజు తండ్రి సత్యనారాయణరాజు	194/5	210, 194/6B	194/7A, 6B	195	వెదురు	బోరు-1, పైపులైను-1
50	194/7A	0.44	0.44	స.నంజ	జగదాల రామానుజమ్మ భర్త సుబ్బారావు	194/5	194/7B	194/8A, 7B	194/6A	మొక్కజొన్న	పైపులైను
51	194/8A	0.03	0.03	స.నంజ	బందారు సత్యనారాయణ తండ్రి వెంకన్న బందారు ఏసుబాబు తండ్రి వెంకన్న	194/5	194/8B	194/8B	194/7A	జాడు గడ్డి	--
52	193/1	1.03	1.03	స.నంజ	ఆకుల నారాయణరావు తండ్రి సుబ్బారావు	199	194	193/2A, 192	199, 195	జామాయిల్‌తోట వేప-5,టాడి-10	పైపు లైను
53	193/2A	1.13	0.63	స.నంజ	కంచుల నాగేశ్వరరావు తండ్రి వెంకట రామదాసు	192	194	193/2B, 3A	193/1	టాడి-3, వేప-2	--
			0.50	స.నంజ	ఏపూరి మంగతాయారు భర్త వెంకటరావు					టాడి-3,వేప-2 రేగు-1	
54	193/3A	0.22	0.22	స.నంజ	వడ్డమూడి వెంకటేశ్వరరాజు తండ్రి సత్యనారాయణరాజు	192	193/3B	193/3B	193/2A	వెదురు, టాడి-2	--
55	192/1B	2.09	0.84	స.పుంజ	వడ్డమూడి వెంకటేశ్వరరాజు తండ్రి సత్యనారాయణరాజు	183	192/2A	192/2A	192/1A	వెదురు,వేప-5 వేరు-1,టాడి-3	పైపు లైను
56	192/2A2	2.72	0.31	స.పుంజ	సంగీడి ప్రసాద్ తండ్రి సత్యనారాయణ	192/1	193	192/2A3	199	టాడి-2,జాడుగడ్డి వేప-3,రేగు-1, తొగర-1	--
57	192/2A3		0.45	స.పుంజ	బందారు దుర్గారావు తండ్రి సత్యనారాయణ					వెదురు మామిడి-1	--
58	192/2A4		0.43	స.పుంజ	సంగీడి ప్రసాద్ తండ్రి సత్యనారాయణ	183	192/3A	195/3B	192/1B	జాడు గడ్డి	[illegible]
			0.56		వడ్డమూడి నాగమణి భర్త వెంకటేశ్వరరాజు					వెదురు,వేప-3	పైపులైను
			0.85		బందారు దుర్గారావు భర్త సత్యనారాయణ					వెదురు, మామిడి-1	పైపులైను
59	192/3A	0.41	0.41	స.పుంజ	వడ్డమూడి వెంకటేశ్వరరాజు తండ్రి సత్యనారాయణరాజు	192/2A	193	192/3B	192/2A	వెదురు, టాడి-3 వేప-5	పైపులైను
60	190/1A	1.00	1.00	స.పుంజ	బందారు ఏసుబాబు తండ్రి వెంకన్న	187	190/2A1	190/1B	189	వేప-6,టాడి-1	పైపులైను
					బందారు దుర్గారావు తండ్రి సత్యనారాయణ					మామిడితోట, వేప-4,టాడి-1	బోరు-1 పైపులైను
61	190/2A1	0.11	0.11	స.పుంజ	జగదాల రామానుజమ్మ భర్త సుబ్బారావు	190/1A	190/2B1	190/1B	191	--	--
62	190/2B1	0.10	0.10	స.పుంజ	జగదాల రామానుజమ్మ భర్త సుబ్బారావు	190/2A	190/1B	190/1B	191	--	--
63	187/2B	4.81	0.18	స.పుంజ	పంకట్ల కడ కుబేశ్వరరావు తండ్రి సత్యనారాయణ	187/2A,3B	190	3/1,Kovvurupadu	187/2A, 189	జామాయిల్‌తోట, వేప-2	--
64	187/2C	4.81	0.45	స.పుంజ	బందారు దుర్గారావు తండ్రి వెంకన్న	187/2A	190	187/2D	187/2B	జామాయిల్‌తోట,	--
65	187/2D		0.66	స.పుంజ	పెంకట్ల శ్రీరామకృష్ణ తండ్రి సత్యనారాయణ	187/3A, 3B	190	V.No.311 Kovvurupadu	187/2C	జామాయిల్‌తోట, వేప-1,బంక-1	--
66	187/3B	3.53	0.07	స.పుంజ	బందారు ఏసుబాబు తండ్రి వెంకన్న	187/3A	V.No.3/1, Kovvuru padu	3/1, Kovvuru padu	187/3A	వెదురు,బిల్ల-1, తొగర-1,టాడి-2 వేప-7,కుంకుడు-3	--
67	187/3C		0.54	స.పుంజ	బందారు దుర్గారావు తండ్రి వెంకన్న					టాడి-2,వేప-7 కుంకుడు-2	పైపులైను
68	183/2	16.54	0.61	స.పుంజ	అనంతుల సూర్యనారాయణ తండ్రి గంగరాజు	183/2	192	189	192	జామాయిల్‌తోట, టాడి-18,వేప-3, (పెద్దవి), వేప-4 (చిన్నవి),మామిడి-1	--
మొత్తం:			49.84								

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచబడినది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన వారు ఎవ్వరునూ లేరు.

బొగ్గుగనులు, ఇనుప రాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గానీ లేదా ఒక ప్రత్యేక భాగములో గానీ ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గానీ, తొలగించుట గానీ చేయవలెను. [illegible]

సం/- సిహెచ్.భానుప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

భగత్‌సింగ్ స్ఫూర్తితో 'హోదా' కోసం పోరాటం

- ఆయనతోపాటు రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళులు
- రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలు
- నెల్లూరు, గుంటూరుల్లో రక్తదాన శిబిరాలు



నెల్లూరు అపోలో ఆస్పత్రి సెంటర్లో రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ అందించిన స్ఫూర్తితో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఉద్యమిస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆయనతో పాటు రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘనంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, సిపిఎం, సిఐటియు నాయకులు ఘన నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయస్సులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన నిజమైన దేశ భక్తుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. భారతీయులను ఉత్తేజపరిచి పోరాటం వైపు నడిపిన ఆయన యువతకు ఐకాన్ అని అన్నారు. నెల్లూరులోని 17వ డివిజన్‌లోగల అపోలో ఆస్పత్రి సెంటర్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 250 మంది యువకులు రక్తదానం చేశారు. చిత్తూరు జిల్లా తిరుపతిలోని నారాయణ డిఎస్‌సి అకాడమీలో ప్రత్యేక హోదాపై సదస్సు నిర్వహించారు. మదనపల్లిలోని సిఐటియు కార్యాలయంలో భగత్‌సింగ్ 87వ వర్ధంతి సభ జరిపారు. వాల్మీకిపురంలో జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని కొరటాల మీటింగ్ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేసింది. సేకరించిన రక్తాన్ని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి (జిజిహెచ్)కి అందజేశారు. సిపిఎం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం, నూతక్కి, నిడమర్రు, సత్తెనపల్లిలో కాగడాలు, కొవ్వొత్తులతో ప్రదర్శనలు నిర్వహించారు. విజయనగరంలోని కోట జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కర్నూలుజిల్లాలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి సభలు నిర్వహించారు. కర్నూలు రాజ్‌విహార్ సెంటర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కృష్ణా జిల్లా మొగల్రాజపురం 37వ డివిజన్‌లో భగత్‌సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. విశాఖ జిల్లాలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నాయకులు అరుణ్‌జీ పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోనూ భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్‌కు ఘన నివాళులర్పించారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మిడియం బాబూరావు పాల్గొన్నారు. సాయంత్రం కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత

నంద్యాలలో భగత్‌సింగ్ విగ్రహావిష్కరణలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నంద్యాల(కర్నూలు)

సమాజాన్ని మార్చాలని, దేశానికి స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులోనే ఉరితాడును ముద్దాడి ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ దేశ యువతకు స్ఫూర్తి ప్రదాత అని సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు కొనియాడారు. శుక్రవారం కర్నూలు జిల్లా నంద్యాల భగత్‌సింగ్ గ్రంథాలయం ఎదుట భగత్‌సింగ్ జాతీయ జనచైతన్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. జాతీయ అవార్డు గ్రహీత, అంకురం సినిమా డైరెక్టర్ ఉమామహేశ్వరారావు సుఖ్‌దేవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సామాజిక కార్యకర్త దేవి రాజుగురు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం లైబ్రరీ ట్రస్టుబోర్డు చైర్మన్ బి.శంకరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో సమాజాన్ని మార్చేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పోరాడేవారే విప్లవవీరులని, సోషలిజం, సమానత్వం కోసం, కుల విముక్తి కోసం ఆనాడు భగత్‌సింగ్ పోరాడారని గుర్తు చేశారు. అనంతరం పిఎ దేవి మాట్లాడుతూ ధనవంతులైన అంబానీ, విజయమాల్యా వంటి వారికి వేలకోట్ల రుణాలను ఎలాంటి షరతులూ లేకుండా ఇచ్చారని, అదే రైతులకు ఇచ్చే రుణాల్లో 50వేల రకాల నిబంధనలు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో యువతకు సందేశాత్మక సినిమాలు తీయడానికి అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడ యువతను, ప్రజలను పెడదారి పట్టించే సినిమాలకే ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు.



కర్నూలు జిల్లా నంద్యాలలో భగత్‌సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం పూలమాల వేస్తున్న వి.శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, దేవి

తెలుగు ప్రజలంతా ఏకమవ్వాలి

- సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, రామకృష్ణ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రాజ్యాంగ పరిరక్షణ కోసం తెలుగు ప్రజలంతా ఏకం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో కాగడాల ప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకహోదా అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం మెడలు వంచడానికి జాతీయ రహదారులను రెండు గంటల పాటు నిర్బంధిస్తేనే హస్తినలో అలజడి మొదలైందన్నారు. కేంద్రం దిగి రాకపోతే ఉద్యమ తీవ్రతను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 27న రాజ్యాంగ పరిరక్షణ దినంగా పరిగణిస్తూ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన తెలుపుతామన్నారు. 28న విద్యార్థి యూనియన్లతో జెఎసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. న్యాయవాదులు, మహిళలు ప్రత్యేక సంఘాలుగా ఏర్పాటై తెలుగు ప్రజల హక్కుల సాధన కోసం పోరాటంలో పాల్గొననున్నారని చెప్పారు. ఇప్పటికైనా చంద్రబాబు సర్కారు కళ్లు తెరవాలని, మిగిలిన పక్షాలను కలుపుకు వెళ్లేలా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ కాగడాల ప్రదర్శనకు చారిత్రాత్మక ప్రాంతమైన మచిలీపట్నంలో శ్రీకారం చుట్టామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఫిబ్రవరి 20, 2014న పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. సుజనాచౌదరి వైఖరిని తూర్పారబెట్టారు. ఇప్పటికైనా చంద్రబాబు వాస్తవాలను గ్రహించాలని, అవకాశవాద వైఖరిని విడనాడాలని సూచించారు. ప్రత్యేక హోదా సాధన కోసం జరుగుతున్న పోరాటంలో కలిసి రాని వాళ్లంతా ప్రజాద్రోహులుగా మిగిలిపోతారని ప్రత్యేక సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సరిహద్దులను దిగ్బంధనం చేయడానికి ఏమాత్రమూ వెనుకాడబోమన్నారు. కేజీ బేసిన్‌లోని ఆయిల్ నిక్షేపాలను పైపుల ద్వారా గుజరాత్‌కు తరలించుకుపోతూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న సహజ సంపదలో సగం వాటాను రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు, సిపిఐ మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, సిపిఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్‌దాదా, మున్సిపల్ విపక్ష నాయకులు షేక్ అచ్చాబా పాల్గొన్నారు.

జీపుజాతా

హోదా కోసం సిపిఎం జీపుజాతాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన విజయనగరం జిల్లాలో శుక్రవారం జీపుజాతా ప్రారంభమైంది. ఈ జాతాను విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్స్ జంక్షన్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు ప్రారంభించారు. జిల్లాలో ఈ జాతా ఈ నెల 27 వరకూ కొనసాగనుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్య నారాయణ మాట్లాడుతూ హోదా ఇవ్వకుంటే కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో చంద్రబాబు పాలనకు పతనం ఖాయమన్నారు. బిజెపి, టిడిపి గత నాలుగేళ్లూ నిజాలను కప్పిపెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. ఆ పార్టీలు ఇప్పటికీ డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీపై కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు అశోక్ గజపతిరాజు, ఈ ప్రాంత టిడిపి ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని అడగకపోవడం వారికి ఈ ప్రాంతంపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ పార్లమెంట్‌లో బిల్లు పెట్టలేదన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రత్యేకహోదా సాధనకై డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సుందరయ్య విగ్రహం నుంచి ట్రంకురోడ్డు మీదుగా విఆర్‌సి వరకు కొనసాగింది. అనంతరం జరిగిన సభలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న మాటాడుతూ.. ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్ నాయకులుఎస్‌కె మస్తాన్‌బీ, ఎం నందకిరణ్ ఎస్‌కె రషీద్‌లు మాట్లాడుతూ.. 2014 ఎన్నికల సమయంలో ఎపికి ప్రత్యేకహోదా ఇస్తామన్నా బిజెపి నేడు ఆ హామీని అమలు జరపకుండా ఎపికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇచ్చేవరకు సిపిఎం పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర అన్నారు. విశాఖ ఏజెన్సీలో సిపిఎం ఆధ్వర్యాన ప్రారంభమైన జీపుజాతా అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో సాగింది. ఈ సందర్భంగా అరకు ఆర్టీసీ కాంప్లెక్స్ నాలుగు రోడ్ల జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి, టిడిపిలు 2014 ఎన్నికల్లో వాగ్దానం చేశాయని తెలిపారు. ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించాయని విమర్శించారు. రైల్వేజోన్ తెస్తామని ప్రగల్భాలు పలికిన విశాఖ ఎంపీ హరిబాబు, ఎంఎల్‌సి మాధవ్‌లు ఇప్పుడా ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మరో వైపు మైదాన ప్రాంతంలో చేపట్టిన జీపుజాత నక్కపల్లి తదితర మండలాల్లో సాగింది.



విజయనగరం జీపు జాతాలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

ఇళ్ల కూల్చివేతను అడ్డుకున్న నాయకులు

ప్రజాశక్తి - మొగల్రాజపురం (విజయవాడ)

అక్రమ నిర్మాణాలంటూ కొన్నేళ్లుగా నివాసముంటున్న పలు ఇళ్లను కూల్చడానికి ప్రయత్నించిన అధికారులను శుక్రవారం స్థానిక నాయకులు, బాధితులు అడ్డుకున్నారు. విజయవాడ 18వ డివిజన్‌లోని శిఖామణి సెంటర్ నెహ్రూనగర్ మట్టా వారి వీధిలో ఏసు మరియమ్మ, మామిడేళ్ల మహాలక్ష్మి, తేళ్ల విజయమ్మ గత నలభై సంవత్సరాల నుండి నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. 1980 నుండి పన్నులన్నీ చెల్లిస్తున్నారు. నివాస స్థలాలు తమవంటూ కొందరు హైకోర్టును ఆశ్రయించగా బాధితులు 2013లో హైకోర్టు నుండి స్టే తీసుకొచ్చారు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులు బాధితులకు నోటీసులు పంపించారు. శుక్రవారం ప్రొక్లెయిన్‌ను తీసుకొచ్చి ఇళ్లను కూల్చడానికి అధికారులు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న స్థానిక నాయకులు బొప్పన భవకుమార్, స్థానిక కార్పొరేటర్ పాల ఝాన్సీ, కెవిపిఎస్ నాయకులు జి.నటరాజు. జి.క్రాంతికుమార్ తదితరులు అధికారులతో మాట్లాడి కొంత సమయం కావాలని కోరడంతో అధికారులు వెనక్కు తగ్గారు.

ప్రజ్ఞ
జవాబులు
1. ప్రపంచంలో 22, ఆసియాలో 8
2. జుకర్‌బర్గ్
3. ఎన్‌వి సురేంద్రబాబు
4. ఫ్రాంక్‌వాల్టర్ స్టైన్‌మేయర్
5. వ్లాదిమిర్ పుతిన్

29న కమ్యూనికేషన్ల ఉపగ్రహం జిశాట్ 6ఎ ప్రయోగం

చెన్నయ్ : అత్యంత శక్తివంతమైన కమ్యూనికేషన్ల ఉపగ్రహం జిశాట్ 6ఎను అంతరిక్షంలోకి ప్రయోగించటం ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు భారత్ సిద్ధమవుతోంది. దేశీయంగా తయారు చేసిన రాకెట్ జిఎస్ఎల్-ఎఫ్08 ద్వారా ఈ నెల 29న రోదసిలో ప్రవేశపెడుతున్న ఈ ఉపగ్రహం దాదాపు 10 ఏళ్లపాటు సేవలందిస్తుందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఒక ప్రకటనలో వివరించింది. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4.56 గంటలకు ఈ రాకెట్ శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి నింగిలోకి దూసుకుపోనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు ఇస్రో వర్గాలు వివరించాయి.

లోకాయుక్తలను ఎందుకు నియమించలేదు

న్యూఢిల్లీ : లోకాయుక్తలను ఎందుకు నియమించలేదో తెలపాలని 12 రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను శుక్రవారం సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రాష్ట్రంలో లోకాయుక్త నియామక పరిస్థితి గురించి తెలియజేయాలని ఒడిస్సా ప్రధాన కార్యదర్శిని జస్టిస్ రజన్ గోగాయ్, ఆర్ భానుమతితో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అవినీతి వ్యతిరేక చర్యలను చేపట్టే యంత్రాంగం రాష్ట్రంలో ఉందో లేదోనన్న విషయం తమకు తెలియదని కోర్టు వ్యాఖ్యానించింది.

కల్బుర్గి హత్య కేసులో ఎన్ఐఎ విచారణ అవసరం లేదు : కేంద్రం

న్యూఢిల్లీ : ఎంఎం కల్బుర్గి హత్య కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారణ అవసరం లేదని శుక్రవారం సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ నేరం ఎన్ఐఎ చట్టం ప్రకారం షెడ్యూల్ నేరం కింద లేదని తెలిపింది. ఈ కేసుకు సంబంధించి గోవా, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాల నుండి నాలుగువారాల్లోగా అవిడఫిట్‌లను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

సంబరం

లాభదాయక పదవుల్లో ఉన్నారనే పేరుతో 20 మంది ఎఎపి ఎంఎల్ఎలను ఎన్నికల కమీషన్ అనర్హులుగా ప్రకటించటాన్ని హైకోర్టు రద్దుచేయటంతో సంబరాలు చేసుకుంటున్న ఎఎపి కార్యకర్తలు



ఆప్ ఎమ్మెల్యేలకు ఊరట

'అనర్హత'ను సస్పెండ్ చేసిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : లాభదాయక పదవుల్లో కొనసాగుతున్నారంటూ ఆమ్‌ద్మీ పార్టీకి చెందిన శాసనసభ్యులపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన అనర్హత ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నాడు సస్పెండ్ చేసింది. ఈ ఆదేశాలను పునఃసమీక్షించాలని ఉన్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌కు సూచించింది. ఎన్నికల కమిషన్ సిఫా ర్సు మేరకు ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆప్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, చంద్రశేఖర్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అనర్హత విషయంలో తమకు ఎన్నికల కమిషన్ నుండి ఎటువంటి సమాచారమూ లేదని, తాము మీడి యా ద్వారా మాత్రమే ఈ విషయాన్ని తెలుసుకున్నామని ఆప్ ఎమ్మెల్యేలు తమ పిటిష న్‌లో వివరించారు. ఇది సహజ న్యాయానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.

భగత్ సింగ్‌కు పార్లమెంట్ నివాళి

లోక్‌సభలో నాలుగేళ్లలో తొలిసారి నివాళి

లెఫ్ట్ డిమాండ్‌తో పార్లమెంట్‌లో భగత్ సింగ్ విగ్రహం




ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత స్వాతంత్రం కోసం యుక్త వయస్సులోనే ఉరి కంభమెక్కిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు లోక్‌సభ నివాళులర్పించింది. సభలో సిపిఎం సభ్యులు పట్టుపట్టడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ అందుకు అంగీకరించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లోక్‌సభలో త్యాగమూర్తులకు నివాళులర్పించడం ఇదే తొలిసారి. సిపిఎం ఎంపి ఎంబి రాజేష్, ఎం.డి సలీం గత నాలుగేళ్లుగా సభలో భగత్ సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్‌లకు నివాళులర్పించాలని, యుక్త వయస్సులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన యువ కిశోరాలకు నివాళులర్పించడం మన కనీస కర్తవ్యమని పలుమార్లు వత్తిడి తెస్తూనే వచ్చారు. కానీ స్పీకర్ సుమిత్రా మహాజన్, కేంద్ర ప్రభుత్వం అందుకు సమ్మతించేవి కాదు. అంతేకాదు కనీసం ఆ దిశగా ఆలోచన కూడా చేసేవారు కాదు. అయితే ఎట్టకేలకు ఈసారి మాత్రం మహనీయులకు నివాళులర్పిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శుక్రవారం లోక్‌సభలో "మార్చి 23న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి" పురస్కరించుకొని ఆ త్యాగ మూర్తులను స్మరించుకున్నారు. సభ్యులంతా తమ స్థానాల్లో నిల్చుని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. మరోవైపు రాజ్యసభలో వెంకయ్యనాయుడు నివాళులర్పిస్తూ స్వాతంత్ర యోధులను స్మరించుకున్నారు. రాజ్యసభలో కూడా సభ్యులంతా తమ స్థానాల్లో నిల్చుని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు పార్లమెంట్ ఆవరణలో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద సిపిఎం ఎంపిలు ఎం.డి సలీం, ఎం.బి రాజేష్, కెకె రాగేష్, జితేంద్ర చౌదరి, ఎండి బద్రుద్దోజాఖాన్ తదితరులు నివాళులర్పించారు.

పార్లమెంట్‌లో భగత్ సింగ్ విగ్రహం

వామపక్షాల డిమాండ్‌తోనే పార్లమెంటులో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికై వామపక్షాలు సభలో ఎప్పటి నుండో పోరాడుతున్నా, సోమ్‌నాథ్ చటర్జీ స్పీకర్‌గా వున్న సమయంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయడం విశేషం.

సోనియాకు అస్వస్థత



సిమ్లా : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సిమ్లాలో అస్వస్థతకు గురయ్యారు. కుమార్తె ప్రియాంక గాంధీతో వచ్చిన ఆమె అక్కడ ఒక హోటల్‌లో ఉన్నారు. గురువారం రాత్రి అస్వస్తతకు గురికావడంతో ప్రియాంకతో కలిసి ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. చండీఘర్‌లోని స్థానిక ఇందిరాగాంధీ మెడికల్ కాలేజ్ సూపరిటెండెంట్ డా. రమేష్ చంద్ర మాట్లాడుతూ ఆమె అస్వస్థతకు గురయ్యారని తెలియగానే అంబులెన్స్ ఏర్పాట్లు చేశామని, అయినప్పటికీ ఆమె కారులోనే చండీఘర్‌కు చేరుకున్నారని తెలిపారు. అక్కడి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారన్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

గుడిసె కాలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి

లక్నో : ఉత్తరప్రదేశ్ పువయాన్ పట్టణంలోని ఓ గుడిసె మంటల్లో కాలిపోయిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. తాల్ గ్రామంలోని ఆ ఇంటిలో తల్లి, చిన్నారులకు వంట సిద్ధం చేస్తుండగా స్టౌవ్ నుండి మంటలు ఎగసి, గుడిసెకు అంటుకున్నాయని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్‌డిఎం) మహ్మద్ మోయిన్ ఉల్ ఇస్లాం తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు, మరొక వ్యక్తి మంటల నుండి రక్షించే క్రమంలో వారికి తీవ్రగాయాలయ్యాయని, వారిని ఆసుపత్రికి తరలించామని ఎస్‌డిఎం తెలిపారు.

అస్సాంలో ఏప్రిల్ 2 నుంచి ఎన్‌ఆర్‌సి తనిఖీలు

గువహతి : అస్సాంలోని 29 లక్షల మంది వివాహిత మహిళలు.. వారిలో అత్యధికంగా వలస ముస్లింలకు సంబంధించిన పౌరసత్వ పత్రాల తనిఖీ కార్యక్రమం ఏప్రిల్ 2న ప్రారంభం కానున్నది. సుప్రీం కోర్టు పర్యవేక్ష ణతో 1951 నాటి నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సి)ని నవీకరించ డంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎన్‌ఆర్‌సి నవీకరణలో భాగంగా తొలిసారి తనిఖీలు చేపట్టి రూపొందించిన 1.39 కోట్ల మంది జాబితాలో వారికి చోటు లభించలేదు. ఈ జాబితాను డిసెంబరు31 అర్థ రాత్రి ప్రచురించారు.

శారదా చిట్‌ఫండ్ స్కామ్ నిందితుడికి జ్యుడిషియల్ కస్టడీ

గువహతి : శారదా చిట్‌ఫండ్ స్కామ్ ప్రధాన నిందితుడు సుదీప్త సేన్, సహ నిందితుడు దేబ్జనీ ముఖర్జీకి ప్రత్యేక కోర్టు శుక్రవారం 14 రోజులు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. కోల్‌కతా జైలు నుంచి గువహతికి వారిని తీసుకువచ్చి విచారణ జరిపిన తరువాత కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. 2014లో వీరిపై కేసు నమోదయ్యింది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిందితులిద్దరిని కోర్టులో ప్రవేశపెట్టింది. సేన్‌పై ఇటువంటివే మరికొన్ని ఇతర కేసులు కూడా ఉన్నాయి. వీటికి సంబంధించి 2013లో కాశ్మీర్‌లోని సోన్‌మార్గ్‌లో సేన్‌ను అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్, ఒడిషాతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా ఆయనపై కేసులు నమోదయ్యాయి.

మృతి చెందిన వారికంటే ఆత్మహత్యకు పాల్పడిన వారే ఎక్కువ

సైనిక బలగాలపై హోం శాఖ నివేదిక

న్యూఢిల్లీ : గడిచిన ఆరేళ్ళ కాలంలో విధుల్లో ఉండి మృతి చెందిన జవాన్ల కన్నా, ఆత్మహత్యలకు పాల్పడిన జవాన్ల సంఖ్యే అధికంగా ఉన్నదని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మురళీ మనోహర్ జోషి నేతృత్వంలోని అంచనాల కమిటీకి సమర్పించిన నివేదికలో పేర్కొంది. గడిచిన ఆరేళ్ళలో సెంట్రలర్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌కు చెందిన 700 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఏడాదికి 9 వేల మంది స్వచ్ఛంద పదవీ విరమణ చేశారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2012 నుంచి 189 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు ఆత్మహత్యకు పాల్పడితే అదే సమయంలో 175 మంది విధుల నిర్వహణలో మరణించారని చెప్పారు. సరిహద్దు భద్రతా బలగాలను పరిశీలిస్తే 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 529 మంది ఆత్మహత్య చేసుకోగా, 491 మంది విధి నిర్వహణలో మృతి చెందారు. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూర్టీ ఫోర్స్, సహస్ర సీమా బల్ తదితర విభాగాలలో కూడా ఆత్మ హత్యల రేట్లు అధికంగానే ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. స్థిరత్వం కొరవడటం, ఒంటరితనం, గృహ కలహాలు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు పేర్కొన్నారు.


రాజ్యసభ ఎన్నికల ఫలితాలు

న్యూఢిల్లీ : రాజ్యసభలోని 25 స్థానాలకు ఈరోజు జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలు 13 స్థానాలు, బిజెపి 12 స్థానాలు గెలుచుకున్నాయి. మొత్తం 16 రాష్ట్రాలలోని 58 రాజ్యసభ స్థానాలకు శుక్రవారం ఎన్నికలు జరగాల్సి ఉండగా, పది రాష్ట్రాలలోని 33 స్థానాలు ఏకగ్రీవం కావటంతో మిగతా ఆరు రాష్ట్రాలలో ఈ రోజు ఎన్నికలు జరిగాయి. కర్నాటకలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగగా కాంగ్రెస్ 3, బిజెపి 1 స్థానం గెలుచుకున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 5 స్థానాలకు టిఎంసి 4, కాంగ్రెస్ 1 గెలుచుకున్నాయి. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్కో స్థానం ఉండగా వాటిని బిజెపి గెలుచుకుంది. యుపిలోని 10 స్థానాలలో 9 బిజెపి, ఎస్‌పి 1 స్థానం గెలుచుకున్నాయి. ఎస్‌పి మద్దత్తుతో పోటీ చేసిన బిఎస్‌పి అభ్యర్థి ఓటమి చెందాడు. తెలంగాణాలోని మూడు స్థానాలను టిఆర్‌ఎస్ గెలుచుకుంది. కేరళలో ఎన్నికలు జరిగిన ఏకైక స్థానంలో ఎల్‌డిఎఫ్ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించాడు. రాజ్యసభ ఎన్నికలకు ఓటింగ్ శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు జరిగింది. ఆ తరువాత 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.

అవినీతి కేసులో కార్తీ చిదంబరానికి బెయిల్

న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా అవినీతి కేసులో ఎట్టకేలకు కార్తీ చిదంబ రానికి శుక్రవారం బెయిల్ లభించింది. ఢిల్లీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. కార్తి చిదంబరాన్ని ఫిబ్రవరి 28న సిబిఐ అరెస్టు చేసిన సంగతి తెలి సిందే. ఈ కేసులో కోర్టు ఆయనకు12 రోజులు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. జ్యుడిషియల్ కస్టడీ శనివారంతో ముగు స్తున్న నేపథ్యంలో ఢిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇందుకుగాను రూ.10 లక్షలు పూచీ కత్తు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాక దేశాన్ని వదిలి వెళ్ళడానికి ముందు సిబిఐ అనుమతి తీసుకోవడంతో పాటు పలు షరతులు విధిస్తూ, వాటి ప్రాతిపదికగా న్యాయమూర్తి ఎస్‌పి గార్గ్ కార్తీ చిదంబరానికి బెయిల్ మంజూరు చేశారు. దీనికి కార్తీ చిదంబరం తరుపు న్యాయవాదులు స్పందిస్తూ ఆయన పాస్‌పోర్టునుఇప్పటికే అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్తీ చిదంబరం ఈ కేసులో ఇప్పటికే సాక్ష్యాన్ని ధ్వంసం చేశారని సిబిఐ పేర్కొంది. ఆయనకు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించింది.

బిజెపి అబద్ధాల ఫ్యాక్టరీ మళ్ళీ మొదలైంది : రాహుల్



న్యూఢిల్లీ : బిజెపి అబద్ధాల ఫ్యాక్టరీ మళ్ళీ పనిచేయడం ప్రారంభించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. గతంలో కాంగ్రెస్‌కు ద్రోహం చేసేందుకు కేంబ్రిడ్జ్ అనాలిటికాకు చెల్లింపులు జరిగాయన్న వార్తలు వెలువడుతున్న తరుణంలో, కాంగ్రెస్ కేంబ్రిడ్జితో కలిసి పనిచేసిందన్న అవాస్తవాలను ప్రచారం చేసేందుకు బిజెపి అబద్ధాల ఫ్యాక్టరీ తిరిగిపనిచేయడం ప్రారంభించిందని రాహుల్ ట్వీట్ చేశారు. ఇందుకోసం బిజెపి ఒక కేబినెట్ మంత్రిని నియమించి అవాస్తవాలను ప్రచారం చేయిస్తోందన్నారు. దీంతో అసలైన వాస్తవం కనుమరుగైందని రాహుల్ ట్వీట్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంపై సమీక్షించాలి

కాగా ఎస్సీ ఎస్టీలపై (అత్యాచారాల నిరోధక) చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని డిమాండ్ చేస్తూ రాహుల్ నేతృత్వంలో పలువురు ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేశారు. చట్టంలోని కఠినమైన నిబంధనలు నిర్వీర్యం చేసేలా మంగళవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు ఎంపీలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై ఈఅంశాన్ని ముందుకు తీసుకెళ్లే వ్యూహంపై చర్చించారు. ఇదే సమయంలో పార్లమెంట్ లోపల కూడా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

జెఎన్‌యు లాంగ్‌మార్చ్

పార్లమెంట్ వరకు చారిత్రాత్మక ర్యాలీ

విద్యార్థులు, ప్రొఫెసర్లపై ఢిల్లీ పోలీసుల దాడి

లైంగిక వేధింపుల ప్రొఫెసర్ అతుల్ జోహ్రీని అరెస్టు చేయాలి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న బృందాకరత్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్ర రైతాంగ లాంగ్ మార్చ్ నుంచి ఆదర్శం పొందిన జవరహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ(జెఎన్‌యు) విద్యార్థులు, ప్రొఫెసర్లు చారిత్రాత్మక లాంగ్ మార్చ్‌కు శ్రీకారం చుట్టారు. శుక్రవారం నాడిక్కడ "లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రొఫెసర్ అతుల్ జోహ్రీని అరెస్టు చేయాలి, ఢిల్లీ పోలీసులు, జెఎన్‌యు పరిపాలన విభాగం జోహ్రీకి మద్దతుగా ఉండడాన్ని వ్యతిరేకిం చాలి. సామాజిక న్యాయం అందించాలి, లింగ సమానత్వం కావాలి, విద్యా స్వేచ్ఛ కల్పించాలి, లైంగిక వేధింపులు లేకుండా చూడాలి, అందరికి అందుబాటు సమానమైన విద్యా కావాలి, స్వయం ప్రతిపత్తి పేరుతో ప్రభుత్వ విద్యను నాశనం చేసే ప్రక్రియ రద్దు చేయాలి. విద్యా ప్రైవేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకించాలి" వంటి డిమాండ్లతో జెఎన్‌యు విద్యార్థులు, ప్రొఫెసర్లు జెఎన్‌యు నుంచి పార్లమెంట్ వరకు లాంగ్ మార్చ్ నిర్వహించారు. జెఎన్‌యు నార్త్ గేట్ వద్ద వేలాది మందితో ప్రారంభమైన లాంగ్ మార్చ్ శాంతి యుతంగా వివిధ ప్రధాన ప్రాంతాల మీదుగా కాలిబాటన విద్యార్థులు, ప్రొఫెసర్ల నినాదాల చేసుకుంటూ ఐఎన్ఎ మార్కెట్ ప్రాంతంలో సంజయ్ పార్క్ వద్దకు చేరుకున్నారు. ఢిల్లీ పోలీసులు అక్కడ రోడ్డును బ్లాక్ చేసి లాంగ్ మార్చ్‌ను ముందుగు సాగనివ్వలేదు. దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రతిఘటించారు. పోలీసులు ఏకంగా వాటర్ కెనాన్స్ ఉపయోగించి విద్యార్థులను, ప్రొఫెసర్లను చెల్లా చెదురు చేశారు. అంతటితో ఆగకుండా విద్యార్థులు, ప్రొఫెసర్లపై మోడీ సర్కార్ పోలీసులు లాఠీచార్జ్‌కు పాల్పడ్డారు. విద్యార్థినీలని కూడా చూడకుండా లాఠీలను ఝులిపించారు. చదువుల చెప్పే గురువులపై పోలీసులు తమ ప్రతాపం చూపించారు. పోలీసుల దాడిలో పలువురు విద్యార్థులు, ప్రొఫెసర్లు తీవ్రంగా గాయపడ్డారు. 23 మంది విద్యార్థులను అరెస్టు చేసి స్థానిక లైసెన్సింగ్ కాలనీ డిఫెన్స్ యూనిట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎనిమిది మంది విద్యార్థినీలు కూడా ఉన్నారు. అరెస్టు చేసిన తరువాత కూడా పోలీస్ స్టేషన్‌లో పెట్టి చితకబాదారు. ఎక్కడపడితే అక్కడ కొట్టారు. విద్యార్థినీల బట్టచించి కర్కశానికి ఒడిగట్టారు. ఈ 23 మంది తీవ్రంగా గాయపడటంతో వైద్యం అందిస్తోన్నారు. విద్యార్థులు అరెస్టు విషయం తెలుసుకున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ, ఎంపి సోం ప్రసాద్, కేంద్ర కమిటీ సభ్యుడు విజూ కృష్ణన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విద్యార్థులకు అండగా నిలిచారు. పోలీసులు తీరుపై మండిపడ్డారు. ఇలాగేనా విద్యార్థుల పట్ల ఇలాగే వ్యవహరించేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని వేలాది మంది విద్యార్థులు ఐఎన్ఎ మార్కెట్ వద్ద రోడ్డుపైనే ఆందోళనకు దిగారు. ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆందోళన సాగించారు. విద్యార్థుల ఆందోళన వద్ద చేరుకున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, సిపిఎం ఎంపిలు ఎండి.సలీం, ఐద్వా నేత మరియం దావలే, కాంగ్రెస్ ఎంపి సుస్మిత దేవ్, మాజీ ఎంపి అశోక్ తన్వీర్ సంఘీభావాన్ని ప్రకటించారు. శాంతియుతంగా నిర్వహించిన లాంగ్ మార్చ్‌పై చేసిన దాడిని సిపిఎం తీవ్రంగా ఖండిచింది. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆదర్శంతో ఈ మార్చ్ చేపట్టామని విద్యార్థి సంఘ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా బృందా కరత్ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రొఫెసర్ అతుల్ జోహ్రీకి బెయిల్ ఇచ్చి న్యాయాన్ని హత్య చేశారని విమర్శించారు. ఎనిమిది మంది విద్యార్థినీలు ఆయనపై ఫిర్యాదు చేయగా, విద్యార్థులు, ప్రొఫెసర్ల ఆందోళనతో నాలుగు రోజుల తరువాత ఆయనను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వెంటనే 80 నిమిషాలకే బెయిల్ మంజూరు చేశారు. కానీ జెఎన్‌యు ఎస్‌యు అధ్యక్షుడుగా కన్నయ్య కుమార్ ఉన్నప్పుడు జాతి వ్యతిరేక నినాదాలు ఇచ్చాడని అరెస్టు చేసి, రెండు నెలలు అయితే కాని బెయిల్ ఇవ్వలేదని అన్నారు. విద్యా రంగం పట్ల మోడీ సర్కార్ దారుణంగా ఉందని, ప్రైవేటీకరణకు, కాషాయ కరణకు తలుపులు బార్ల తీసి ఉంచారని విమర్శించారు. జెఎన్ యు ఎస్‌యు ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల శ్రీకృష్ణ మాట్లాడుతూ శాంతియుతంగా చేస్తోన్న లాంగ్‌మార్చ్‌పై మోడీ సర్కార్ పోలీసులు దాడి చేశారని, మోడీ కాలం చెల్లిందని అన్నారు. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తోన్నామని తెలిపారు.



విద్యార్థులపై పోలీసు జులుం

కెటలన్ నూతన అధ్యక్షుని ఎన్నికలో ప్రతిష్టంభన

నేడు రెండో దఫా ఓటింగ్

బార్సిలోనా : కెటలన్ వేర్పాటువాద పార్టీలు కొత్త అధ్యక్షుడిని గురువారం ఎన్నుకోలేకపోయాయి. విశ్వాస ఓటులో ప్రతిపాదిత అభ్యర్థికి మద్దతివ్వడానికి రాడికల్ వర్గం తిరస్కరించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కెటలన్ మాజీ ప్రభుత్వ ప్రతినిధి జోర్డి తురుల్‌కి అనుకూలంగా 64ఓట్లు రాగా, వ్యతిరేకంగా 65ఓట్లు వచ్చాయి. దీంతో కెటలన్ ప్రాంతంలో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. వామపక్ష సియుపి పార్టీ నుండి నలుగురు ఓటింగ్‌లో పాల్గొనలేదు.



చర్చలు
యూరోపియన్ యూనియన్ నాయకుల సమావేశం బ్రస్సెల్స్‌లోని ఇయు కార్యాలయంలో జరుగుతుండగా సంప్రదించుకుంటున్న ఇయు అధ్యక్షుడు జీన్‌క్లాడ్ జంకర్, జర్మన్ ఛాన్సలర్ ఎంజెలా మెర్కెల్

అవినీతి ఆరోపణల కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడి అరెస్టుకు ఆదేశాలు



సియోల్ : అవినీతి ఆరోపణల కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు లీ ముంగ్-బక్‌ను అరెస్టు చేయాలంటూ శుక్రవారం పోలీసు అధికారులను దక్షిణ కొరియా కోర్టు ఆదేశించింది. ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, వాటికి ఆధారాలు కూడా ఉన్నాయంటూ కోర్టు ఈ సందర్భంగా తెలిపింది. తాను అమాయకుడినని చెప్పుకుంటూనే సాక్ష్యాలు మాయం చేసే చర్యలకు లీముంగ్ దిగారని, సాక్షులను బెదిరించారని కూడా కోర్టు తెలిపింది. దీనిపై లీముంగ్ సోషల్ మీడియాలో స్పందించారు. తాను 2008 నుంచి 2013 వరకు దక్షిణ కొరియాకు అధ్యక్షుడిగా పనిచేసినంతకాలం ప్రజలకు మంచి సేవలు అందించేందుకే కృషిచేశానని అన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు ఖండించారు. మోసం, అవినీతి, పన్ను ఎగవేత, బోగస్ చెల్లింపులు వంటి ఆరోపణలు లీముంగ్‌పై నమోదు అయ్యాయి. సోమవారం ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు.

వ్యయ బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం

వాషింగ్టన్ : ఫెడరల్ వ్యయ బిల్లును అమెరికా సెనెట్ శుక్రవారం రాత్రి హడావుడిగా ఆమోదించింది. కొత్త సంవత్సరంలో మూడోసారి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించే పరిస్థితులను, అడ్డంకులను అధిగమించి 1.3 ట్రిలియన్ల డాలర్ల బిల్లుకు ఆమోదముద్ర వేసింది. శుక్రవారం అర్ధరాత్రికి ఫెడరల్ నిధులకు గడువు ముగియనుంది. ఈలోగా ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగడానికి అవసరమైన నిధులు సమకూర్చే వ్యయ బిల్లును ఆమోదించేలా చేయడానికి చాలా శ్రమ పడాల్సి వచ్చింది. మరికొద్ది గంటల్లో గడువు ముగియనుండగా, 65-32 ఓట్ల తేడాతో బిల్లు ఆమోదం పొందింది. ఇక ఇప్పుడు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం కోసం వైట్‌హౌస్‌కు వెళ్ళాల్సి వుంది.

మెక్సికోలో మరో పాత్రికేయుడి హత్య

మెక్సికో : మెక్సికోలో ఈ ఏడాది మరో పాత్రికేయుడు హత్యకు గురయ్యాడు. ఈ ఏడాది మూడు నెలల కాలంలో జరిగిన పాత్రికేయుల హత్యల్లో ఇది మూడోవది. తాజాగా హత్యకు గురైన పాత్రికేయుడు లెబాల్డో వార్కెజ్. ఆయనకు గత కొంతకాలంగా హత్యా బెదిరింపులు వస్తున్నాయని, ఆయన ప్రభుత్వం నుండి భద్రతను కోరారని అధికార వర్గాలు చెబుతున్నాయి. వార్కెజ్ తన ఇంటి నుండి బయటకు వస్తున్న సమయంలో ఒక సాయుధుడు కాల్పులు జరిపినట్లు అటెన్షన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అనే సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. లా ఒపీనియన్, డి పోజారికా, లా వాన్‌గార్డియా డైరీస్ అనే పత్రికలకు విలేకరిగా పనిచేసిన ఆయన లింకింగ్ రీజినల్ మీడియా పేరుతో సొంత మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. పెనా నీటో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత మెక్సికోలో మొత్తం 42 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు.

సంస్కరణలు నిరసిస్తూ ఫ్రాన్స్‌లో ప్రదర్శనలు



కొన్ని చోట్ల పోలీసులతో ఘర్షణలు

పారిస్ : ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ సంస్కరణలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా పలు నగరాల్లో వేలాదిమంది నర్సులు, టీచర్లు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల నుండి రైల్ కార్మికుల వరకు అందరూ విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనడంతో రైళ్ళు, విమానాల సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. కొన్ని నగరాల్లో పోలీసులతో ఆందోళనాకారులు ఘర్షణ పడ్డారు. మొత్తంగా 180 నగరాల్లో ప్రదర్శనలు జరిగాయి. వీటిల్లో చాలా వరకు శాంతియుతంగానే సాగాయి. కొన్ని చోట్లే గొడవలు తలెత్తాయి. పారిస్ నగరంలో, పశ్చిమ ప్రాంత నాంటెస్ నగరంలో పోలీసులకు, యువ ఆందోళనకారులకు మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. నాంటెస్‌లో భద్రతా బలగాలు బాష్పవాయు గోళాలు, నీటి ఫిరంగులను ప్రయోగించారు. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, రైల్ కార్మికులు, పెన్షనర్లు అందరూ కలిసి మొదటిసారిగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆర్థిక సంస్కరణల పట్ల నిరసన ప్రకటించారు. గత మేలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి మాక్రాన్ వీటిని ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. రిటైర్‌మెంట్ ప్రయోజనాల్లో కోత విధించాలని, నిరుద్యోగ బీమాను ప్రక్షాళన చేయాలని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ రైల్ కంపెనీ ఎస్ఎన్‌సిఎఫ్‌ను పునర్వ్యవస్థీకరించాలని మాక్రాన్ భావిస్తున్నారు. కేవలం సంపన్నులకే సాయపడుతున్న ఈ సంస్కరణలను ప్రభుత్వం అమలు చేయాలనుకోవడాన్ని నిరసిస్తున్నామని 65ఏళ్ళ పెన్షనర్ ఫ్రాంకోయిస్ రాచ్ వ్యాఖ్యానించారు. పెన్షన్లపై అధిక పన్నును తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. దాదాపు 3,23,000 మంది ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు విధులు బహిష్కరించి ప్రదర్శనలో పాల్గొన్నారని హోం మంత్రిత్వ శాఖ తెలియచేసింది. కాగా ఈ సంఖ్య ఐదు లక్షల వరకు వుందని కార్మిక సంఘాలు తెలిపాయి.

క్యూబాలో పర్యటించనున్న వియత్నాం కమ్యూనిస్టు నేత

హనోయ్ : వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్య దర్శి ఎన్‌గుయెన్‌ఫు ట్రాంగ్ ఈ నెల 28 నుండి 30 వరకూ క్యూబాలో పర్యటించనున్నట్లు ఒక అధికార ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు వియత్నాం, క్యూబా రాజ ధానుల్లో ఒకేసారి ప్రకటన విడుదల కావటం విశేషం. క్యూ బా అధ్యక్షుడు, క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన రావుల్ కాస్ట్రో ఆహ్వానం మేరకు ఆయన క్యూబాలో పర్యటించనున్నారు. ఈ రెండు దేశాల మధ్య ప్రత్యేకమైన స్నేహ, సహకార సంబంధాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. వియత్నాం ఆవిర్భవించిన తరువాత 1960 డిసెంబర్ 2న ఆ దేశంతో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకున్న తొలి లాటిన్ అమెరికా దేశం క్యూబా. అమెరికా వియత్నాం యుద్ధ సమయంలో అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రో వియత్నాంలో పర్యటించారు. 'వియత్నాం కోసం తాము రక్తం చిందించేందుకు సిద్ధంగా వున్నామని అప్పట్లో ఆయన చేసిన ప్రకటన ఉభయ దేశాల మధ్య మైత్రిని మరింత బలోపేతం చేసింది.

వియత్నాంలో భారీ అగ్నిప్రమాదం

13 మంది మృతి, 27 మందికి గాయలు

హనోయ్ : వియత్నాంలోని హెూ చి మిన్ నగరంలో శుక్రవారం తెల్లవారు జామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక నివాస సముదాయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం తో 13మంది మృతి చెందగా, మరో 27 మంది తీవ్రంగా గాయ పడినట్లు పోలీసులు తెలిపారు. నివాస సముదాయంలో మూడు బిల్డింగ్‌లుండగా, వాటిలో 700ల అపార్టుమెంట్లు ఉన్నాయని, వీటిని 6 సంవత్సరాల క్రితమే నిర్మించారని అధికారులు తెలిపారు. అయితే మంటల్లో ఎంతమంది చిక్కుకున్నారన్న విషయం పై స్పష్టత లేదని, అలాగే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఎక్కువ మంది గందర గోళంలో భవనంపై నుంచి దూకడం వల్ల చనిపోయారని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదస్థలంలో 200 మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వియత్నాంలో 2002 సంవత్సరంలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే.

అమెరికాలో వరుస ఉద్వాసనలు

ట్రంప్ సర్కారుకు స్థిరత్వ లేమి

వాషింగ్టన్ : ప్రపంచ దేశాలపై కర్రపెత్తనం చేసేందుకు ఉవ్విళ్లూరుతున్న అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం ఇప్పుడు అస్థిరతలోకి దిగజారుతోందా? అంటే అవుననే జవాబు చెబుతున్నాయి గత ఏడాది కాలంలో ట్రంప్ సర్కారు చేపట్టిన వరుస ఉద్వాసనలు. తాజాగా జాతీయ భద్రతా సలహాదారు మైక్ ఫ్లిన్ స్థానంలో నియమించిన లెఫ్టినెంట్ జనరల్ హెచ్‌ఆర్ మెక్‌మాస్టర్‌ను తొలగించి ఆయన స్థానంలో ఐరాసలో మాజీ రాయబారి జాన్ బోల్టన్‌ను నియమించటంతో ఈ ఉద్వాసనల క్రమం పరాకాష్టకు చేరింది. ఈ ఉద్వాసనలను ప్రకటించేందుకు అధ్యక్షుడు ట్రంప్ తనకు ఎంతో ప్రీతిపాత్రమైన ట్విట్టర్‌ను వేదికగా ఉపయోగించడం విశేషం. తాజాగా మెక్‌మాస్టర్ తొలగింపుతో ప్రారంభిస్తే గత ఏడాది కాలంలో జరిగిన ఉద్వాసనల క్రమం ఇది.. జాతీయ భద్రతా సలహాదారుగా నియమించబడిన మెక్‌మాస్టర్ ఎంపికను అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు కూడా ఆమోదించినప్పటికీ ట్రంప్ మాత్రం ఆయన్ను తొలగించారు. మాజీ విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్సన్ కూడా ట్విట్టర్ ద్వారానే 'పింక్ స్లిప్' (తొలగింపు ఆదేశం) అందుకున్నారు. సిఐఎ మాజీ డైరెక్టర్ మైక్ పాంపియోను కొత్త విదేశాంగ మంత్రిగా ప్రకటించారు. దిగుమతి టారిఫ్‌లను పెంచుతూ ఇతరదేశాలతో వాణిజ్య పోరుకు తెరతీయాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించటం గారీ కోన్‌ను కూడా తొలగించారు. వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్‌గా వున్న హోప్ హిక్స్ ట్రంప్ తరపున 'పచ్చి అబద్ధాలు' చెప్పినట్లు హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీ నిర్ధారించటంతో ఆమె తన పదవిని కోల్పోయారు. టంప్‌తో కలిసి ఏడాది పాటు పనిచేయటానికి పావెల్ అంగీకరించారని, అయితే అంతలోనే ఆమెకు ఉద్వాసన పలికారు. ఆరోగ్య, మానవ వనరుల మంత్రిగా నియమితులైన ప్రైస్ అధికార పర్యటనల కోసం ప్రైవేట్ జెట్‌లను వినియోగించిన వివాదంతో పదవికి రాజీనామా చేశారు.

ఆఫ్ఘనిస్తాన్ విషయంలో ట్రంప్ ప్రకటించిన వ్యూహంతో విభేదించిన మరో వ్యూహకర్త సెబాస్టియన్ గోర్కా తన పదవికి రాజీనామా చేశారు. ట్రంప్ విజయ సారథుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన బ్యానన్ ట్రంప్ విధానాలపై విమర్శలు గుప్పించటంతో పదవిని కోల్పోయారు. వైట్‌హౌస్‌లో కమ్యూనికేషన్స్ డైరెక్టర్ హోదాలో నియమితులైన ఈ వాల్‌స్ట్రీట్ ఫైనాన్షియర్ కేవలం వారం రోజుల్లోపే పదవిని కోల్పోయారు. వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వ్యవహరించిన రీన్స్ ప్రీబస్‌ను కూడా ట్రంప్ తన యధారీతిలో ట్విట్టర్ ద్వారానే ఉద్వాసన పలికారు. వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా స్కారాముక్కిని ట్రంప్ పరిచయం చేసిన కొద్ది గంటల్లోనే వైట్‌హౌస్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న స్పైసర్ తన పదవికి రాజీనామా చేశారు.గతంలో ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా వ్యవహరించిన కామీకి ఉద్వాసన పలికిన ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్న కమిటీలో ప్రత్యేక సలహాదారుగా వున్న రాబర్ట్ ముల్లర్‌ను నియమించారు. అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లోనే ట్రంప్ తొలి అస్త్రానికి బలయిన వ్యక్తి అప్పటి జాతీయ భద్రతా సలహాదారు మైక్ పెన్స్. రష్యన్ దౌత్యవేత్తలతో ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ జరిపిన భేటీలపై ఆయన వెల్లడించిన సమాచారం అధ్యక్షుడ్ని తప్పుదోవ పట్టించటంతో ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది.

మొదటి పేజీ తరువాయి

అతి విశ్వాసం!

స్పీకర్ "ఓం శాంతి" అని అన్నారు. అప్పటికే వెల్‌లో ఉన్న టిఆర్ఎస్, అన్నాడిఎంకె సభ్యులు మౌనం ముగియగానే నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ "శాంతి తర్వాత అశాంతి" అని చమత్కరించారు. ఆ తరువాత సభను వాయిదా వేశారు. తిరిగి 12 గంటలకు సభ ప్రారంభమైన తరువాత కూడా టిఆర్ఎస్, అన్నాడిఎంకె సభ్యుల ఆందోళన కొనసాగింది. వీరి నినాదాల మధ్యలోనే అవిశ్వాస నోటీస్‌ను చదివిన స్పీకర్ అవిశ్వాసానికి అనుకూలంగా ఉన్నవారంతా ఒక పక్కకు వస్తే లెక్కపెట్టడానికి వీలవుతుందని, అయితే సభలో అటువంటి పరిస్థితి లేదంటూ మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, దీనికి భిన్నంగా సభ్యులను లెక్కించాలని స్పీకర్ నిర్ణయించి ఉంటే ప్రతిపాదన దశలోనే అవిశ్వాసం వీగిపోయిఉండేది. ఆ సమయంలో కనీసం ఉండాల్సిన సభ్యుల సంఖ్య కాగా, అవిశ్వాసానికి అనుకూలంగా ఉన్న అన్ని పార్టీల సభ్యులు కలిసి 36 మంది మాత్రమే ఉన్నారు. ఇలా గైర్హాజరైన వారిలో కొందరు టిడిపి సభ్యులు కూడా ఉండటం చర్చనీయాంశంగా మారింది. అవిశ్వాసంపై వారికున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్న వ్యాఖ్యలు వినిపించాయి, మరోవైపు రాజ్యసభలోనూ ఇదే తంతు జరిగింది. ప్రతిపక్షాల ఆందోళన మధ్య సభను సోమవారానికి వాయిదా వేశారు.

స్పీకర్‌తో భేటీ కానున్న కాంగ్రెస్ సభ్యులు

అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చిన కాంగ్రెస్ సభ్యులు మంగళశారం సభ ప్రారంభానికి ముందు స్పీకర్‌తో భేటీ కావాలిని నిర్ణయించారు. సభ ఆర్డర్‌లో ఉంచి అవిశ్వాస తీర్మానాలపై చర్చ, పూర్తి స్థాయిలో నిర్ణయం జరిగే విధంగా, సభ సజావుగా సాగేలా చూడాలని స్పీకర్‌ను కోరనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.మరో వైపు వైసిపి, టిడిపిలు కూడా మరోసారి తమ అవిశ్వాస తీర్మానాలను ఇచ్చాయి.

ధర్నాలతో దద్దరిల్లిన పార్లమెంట్ ఆవరణ

పార్లమెంట్ ధర్నాలతో దద్దరిల్లింది. శుక్రవారం సభ ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్, టిడిపి, వైసిపి, అన్నాడిఎంకె తదితర పార్టీలు తమ తమ డిమాండ్లతో ఆందోళన చేశాయి. పార్లమెంట్ ఆవరణం నినాదాలతో హోరెత్తింది. తమ డిమాండ్లతో ఆయా పార్టీలు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై టిడిపి, వైసిపిలు ఆందోళన చేశాయి. చిత్తూరు ఎంపి శివప్రసాద్ రైతు వేషధారణతో వినూత్న నిరసన తెలిపారు. కావేరీ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నాడిఎంకె ఆందోళన చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కాంగ్రెస్ ఆందోళన చేసింది. ఈ ఆందోళనలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, లోక్‌సభ, రాజ్యసభ పక్షనేతలు మల్లికార్జున ఖర్గే, గులాం నబీ ఆజాద్‌లు తన పార్టీ ఎంపిలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు. ఎస్సీ, ఎస్టీ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటి) చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు చట్టాన్ని నీరుగార్చే చర్యలు జరుగుతున్నాయని, సుప్రీం తీర్పు అట్రాసిటి చట్టం బలాన్ని తగ్గించేలా ఉందని, ఈ నేపథ్యంలో సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు.

'పెన్షన్' గందరగోళానికి తెరదించండి

కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: దేశంలో విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ ఇచ్చే విషయమై నెలకొన్న గందరగోళానికి తెరదించాలంటూ మోడీ సర్కారుకు భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. పెన్షన్ సొమ్ముపై కేంద్రం వెల్లడిస్తున్న రకరకాల మార్గదర్శకాలతో లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారని న్యాయమూర్తులు మదన్ బి లోకూర్, దీపక్ గుప్తాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం వెల్లడించింది. పెన్షన్ సొమ్మును ఎలా నిర్ణయించాలన్న దానిపై కేంద్రానికి స్పష్టత లేదని అభిప్రాయపడింది. పెన్షన్ విషయంలో రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఓ చట్టాన్ని తీసుకురావాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది. పెన్షన్ సమస్యపై ఓ రైల్వే విశ్రాంత ఉద్యోగి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది.

రైతు నెల ఆదాయం రూ.6,426

రాజ్యసభలో కేంద్రం వెల్లడి



ప్రజాశక్తి - న్యూఢిల్లీబ్యూరో

దేశానికి రైతు వెన్నుముక అని పాలకులు ప్రసంగాల్లో దంచేస్తుంటారు. నిజంగా అలాంటి పరిస్థితులులేవన్నది మాత్రం నిర్వివాదాంశం. గిట్టుబాటుధరలేక.. పెట్టిన పెట్టుబడుల రాక..రైతాంగం రోడ్డెక్కుతున్న ఘటనలు ఎన్డీయే సర్కారు ఎక్కువవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో.. అన్నదాతకు నెలకు వస్తున్న ఆదాయం ఎంత..? నేటి పరుగుల జీవితంలో అతనికి వచ్చే ఆదాయం సరిపోతుందా..! ఇంతకీ కేంద్రం నివేదికల్లో రైతు ఆదాయం గురించి చెప్పిన లెక్కలేంటీ.?దేశంలో ఒక రైతు కుటుంబం అన్ని వనరుల నుంచి పొందే సగటు ఆదాయం నెలకు కేవలం రూ.6,426 మాత్రమేనని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు శుక్రవారం ఈ మేరకు రాతపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతు కుటుంబాల వార్షిక ఆదాయ గణంకాలను జాతీయ శాంపిల్ సర్వే ఆధ్వర్యంలో 2013 జనవరి నుంచి డిసెంబర్ వరకు సేకరించినట్టు మంత్రి తెలిపారు. ఆ సర్వే వివరాల ప్రకారం దేశంలో ఒక రైతు కుటుంబం నెలసరి ఆదాయం రూ. 6,426 అంచనా వేసినట్టు వివరించారు. జులై 2018-జూన్ 2019 వ్యవసాయ సంవత్సరానికి సంబంధించి రైతు కుటుంబాల వార్షిక ఆదాయ గణంకాల సేకరణ కార్యక్రమాన్ని నేషనల్ శాంపిల్ సర్వే జనవరి 2019 నుంచి డిసెంబర్ 2019 మధ్య చేపట్టనున్నదని మంత్రి తెలిపారు. అయితే మైక్రో ఇరిగేషన్ పద్ధతులను అనుసరించడం వల్ల సేద్యపుఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పంట ఉత్పాదకను పెంచుకోవచ్చని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఒక అధ్యయనం ద్వారా వెల్లడైందని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతుకు వచ్చే నెలవారీ ఆదాయాన్ని పెంచటానికి ఏవిధంగా సహకరించారో చెప్పమని రైతుసంఘాలు నిలదీస్తుంటే.. 2022 లో వ్యవసాయ ఉత్పత్తులకు రెండింతలు చేస్తామంటున్నది మోడీ సర్కారు.

నిధులు అడిగితే రాష్ట్రంపై యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

జల్లడానికి బాగా టీచింగ్ ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. మీరు మళ్లీ చట్టసభలో ఉంటే రాబోయే నాలుగేళ్లలోనే జాతీయ విద్యా సంస్థల్ని పూర్తి చేయించి చూపుతామన్నారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఎమ్మెల్యేలను సముదాయించి సభను నడిపించారు.

పనులు పూర్తయ్యేది ఎప్పటికో: మంత్రి గంటా

విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ డిపిఆర్‌ల పేరిట నిధులు నిలిపివేయడం వల్ల కేంద్ర విద్యా సంస్థల పనులు ఎప్పుడు పూర్తవుతాయో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం 17 కేంద్ర విద్యా సంస్థలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, హెచ్‌ఆర్‌డి పరిధిలో 7 విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. వాటిలో కేవలం 5 విద్యా సంస్థల్లోనే తరగతులు ప్రారంభించారన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనాల్లో తరగతులు కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా 2015లోనే వివిధ యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యా సంస్థల భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 17 విద్యా సంస్థలకు కలిపి 3 వేల ఎకరాలకు పైగా స్థలాలు సేకరించామని తెలిపారు. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నార న్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే చిత్తశుద్ధి బిజెపి నేతలకున్నా, వెంటనే కేంద్రంతో మాట్లాడి నిధులు రాబట్టాలని సూచించారు.



వలసల రాజధాని ఢిల్లీ

వివిధ రాష్ట్రాల నుంచి రోజుకు సగటున 300 మంది

న్యూఢిల్లీ: ఉపాధి నిమిత్తం వివిధ రాష్ట్రాల నుంచి దేశ రాజధాని ఢిల్లీకి వలసలు విపరీతంగా పెరుగుతున్నాయి. 2016లో రోజుకు సగటున 300మంది పనిని వెతుక్కుంటూ వచ్చి ఢిల్లీలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. ఢిల్లీలో 2013 నుంచి 2016ఏండ్ల మధ్య పెరుగుతున్న జనాభా, వలసదారుల డేటా సేకరించిన ఓ సర్వేలో ఈ విషయం తెలిసింది. 2016లో ఢిల్లీ జనాభా రోజుకు 1000మంది చొప్పున పెరగ్గా అందులో 300మంది వలసదారులే ఉన్నారు. గత 15ఏండ్లలో ఇదే అధికం. ఈ రాష్ట్రంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందడం, ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ తలసరి ఆదాయం(ఏడాదికి 3.3లక్షల రూపాయలు) అత్యధికంగా ఉండటం ఈ వలసలకు ప్రధాన కారణంగా ఉన్నట్టు తెలుస్తోంది. విపరీతంగా పెరుగుతున్న జనాభాతో రాష్ట్రంలో ప్రజలు కిక్కిరిసిపోయి జీవనం సాగిస్తున్నారు. చదరపు కిలోమీటరుకు 12,542మందితో.. దేశంలోనే ఢిల్లీ అత్యధిక జనసాంద్రతను కలిగి ఉన్నది. దేశవ్యాప్తంగా ఇదే జనసాంద్రత ఉంటే దేశ జనాభా మొత్తం ఒక్క బీహార్‌లోనే జీవించవచ్చు. అయితే ఢిల్లీలో పెరుగుతున్న ఈ జనాభాతో పలు మౌళిక సమస్యల కొరత ఏర్పడుతోంది. కాగా ఈ జనసాంద్రతతో వాయుకాలుష్యం మరింత జటిలంగా మారుతోంది. శీతాకాలంలో రోడ్లు కనిపించలేనంత వాయుకాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీని గ్యాస్ చాంబర్‌గా ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్న విషయం తెలిసిందే.

లోక్‌పాల్ నియామకం కోసం అన్నా హజారే ఆమరణ నిరశన

న్యూఢిల్లీ: కేంద్రంలో లోక్‌పాల్ నియామకాన్ని సత్వరం చేపట్టాలన్న డిమాండ్‌తో సామాజిక కార్యకర్త అన్నా హజారే శుక్రవారం నుండి ఆమరణ నిరశన దీక్ష ప్రారంభించారు. ఇక్కడి ప్రసిద్ధ రామ్‌లీలా మైదాన్‌లో ఆయన తన నిరశనను ప్రారంభించారు. అవినీతి కేసుల సత్వర విచారణ కోసం లోక్‌పాల్ వ్యవస్థను నియమించాలన్న డిమాండ్‌తో అన్నా హజారే 2011లో ఇక్కడే ఆమరణ దీక్షను కొనసాగించిన విషయం తెలిసిందే. అప్పట్లో ప్రభుత్వం ఇందుకు సానుకూలంగా హామీ ఇచ్చినప్పటికీ అది ఇప్పటి వరకూ కార్యరూపం ధరించకపోవటంతో ఆయన మరోసారి నిరశన దీక్షకు దిగారు. కేంద్ర స్థాయిలో లోక్‌పాల్ వ్యవస్థను, రాష్ట్రాల స్థాయిలో లోకాయుక్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని హజారే దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. లోక్‌పాల్ చట్టానికి పార్లమెంట్ ఆమోదం లభించినప్పటికీ వ్యవస్థను ఏర్పాటు చేయటంలో కేంద్రం నిర్లక్ష్యధోరణి అవలంబిస్తోందని హజారే గతంలో పలుమార్లు విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నేపథ్యంలో మరోసారి ఉద్యమిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తెలంగాణలో కొనసాగుతున్నల 'పది' ప్రశ్నపత్రాలు లీక్

హైదరాబాద్ :

పదో తరగతి పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ వరుసగా రోజూ ఏదో ఒక చోట జరుగుతూనే ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులే ప్రశ్నపత్రాలను వాట్సప్ ద్వారా లీక్ చేస్తుండటం ఆందోళనకు గురిచేస్తోంది. జగిత్యాలలో గురువారం పేపర్‌ను లీక్ చేసి సమాధానాలు రాసి పంపుతుండగా ఉపాధ్యాయులను పట్టుకుని 10మందిపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. తాజాగా శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో సైన్స్ పేపర్-1 వాట్సప్ ద్వారా లీకైంది. ఇందుకు బాధ్యులైన ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆరుగురిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితులను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టి సీఐ ఆకుల అశోక్ వివరాలు వెల్లడించారు.

రాయలసీమలో అత్యుత్తమ ఆటోమొబైల్ హబ్

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 2019 మార్చికల్లా ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయని చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీతో బైక్‌లు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో ఎలక్ట్రికల్ మోటార్ ఫీల్డ్‌కు డిమాండ్ ఉండబోతోందని, ఆ దిశగా హీరో యాజమాన్యం ఎలక్ట్రికల్ మోటార్లను తయారు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ పరిశ్రమల వల్ల ప్రత్యక్షంగా రెండువేల మందికి, పరోక్షంగా 10వేల మందికి ఉపాధి లభించనున్నట్లు చెప్పారు. హీరో కంపెనీకి 69 వేల కోట్ల మార్కెటింగ్ సామర్థ్యం ఉందన్నారు. గడిచిన మూడున్నరేళ్లలో విశాఖలో మూడు పారిశ్రామిక సదస్సులను నిర్వహించామని చెప్పారు. రూ.18.55 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో హీరో మోటార్స్, అపోలో, అశోక్ లేల్యాండ్, ఇసుజీ మోటార్స్ ఇప్పటికే భూమిపూజ పూర్తయ్యిందన్నారు కొత్తగా శ్రీసిటీలో హీరో పరిశ్రమకు భూమిపూజ జరిగిందన్నారు. అనంతపురంలో కియో మోటార్స్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. భారీ కార్పొరేట్ సంస్థలను పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానిస్తున్నామన్నారు. వీరికి అవసరమైన అన్ని రకాల సహకారాన్నీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలకు ఎటువంటి అసౌకర్యం కలిగినా ఒక్క ఫోన్‌చేస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. హీరో మోటార్స్ సిఎండి పవన్ ముంజాల్ మాట్లాడుతూ తమ కంపెనీ పరిధిలో ఏడు పరిశ్రమలున్నాయని, హర్యానా, హరిద్వార్, గుర్గావ్, రాజస్థాన్, గుజరాత్, ఇతర దేశాలలోనూ ఉన్నాయన్నారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్దార్థజైన్, ఎపి ప్రతినిధి కంభంపాటి రామ్మోహన్‌రావు, కలెక్టర్ ప్రద్యుమ్న, ఎంఎల్ఏ తలారి ఆదిత్య పాల్గొన్నారు.


ఎన్టీఆర్

ముహూర్తం ఖరారు

ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం కోసమే ఎన్టీఆర్ తన కాయం స్వరూపాన్ని పూర్తిగా మార్చేందుకు కరసత్తులు చేస్తున్నాడు. నాలుగు నెలలుగా దీని కోసమే ఓ ట్రైనర్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నాడు తారక్. ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు అన్నీ పూర్తి అయిపోయాయి. ఇక సెట్స్‌పైకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలు పెట్టడానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఈ ఏడాదిలో దసరాకు గానీ దీపావళికి గానీ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ కథా చిత్రంగా నిర్మిస్తూనే హాస్యానికి ఎక్కువ ప్రాధాన్యమివ్వనున్నారు. ఇందులో పూజా హెగ్డే కథానాయికగా చేయనుంది. ఎస్-ఎస్ తమన్ బాణీలు సమకూరుస్తున్నారు.

నా హద్దులేంటో తెలుసు : సాయి పల్లవి

సాయి పల్లవి...పరిచయం అక్కర్లేని పేరు. తన నటనతో యువ హృదయాలను కదిలించిన కథానాయిక. 'ఫిదా'తో తెలుగు చిత్రసీమకు ఎంట్రీ ఇచ్చిన పల్లవి వరుస పెట్టి సినిమాలు చేసేస్తోంది. గురువారం ఓ ఇంగ్లీష్ ఛానల్‌కు ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. తనకు ఎవరూ పోటీకాదని, తనకు తన బలాలు, బలహీనతలు బాగా తెలుసు అని పేర్కొంది. 'నేను అన్ని పాత్రలకు, అన్ని చిత్రాలకు సరిపోనని నాకు తెలుసు. నా హద్దులేంటో కూడా తెలుసు. నేను ఎవరికీ పోటీ కాదు' అని స్పష్టం చేసింది సాయి పల్లవి. ఈమె కథానాయికగా చేసిన 'కణం' చిత్రం త్వరలో విడుదల కానుంది. చాలా సార్లు విడుదల వాయిదా తర్వాత ఇది ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ప్రస్తుతం సాయి పల్లవి 'పడి పడి లేచే మనసు' చిత్రంలో చేస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. శర్వానంద్ కథానాయకుడు.


సాయి పల్లవి


మహేష్ బాబు

భరత్.. విహంగ వీక్షణం

ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం ఏర్పడినప్పుడు రహదారుల గుండా వెళ్లలేని పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులు ప్రత్యేక హెలీకాప్టర్ల ద్వారా వీక్షిస్తుంటారు. ఇదే సీన్ 'భరత్ అనే నేను' చిత్రంలో కూడా ఉన్నట్టుంది. మహేశ్ బాబు ముఖ్యమంత్రిగా చేస్తున్న చిత్రమిది. ఈ సినిమాలో హెలీకాప్టర్‌లో మహేశ్ విహంగ వీక్షణం చేస్తున్నట్టు ఉన్న ఫొటోను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఇప్పటికే ఈ చిత్రం టీజర్ టాలీవుడ్‌లోనే అత్యధిక లైక్స్ సాధించినదిగా రికార్డు సాధించింది. తాజాగా ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మంది లైక్ చేసిన టీజర్లలో రెండో స్థానంలో నిలిచింది. 6,58,000 లైక్‌లతో తొలి స్థానంలో హాలీవుడ్ చిత్రం 'కెప్టెన్ అమెరికా: సివిల్ వార్' ఉంది. 6,40,000 లైక్‌లతో రెండో స్థానంలో మహేశ్ సినిమా ఉండడం విశేషం. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఏప్రిల్20న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కైరా అద్వాని కథానాయిక. దేవిశ్రీ ప్రసాద్ బాణీలు సమకూరుస్తున్నారు.

'రాజుగాడు' సమ్మర్‌కు వస్తున్నాడు

రాజ్ తరుణ్ కథానాయకుడిగా రూపొందుతోన్న సినిమా 'రాజుగాడు'. ఎ.కె.ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. సంజనారెడ్డి దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. అమైరా దస్తూర్ కథానాయిక. ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా మే 11న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామబ్రహ్మం సుంకర మాట్లాడుతూ 'రాజ్ తరుణ్ మా బ్యానర్ లో చేస్తున్న నాలుగో చిత్రమిది. సంజనా రెడ్డి చాలా చక్కగా తెరకెక్కించింది. హీరో క్యారెక్టరైజేషన్, రాజేంద్రప్రసాద్ కామెడీ ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. విడుదలైన టీజర్, పోస్టర్స్‌కి మంచి స్పందన లభించింది. త్వరలోనే ఆడియోను విడుదల చేస్తాం' అని తెలిపారు. రాజేంద్రప్రసాద్, నాగినీడు, రావురమేష్, సిజ్జు, పృధ్వీ, కృష్ణ భగవాన్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూల కథ: మారుతి, మాటలు: వెలిగొండ శ్రీనివాస్, పాటలు: రామజోగయ్య శాస్త్రి, భాస్కరభట్ల, సినిమాటోగ్రాఫర్: బి.రాజశేఖర్, సంగీతం: గోపీ సుందర్.


రాజ్ తరుణ్, అమైరా దస్తూర్

'టాక్సీవాలా' ఫస్ట్ గేర్

విజయ్ దేవరకొండ అంటే యువతలో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. 'అర్జున్ రెడ్డి' తర్వాత ఆయన చేస్తున్న సినిమా 'టాక్సీవాలా'. ప్రియాంక జ్వల్కర్, మాళవిక నాయర్ కథానాయికలు. రాహుల్ సాంకృత్యన్ దర్శకుడు. 'ట్యాక్సీవాలా ఫస్ట్ గేర్' పేరుతో శుక్రవారం ఓ వీడియోను విడుదల చేసింది ఈ చిత్రబృందం. యూవీ క్రియేషన్స్, జీఏ2 పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న 'ట్యాక్సీవాలా' వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలోనే టీజర్‌ను విడుదల చేయనున్నట్టు ఈ వీడియోలో తెలిపారు. 'టాక్సీవాలా'తో పాటు విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'నోటా' చిత్రం కూడా చేస్తున్నాడు.


విజయ్ దేవరకొండ

అన్నీ మంచి లక్షణాలు కాదు



ప్రతి సినిమాలోనూ వైవిధ్యాన్ని చూపి మెప్పుపొందిన నందమూరి కల్యాణ్ రామ్ 'పటాస్'తో విజయాన్ని పొందాడు. 'షేర్', 'ఇజం' వంటివి మాత్రం నిరాశపర్చాయి. ఈసారి కొత్త దర్శకుడు ఉపేంద్ర మాధవ్‌తో చేసిన సినిమా మంచి లక్షణాలు ఉన్న అబ్బాయి (ఎం.ఎల్.ఎ). ఈ సినిమా కథ రాజకీయ నేపథ్యం కాదని చిత్ర యూనిట్ విడుదలకు ముందే స్పష్టం చేసింది. పోస్టర్స్, ట్రైలర్ చూస్తుంటే రాజకీయ తరహాలోనే ఉన్నట్టు తెలుస్తుంది. అసలు ఈ 'ఎంఎల్ఏ' ఏం చేశాడో చూద్దాం.

చిత్ర సమీక్ష

నటీనటులు : నందమూరి కల్యాణ్ రామ్, కాజల్ అగర్వాల్, రవి కిషన్, బ్రహ్మానందం, 'వెన్నెల' కిషోర్, అజయ్, పృథ్వీ, మనాలి రాథోడ్, ప్రభాస్ శీను, లాస్య తదితరులు
సాంకేతికత : ఛాయాగ్రహణం: ప్రసాద్ మురెళ్ళ, సంగీతం : మణిశర్మ, నిర్మాతలు: భరత్ చౌదరి, కిరణ్ రెడ్డి, రచన, దర్శకత్వం: ఉపేంద్ర మాధవ్.

కథ : కల్యాణ్ (కల్యాణ్ రామ్) చదువు పూర్తి చేసి ఖాళీగా ఉన్న కుర్రాడు. ప్రేమించినవాడికే తన చెల్లెల్ని ఇచ్చి పెళ్లి చేస్తాడు. ఇది సహించని తండ్రి నాగినీడు వారిని ఇంటినుంచి గెంటేస్తాడు. అలా బెంగుళూరు వెళ్లిన కల్యాణ్‌కు తొలిసారిగా ఇందు (కాజల్ అగర్వాల్) కనిపిస్తుంది. ఆమెను చూడగానే తన భార్యగా ఫిక్స్ అయిపోతాడు. ఇద్దరూ అనుకోకుండా పలుసార్లు కలుస్తుంటారు. ఇందు మాత్రం నిత్యం కల్యాణ్‌ను ద్వేషిస్తూ ఉంటుంది. ఈ తరుణంలో ఇందు ఓ సమస్యలో చిక్కుకుంటుంది. ఆ సమస్యను పరిష్కరించి పెళ్లి చేసుకుంటాననీ లేదంటే తనకు దూరంగా వెళ్ళిపోతానని సవాల్ చేస్తాడు కల్యాణ్. ఆ తర్వాత రౌడీ బారినుంచి ఆమె ఆస్తిని కాపాడి పెళ్లి చేసుకుంటానని వెల్లడిస్తాడు. అందుకు ఆమె ఇచ్చిన ట్విస్ట్‌తో కథ మరో మలుపు తిరుగుతుంది. దాంతో ఇందును బలవంతంగా తనదాన్ని చేసుకోవాలనుకున్న ఆ ఊరి ఎం.ఎల్.ఎ. రవికిషన్‌పై సవాల్ విసిరి ఎం.ఎల్.ఎ.గా ఎలా ఎదిగాడనేది మిగిలిన కథ.

విశ్లేషణ : చిత్ర ప్రోమోలు చూస్తే ఇదొక సగటు కమర్షియల్ లక్షణాలున్న సినిమా అన్న సంగతి అర్థమైపోతుంది. రాజకీయ నేపథ్యం కాదని యూనిట్ ఎన్నిసార్లు వల్లించినా అసలు పాయింట్ అదే అని అర్థమవుతుంది. కమర్షియల్ సినిమాకు ఉండాల్సిన నియమనిబంధనలతో సినిమాను దర్శకుడు తీర్చిదిద్దాడు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది లాజిక్, మైండ్ గేమ్. ఓ రౌడీ కబ్జా చేసిన భూమిని ఎలా హీరో రాబట్టాడనేది ఆసక్తికరంగా అనిపిస్తుంది. దీనికి బ్రహ్మానందం పాత్ర తోడై ఎంటర్‌టైన్ చేస్తుంది. ఆ తర్వాత విలన్‌పై సవాళ్ళు, ప్రతి సవాళ్ళతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం వంటి కాన్సెప్ట్‌తో సినిమా నడుస్తుంది. ఎం.ఎల్ఎ. పీఏగా నటించిన పృథ్వీ పాత్ర కూడా ఎంటర్‌టైన్ చేయిస్తుంది. కొంత కామెడీ, రొమాన్స్, యాక్షన్.. ఎమోషనల్ సీన్స్ అనేవి పెట్టేసి సినిమాను తెరకెక్కించాడు ఉపేంద్ర మాధవ్. 'ఒక్కసారి కమిట్ అయితే పని అయిపోయినట్లే..' అంటూ మాస్ హీరో డైలాగ్‌లు... పదిమందిని జడిపించేవాడు మగాడు అనుకున్నానని.. కానీ ప్రేమను పొందేవాడని తెలుసుకోలేకపోయానని... జయప్రకాష్‌తో పలికే డైలాగ్‌లు సందర్భానుసారంగా ఉన్నాయి.

సినిమా కాబట్టి కొన్ని జిమ్మిక్కులు భరించాల్సిందే అన్నట్లు... రాడ్‌తో కొడితే కారు చక్రం విరిగి పడిపోవడం.... దెబ్బ కొడితే ఎగిరెగిరి పడడం వంటివి పక్కా మాస్ ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని చేసినట్లుగా తెలిసిపోతుంది. అలాగే నియోజకవర్గానికి కొత్త వ్యక్తి అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేతో రాజీనామా చేయించి.. అతడి ఇమేజ్‌ను దెబ్బ తీసి అక్కడి ప్రజల్ని ఇంప్రెస్ చేసి తాను ఎమ్మెల్యే అయిపోవడం అన్నవి పాత తెలుగు సినిమాల నుంచి 'జై లవకుశ' వరకు చూసినవే. ఇక కథ మధ్యలో సాఫ్ట్‌వేర్ ఎంటర్‌టైన్‌మెంట్ పేరుతో పోసాని క్యారెక్టరైజేషన్ మాస్‌ను అలరిస్తుంది. వెన్నెల కిషోర్ అందుకుని నవ్విస్తూ టైంపాస్ చేయిస్తారు. కొలబద్దలో సాగిపోయే కమర్షియల్ సినిమాల్ని ఎంజాయ్ చేయగలిగే వాళ్లకు ఈ చిత్రం ఓకే అనిపిస్తుంది కానీ.. కొత్తదనం కోరుకునే వాళ్లకు మాత్రం నిరాశ తప్పదు.

కల్యాణ్ రామ్ తనకు సూటయ్యే పాత్రను ఎంచుకున్నాడు. క్యారెక్టర్ కొత్తేమీ కాదు కానీ.. అతడి బాడీ లాంగ్వేజ్.. లుక్ మునుపటితో పోలిస్తే కొంచెం కొత్తగా అనిపిస్తాయి. కాజల్ అగర్వాల్ నటన పరంగా ఓకే అనిపిస్తుంది. ఆమెకు చాలా చోట్ల మేకప్ ఎక్కువైంది. విలన్ రవికిషన్ పాత్ర మామూలే. 'రేసుగుర్రం'లో మద్దాలి శివారెడ్డి పాత్రకు కొనసాగింపులా అనిపిస్తుంది. మణిశర్మ సంగీతంలో కొత్తదనం ఏమీ కనిపించదు. 'యుద్ధం యుద్ధం..' అంటూ సాగే పాటలోనే చిత్ర కథాంశం ఇమిడి ఉంది. అది మినహాయిస్తే మిగతావన్నీ చాలా మామూలుగా అనిపిస్తాయి. నిర్మాణ విలువలు బాగానే ఉన్నాయి. ఉపేంద్ర మాధవ్.. కొత్త దర్శకుడి నుంచి ఆశించే అంశాలు చూపించలేదు.

'రాజరథం' గందరగోళం



నిరూప్ బండారి, అవంతిక శెట్టి జంటగా రానా దగ్గుబాటి వాయిస్ ఓవర్‌తో రూపొందిన చిత్రం 'రాజరథం'. నిరూప్ సోదరుడు అనూప్ బండారి తెరకెక్కించారు. కన్నడ చిత్రానికి అనువాదమిది. విడుదలకు ముందు విభిన్నమైన పబ్లిసిటీతో హోరెత్తించిన ఈ చిత్రంలో ఏముందో చూద్దాం.

నటీనటులు : నిరూప్ బండారి, అవంతిక శెట్టి, ఆర్య తదితరులు
సాంకేతికత: సినిమాటోగ్రఫర్ : విల్లియమ్ డేవిడ్, సంగీతం : అనూప్ బండారి, నిర్మాత : అజయ్ రెడ్డి, విష్ణు, అంజు, సతీష్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : అనుప్ బండారి, ఎడిటర్ : షనత్ కుమార్.

కథ : ఇది ఓ బస్ జర్నీ కథ. మధ్యలో కర్నాటక, ఆంధ్ర ప్రజల మధ్య ఉన్న రాజకీయ గొడవలను, ప్రేమకథకు మిళితం చేసి తీశారు. హీరో అభి (నిరూప్ బండారి) చదువు అయిపోయి బెంగుళూరుకు బస్సుపై వెళుతుంటాడు. ఆ బస్సు పేరే రాజరథం. మధ్య మధ్యలో కొన్ని పాత్రలు ప్రవేశిస్తాయి. వాటికి అభికి లింక్ ఏమిటనేది వాయిస్ ఓవర్‌తో రానా చెబుతుంటాడు. ఈ క్రమంలో కాస్త ముందుకు, వెనక్కు కథ సాగుతుంది. ఇంజనీరింగ్ మొదలయ్యేప్పుడే కాస్‌మేట్ మేఘ శ్రీధర్ (అవంతిక శెట్టి)ను ప్రేమిస్తాడు అభి. కానీ నాలుగేళ్లు గడిచినా తన ప్రేమను ఆమెకు చెప్పలేకపోతాడు. దాంతో అతని ప్రేమ తెలీక మేఘ వేరొకరి ప్రేమలో పడుతుంది. అలా కోర్సు ముగించుకుని నిరుత్సాహంతో బెంగుళూరు బయలుదేరిన అతనికి మేఘ శ్రీధర్ బసులో ఎదురవుతుంది. ఆ ప్రయాణంలో వారిద్దరి మధ్య పరిచయం బాగా పెరుగుతుంది. వీరి ప్రేమకు రాజకీయ ఇష్యూ ఏవిధంగా ముడిపడి ఉన్నదనేది మిగిలిన సినిమా.

విశ్లేషణ : దర్శకుడు అనూప్ బండారి, సినిమాటోగ్రఫర్ విల్లియమ్ డేవిడ్ ఇద్దరూ కలిసి ప్రతి సన్నివేశాన్ని ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా రూపొందించారు. సినిమా నడిచే ప్రతి లొకేషన్ ఎంతో అందంగా ఉంది. ఇక సినిమా కథను బస్సు వివరించిన తీరు బాగానే ఉంది. ఇక హీరో హీరోయిన్ల ప్రేమ కథకు బస్సులో ప్రయాణించే ప్రతి ఒక్కరికి గతంలో సంబంధం ఉండటం అనే అంశం బాగుంది. నిరూప్ బండారి కథానాయకుడి పాత్రలో బాగానే నటించాడు. బస్సు జర్నీలోని పాత్రలతో దర్శకుడు జనరేట్ చేసిన ఫన్ కొంతవరకు పండింది. ఈ కథలో అనేక ఉప కథలను జోడించి ముగింపును వేరే రకంగా ఇచ్చాడు. దీంతో గందరగోళం ఏర్పడింది. లవ్ ట్రాక్‌కు జలవివాదాల సమస్య తోడవడంతో ఇబ్బంది మొదలవుతుంది. మొదటి భాగం వరకు కథేమిటో ఎవ్వరికీ ఏమీ అర్థంకాదు. సెకండాఫ్‌లో ముడి విప్పుతాడు గనుక తెలియడానికి అవకాశముంది. కానీ బస్సు మధ్యలో దిగిపోయిన హీరోహీరోయిన్లు అటవీ అందాల్ని చూసినా.. ఆ తర్వాత హీరోయిన్‌కు ఏమయిందో.. ఎలా బయటపడిందే అర్థంకాదు. సాయికుమార్ సోదరుడు రవి పాత్ర ఏమిటో స్పష్టత ఉండదు. కన్నడ మాతృక కావడంతో హీరో పాత్ర ఎలివేషన్ కోసం కొన్ని సార్లు ఎక్కువగా వాడేయటంతో బోర్ కొట్టేసింది. ఇక బస్సులో ఎన్ని సీట్లుంటాయో అన్ని పాత్రలు కథలో ఉండటం విసుగు తెప్పించింది. దర్శకుడు మామూలు కథను ప్రేక్షకులు రిలీఫ్ ఫీలయ్యేలా ప్రశాంతంగా చెప్పాల్సింది పోయి ప్రయోగం చేసి ఫలితం దెబ్బతినేలా చేశారు. స్క్రీన్‌ప్లేతో పాటు తను అందించిన సంగీతం కూడా ఆకర్షణగా లేదు. విల్లియమ్ డేవిడ్ సినిమాటోగ్రఫీ బాగుంది. నిర్మాతలు పెట్టిన ఖర్చు స్క్రీన్ మీద కనబడింది.



రయ్..రయ్‌మంటూ శ్రీశైలం ప్రయాణం!

ఘాట్ రోడ్డులో బైక్‌పై ప్రయాణం. దారిపొడవునా ప్రకృతితో కరచాలనం. ఒకవైపు అపురూపమైన పురాతన ఆలయాల పలకరింపులు.. మరోవైపు ఆహ్లాదకరమైన కృష్ణానది సవ్వడులు. వీటికితోడుగా.. పచ్చని నల్లమల అటవీ అందాలను ఆకాశం నుంచి తిలకించేలా రోప్ వే ప్రయాణపు అనుభవం. ఆనక.. కొండల నుంచి జాలువారే జలపాతపు అందాలను దగ్గరగా చూడాలంటే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా.. మనమూ శ్రీశైలం వెళ్లాల్సిందే!

ఉగాది. అందులో.. ఆరోజు ఆదివారం. వారం రోజుల ఒత్తిడినీ దూరం చేసుకునేందుకు ఎక్కడికైనా బైక్‌పై లాంగ్‌డ్రైవ్ వెళ్ళాలి అని నిర్ణయించుకున్నాం. శ్రీశైలం అయితే బాగుంటుందని మిత్రుడు చెప్పడంతో నేనూ దానికే ఓటేశాను. ఉదయాన్నే ఐదు గంటలకు విజయవాడ నుంచి బైక్‌పై మా ప్రయాణం మొదలుపెట్టాం. సరిగ్గా గుంటూరు వచ్చేసరికి శ్రీశైలం 225 కిలోమీటర్లు అంటూ హైవేపై బోర్డు కనిపించింది.



గుంటూరు, ప్రకాశం, కర్నూలు ఈ మూడు జిల్లాలను కలుపుతూ విశాలమైన రోడ్డు మార్గం మాకు ఆహ్వానం పలికింది. రైడ్ భలే సరదాగా సాగింది. ఎంతలా అంటే, ఎప్పుడు ఏ జిల్లాలో ఉన్నామో కూడా తెలియలేదు. దారిపొడవునా చిన్న చిన్న గ్రామాలు, వాటికి ఆనుకుని ఉన్న పచ్చని పొలాలు, వాటిలో అప్పుడే విచ్చుకుంటున్న వరి కంకులు రోడ్డుకి ఇరువైపులా దర్శనమిచ్చాయి. దానికి తోడు ఆ పొలాలకి ఆనుకుని ఎత్తయిన కొండలు.. ఎంతో ఆకర్షణీయంగా కనిపించాయి. పచ్చని పైరు అందాలను చూస్తూ వాటి నుంచి వచ్చే చల్లని పిల్లగాలులను ఆస్వాదిస్తూ ముందుకు సాగిపోయాం.

ప్రకృతి అందాలే.. ఆలంబన

త్రిపురాంతకం దాటిన తర్వాత ఓ చిన్న గ్రామం ఎదురైంది. అక్కడ పిల్లలు చిన్న చిన్న దేవుడి ప్రభలు లాగుతూ కనిపించారు. ఆసక్తిగా కనిపించడంతో 'ఏం చేస్తున్నారు? ఎక్కడికి వెళుతున్నారు?' అని అక్కడి గ్రామప్రజలని అడిగాం. ఉగాది పండగ రోజున అక్కడి అటవీ ప్రాంతంలోని గిరిజనులు రాజుగారి తిరునాళ్ళు అని జరుపుకుంటారట! అది చాలా పెద్ద తిరునాళ్లు. ఎంతో బాగా చేస్తారని, అక్కడి దేవుడికి వారి కోర్కెలు తీర్చమని, ఇలా ప్రభలు తీసుకు వెళ్తామని స్థానికులు చెప్పుకొచ్చారు. ఆలస్యం చేయకుండా వారిని మా ఫోన్ కెమెరాతో క్లిక్ అనిపించి, బయలుదేరాం. గుంటూరు చివరి నుంచి శ్రీశైలం వరకు మధ్యలో మూడే ప్రధాన పట్టణాలు ఉన్నాయి. ఇంకా మిగిలినవన్నీ దారి పొడవునా చిన్న చిన్న గ్రామాలే! వాటిపేర్లు మాకు కాస్తంత కొత్తగా, విచిత్రంగా అనిపించాయి. అదే క్రమంలో దోర్నాల అనే ప్రాంతంలో బైక్ ఆపి, టిఫిన్ చేశాం. అక్కడికి శ్రీశైలం 50 కిలోమీటర్ల దూరం ఉంటుందని చెప్పారు. అదంతా నల్లమల అటవీ ప్రాంతం. అలా అడవిలో ఘాట్‌రోడ్‌పై వెళ్ళాలి. ఎలా ఉంటుందో అని మనసులో కాస్త ఆందోళనగా ఉన్నప్పటికీ, అక్కడి ప్రకృతి అందాలు ఆ భయాన్ని దరి చేరనీయకుండా గుండెల నిండా ధైర్యం నింపాయి.

జీప్ రైడ్ భలే థ్రిల్లింగ్

శ్రీశైలానికి 25 కిలోమీటర్ల దూరంలో తుమ్మలబైలు అనే చిన్న గిరిజన గ్రామం కనిపించింది. అక్కడ ఎపి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో 'తుమ్మలబైలు ఎకో టూరిజం' పేరుతో ఓపెన్ సఫారీని ఏర్పాటు చేసింది. అడవి లోపలకు సుమారు 13 కిలోమీటర్లు సురక్షితమైన జీపులో తీసుకువెళతారు. ఆ రైడ్‌ను కూడా ఆస్వాదించాలని మేం సిద్ధమయ్యాం. అలా అడవిలో వెళ్తూ చిన్న చిన్న వన్యప్రాణులతో పాటు అడవి అందాలు చూడటం భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఆ జీప్‌లో ఒక ట్రిప్‌కు ఆరుగురు కూర్చునే అవకాశం ఉంది. గ్రూపుగా 800 రూపాయలు ఛార్జ్ చేస్తారు. ఈ జంగిల్ యాత్ర ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అందుబాటులో ఉంటుంది. అక్కడి నుంచి మళ్ళీ మా యాత్ర కొనసాగించాం. శ్రీశైలం వెళ్ళే దారిలో మొదటిగా కనిపించేది ఇష్టకామేశ్వరి ఆలయం. ఇది చాలా పురాతనమైనది. అలాగే, అడవి లోపలకు ఉంటుంది. అక్కడికి ఒంటరిగా వెళ్ళడానికి అనుమతించరు. ఎందుకంటే అక్కడ క్రూరమృగాల సంచారం ఎక్కువగా ఉంటుందట! మేం ఇద్దరమే ఉండటంతో దగ్గరకు వెళ్లే సాహసం చేయలేదు. మేం శ్రీశైలం చేరుకునేందుకు ఇంకా పది కిలోమీటర్లు ఉన్నట్లు సరిహద్దు బోర్డులో కనిపించింది. దగ్గరలోనే ఎత్తయిన శిఖరంపై రాతి నంది విగ్రహం ఉంది. దాని కొమ్ముల మధ్య నుంచి చూస్తే శ్రీశైలంలోని గర్భగుడి కనిపిస్తుందని చాలా మంది విశ్వసిస్తారు. అందుకే ఆ ప్రాంతాన్ని శిఖరేశ్వరంగా పిలుస్తారట!



పురాతన ఆలయాల నిలయం

అక్కడి నుంచి కొద్ది దూరం ప్రయాణం తర్వాత రెండు రోడ్ల కూడలి శ్రీశైలానికి స్వాగతం పలుకుతూ ఎడమవైపు పెద్ద ద్వారం, మధ్యలో ద్వారపాలకుని విగ్రహం కనిపించాయి. ఉగాది కావడంతో ఆ ప్రాంతమంతా యాత్రీకులతో కిటకిటలాడుతుంది. చాలావరకూ కర్ణాటక, మహారాష్ట్ర వాసులే కనిపించారు. తెలుగువారు చాలా తక్కువగా ఉన్నారు. ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాం. అక్కడి రాతి కళా కృతులు మమ్మల్ని ఎంతగానో ఆకర్షించాయి. ఆ ప్రాంతాన్ని పురాతన ఆలయాల సముదాయంగా చెప్పవచ్చు. అక్కడ వేసిన ప్రతి అడుగూ జీవితంలో మర్చిపోలేని అనుభూతి. ఆలయాన్ని చూశాక శ్రీశైలం బ్యారేజ్‌కి వెళ్ళాలి అనుకున్నాం. రోడ్డు మార్గం కంటే పడవలో వెళ్తే సూపర్‌గా ఉంటుందని అనుకున్నాం. పక్కనే పాతాళగంగగా పిలవబడే కృష్ణానది వరకు నడుచుకుంటూ వెళ్లాలని నిర్ణయించుకున్నాం. అలా 600 మెట్లు దిగి, కృష్ణానదికి చేరాం. పై నుంచి నదికి చేరడానికి రోప్‌వే కూడా ఉంది. నదిలో నీరు చాలా తక్కువగా ఉంది. అక్కడే ఎపి టూరిజం బోటింగ్‌లో.. నదిలో బ్యారేజ్ వరకూ వెళ్ళాం. నదిపై బోట్‌లో వెళ్తూ బ్యారేజ్ అందాలు, ఎత్తయిన కొండల సోయగాల గురించి మాటల్లో చెప్పలేం.



కృష్ణానది.. నీటి సవ్వడి

అక్కడి నుంచి రోప్‌వే ద్వారా పైకి రావచ్చు. రోప్‌వే ఒక్కొక్కరికీ రూ. 85 టిక్కెట్. మొత్తం నాలుగు క్యాబిన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో క్యాబిన్‌లో నలుగురు ప్రయాణం చేయవచ్చు. ఆలస్యం చేయకుండా మేమూ రోప్ వే ఎక్కేశాం. మొదటిసారి కావడంతో ఏదో తెలియని భయం ఓవైపూ, కాళ్ల కిందుగా పచ్చని ప్రకృతి అందాలు వెళుతున్నాయా.. అన్న ఆనందం మరోవైపు. ఆ క్షణాలను మాటల్లో వర్ణించడం కాస్త కష్టమే! అలా రుద్రావనంకి చేరుకున్నాం. అది ఒక పార్కు. కొండ అంచుల నుంచి పరవళ్లుతొక్కే నదీ విన్యాసాలు చూడటానికి దాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి చూస్తే బ్యారేజ్‌తోపాటు, కృష్ణానది అందాలు చాలా అద్భుతంగా కనిపిస్తాయి. అక్కడి సహజసిద్ధమైన ప్రకృతి అందాలను విడిచిపెట్టి రావాలనిపించలేదు. అయినా తప్పదు కదా! అయిష్టంగానే మా తిరుగు ప్రయాణాన్ని మొదలుపెట్టాం. అలా ఓ మూడు కిలోమీటర్లు వచ్చాక, కొండలపై నుంచి జారిపడే జలపాత ప్రాంతం ఒకటి ఉందని తెలిసింది. అదే 'పాలదార –పంచదార' జలపాతం. ఎత్తయిన కొండ పైనుంచి బండరాళ్లపై పడుతోన్న స్వచ్ఛమైన నీటి సవ్వడులు ఎంతో వినసొంపుగా ఉన్నాయి. అక్కడ కొంత సమయం గడిపాం. ఇవే కాదండోయ్ సాక్షి గణపతి, హాటకేశ్వరం, సిద్ధరమప్ప కొలను, పంచమఠం.. ఇలా పలు పురాతన ఆలయాలకు శ్రీశైలం కేరాఫ్ అడ్రస్. అయితే, మాకు అప్పటికే సమయం మించిపోవడంతో మా జర్నీని ముగించాం. మరెందుకు ఆలస్యం మీరూ.. మీ జర్నీని మొదలుపెట్టండి!!

హ్యాపీ జర్నీ!

- ఎం ప్రసన్నకుమార్,
మంగళగిరి.

రోబోలు వడ్డిస్తే.. లొట్టలేస్తూ తినాల్సిందే!



ప్రపంచంలో విభిన్న పద్ధతులలో కస్టమర్స్‌ను ఆకర్షించే ఎన్నోరకాల రెస్టారెంట్‌లు చూసే ఉంటాం. ఒక్కోచోట ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అలాంటి రెస్టారెంట్లు విదేశాలలో మాత్రమే కాదు, మన దేశంలోనూ చాలానే ఉన్నాయి. హోటల్ సర్వీస్‌లో ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందినవి, చాలా విరివిగానే కనిపిస్తాయి. ఉదాహరణకు రోబోట్స్ హోటల్ సర్వీసెస్. అలా విదేశాలలో రోబోట్స్ సర్వ్ చేసే హోటల్స్ చాలానే ఉన్నాయి. కానీ, భారతదేశంలోనూ అలాంటి హోటల్ ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైయిలోని మహాబలిపురం రోడ్‌పై ఉన్న చైనీస్ రెస్టారెంట్‌లో రోబోట్స్ సర్వ్ చేస్తాయి. ఈ రెస్టారెంట్‌లో రోబో చేతుల మీదుగా థాయి, చైనీస్ వంటకాలను ఆరగించవచ్చు.

రోబోట్స్ థీమ్‌పై తయారైన భారతదేశంలోని మొదటి రెస్టారెంట్ ఇది. ఆస్ట్రేలియాలోని ఓ పిజ్జా కంపెనీ హోమ్ డెలివరీ కోసం కూడా రోబోట్స్‌ను పెట్టుకుంది. పిజ్జా డెలివరీ చేసే రోబోట్స్‌తో తెలియని వ్యక్తి పిజ్జా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే, ఓ కోడ్ ఎంటర్ ద్వారానే పిజ్జా డెలివరీ చేస్తారు. అలాంటి రోబోట్స్ థీమ్‌తో చేసిన ఈ రెస్టారెంట్‌లో చైనీస్ వంటకాలు తినడానికి స్థానికులు మాత్రమే కాకుండా విదేశీ పర్యాటకులూ వస్తుంటారు. అలాగే, చైనాలోని ఓ రెస్టారెంట్‌లో రోబోట్స్ కేవలం సర్వ్ చేయడం మాత్రమే కాకుండా కుకింగ్ చేసేవారికి హెల్ప్ కూడా చేస్తుంటాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో కూడా కొన్ని రెస్టారెంట్‌లో రోబోట్స్ పనిచేస్తున్నాయి. అలా రోబోట్స్ సర్వీసెస్ జాబితాలో ఈ హోటల్ కారణంగా మనదేశం కూడా చేరిపోయింది. అందుకే, చెన్నైయి టూర్ వేసినప్పుడు ఒక్కసారి ఈ రోబో రెస్టారెంట్‌ను విజిట్ చేయడం మర్చిపోవద్దు. ★





జోక్:

తల్లి : ఏంట్రా చింటూ! పంచదార చేదుగా ఉంది. ఏంచేశావు?

చింటు : పంచదారకు చీమలు పట్టాయి మమ్మీ. అందుకే చీమల మందు వేశాను.

నేనెవరిని?

సదా ఆడుతూనే ఉంటాను
గడియారాన్ని కాను
రక్తాన్ని శుభ్రపరుస్తాను
నేను ప్రాణకోటికి ఆయువును?

జవాబు : గుండె

దారి చూపండి!



పిల్లలూ..! పక్కనున్న చిత్రంలోని ఎలుక.. బయటకు వెళ్లేందుకు దారిని చూపండి!

తొలి సెల్ఫీ మ్యూజియం



పిల్లలూ..! మీరు ఎప్పుడైనా సెల్ఫీ తీసుకున్నారా? స్మార్ట్ ఫోన్‌లు వచ్చిన తర్వాత సెల్ఫీ దిగని వారంటూ ఎవరుంటారులే! ఉదయాన్నే నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి నిద్రపోయే వరకూ రోజులో ఎన్నో సెల్ఫీలు దిగుతున్నారు. నాలుక బయటపెట్టి ఓ సెల్ఫీ, కోపంగా ఓ సెల్ఫీ, మేకలతో, కుక్కలతో మరో సెల్ఫీ ఇలా ప్రస్తుతమంతా సెల్ఫీ ట్రెండ్ నడుస్తోంది. ఇలా సెల్ఫీలు తీసుకునే వారికోసం ఫిలిప్పైన్స్‌లో ప్రపంచంలోనే తొలి 'సెల్ఫీ మ్యూజియం' పెట్టారు. ఈ మ్యూజియంను 2014 డిసెంబర్‌లో ప్రారంభించారు. దీన్నే 'ఆర్ట్ ఇన్ ఐలాండ్' అని కూడా పిలుస్తారు.



పిల్లలూ! మీకు ఇంకొక విషయం తెలుసా? ఈ మ్యూజియంలో ఎన్నో త్రీడి చిత్రాలను తీర్చిదిద్దారు. ఒక్కో చిత్రం ఒక్కో థీమ్‌తో ఉంటుంది. ఇక్కడ దాదాపు 200కు పైగా చిత్రాలు ఉన్నాయి. దాదాపు అన్ని మ్యూజియాల్లోనూ వస్తువులను తాకకూడదంటూ, ఫోటోలు తీయకూడదంటూ నిబంధనలు పెడతారు కదా! కానీ ఇక్కడ మాత్రం మనం ఎంచక్కా సెల్ఫీలు దిగవచ్చు. సెక్యూరిటీగార్డులు కాపలా కాస్తుంటారు. కానీ ఈ మ్యూజియంలోని వస్తువులను సందర్శకులు నిరభ్యంతరంగా ముట్టుకోవచ్చు. మనీలా సమీపంలోని 'మకాటీ, పసాజీ సిటీ'లకు సెల్ఫీ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్‌గా పేరుంది. ఎందుకంటే ఈ నగర ప్రజలు ప్రపంచంలోనే అత్యధికంగా సెల్ఫీలు దిగుతారు. ఈ పేరు సార్థకం చేసుకునేందుకే మనీలాలో సెల్ఫీ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. అయితే పిల్లలూ..! నిర్వాహకులు ఇచ్చే ప్రత్యేక పాదరక్షలతోనే ఈ మ్యూజియంలోకి వెళ్ళాలి. బొమ్మలు పాడవకుండా ఉండేందుకే ఈ నియమం పెట్టారు. ★



నేను గీసిన బొమ్మ





ఎస్.గణేష్
6వ తరగతి,
బిపిఎమ్ఎమ్ హైస్కూల్,
విజయనగరం .

పిల్లల్లారా.. రారండి!!

కథలు, కవితలు, మీరు గీసిన బొమ్మలు, చూసిన ప్రదేశాలు, కనిపెట్టిన సైన్సు సంగతుల గురించి రాసి మీపేరు, ఫొటోతో పంపవలసిన మా చిరునామా

చిన్నారి, జీవన, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక,
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఇ మెయిల్ - jeevanapageps@gmail.com



12 రోజుల ముందే కామన్వెల్త్ గేమ్స్‌కు..

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో ఏప్రిల్ 4 నుండి 15 వరకు జరిగే కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొనే భారత బృందం 12 రోజుల ముందే బయలుదేరనుంది. అక్కడి వాతావరణానికి అథ్లెట్లు అలవాటు పడాలనే ఉద్దేశ్యంతో ముందే పంపుతున్నట్లు క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ శుక్రవారం తెలియజేశారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒసి) 21మంది అధికారులతోపాటు 296 మంది అథ్లెట్లకు మాత్రమే క్రీడా సమాఖ్య తరపున ఖర్చులు భరించనుంది.



ఆఫ్ఘనిస్తాన్ జట్టు సంచలనం సృష్టించింది. లీగ్ దశలో ఆశించిన స్థాయిలో రాణించని జట్టు సూపర్-6 మ్యాచ్‌లలో చెలరేగి ఆడింది. తొలి మ్యాచ్‌లో పటిష్ట వెస్టిండీస్‌ను ఓడించగా... ఆఖరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొంది ప్రపంచకప్‌కు అర్హత సాధించింది.

ఆఫ్ఘనిస్తాన్ సాధించెన్...

ఐర్లాండ్‌పై గెలుపుతో ప్రపంచకప్‌కు క్వాలిఫై

(ప్రజాశక్తి-స్పోర్ట్స్ డెస్క్)

ఆఫ్ఘనిస్తాన్ జట్టు అంచనాలను తారుమారు చేస్తూ ఐసీసీ ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఇంతకుముందే వెస్టిండీస్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించగా... ఈ విజయంతో సూపర్-6 రెండు విజయాలను నమోదు చేసుకొని 6 పాయింట్లు సాధించి రెండోస్థానంలో నిలవడంతో వచ్చే ఏడాది నిర్వహించే ఐసీసీ ప్రపంచకప్‌కు అర్హత సాధించిన చివరిజట్టుగా నిలిచింది.

శుక్రవారం ఐర్లాండ్‌తో జరిగిన ఆఖరి సూపర్-6 మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు గెలుపొందింది. ఇప్పటికే విండీస్‌పై సూపర్-6లో గెలిచిన ఆఫ్ఘన్... నేడు ఐర్లాండ్‌కు షాక్ ఇచ్చింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 209 పరుగులు మాత్రమే చేసింది. ఆఫ్ఘన్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడంతో ఐరిష్ జట్టు భారీస్కోర్ సాధించలేక పోయింది. ఆ జట్టులో అత్యధికంగా స్టెర్లింగ్ 55, నీల్ ఒబ్రయిన్ 36 పరుగులు మాత్రమే చేశారు. ఆ జట్టు యువ స్పిన్నర్ రషీద్ ఖాన్ 3, జర్దాన్ 2 వికెట్లు పడగొట్టారు. 210 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు 49.1 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 213 పరుగులు చేసి గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వికెట్ కీపర్ మహ్మద్ షహజాద్ (54), గుల్బుద్దీన్ నైబ్ (45), అస్గర్ 39(నాటౌట్) పరుగులు చేసి ఆ జట్టును గెలిపించారు.



వరణుడి రాకతో ఓడిన జింబాబ్వే

గురువారం జింబాబ్వే-యుఎఇల మధ్య మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు 3 పరుగుల తేడాతో యుఎఇ చేతిలో ఓటమిపాలైంది. యుఎఇ జట్టు 7 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసిన అనంతరం వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. దీంతో జింబాబ్వే 40 ఓవర్లలో 229 పరుగులు చేయాల్సిందిగా లక్ష్యాన్ని నిర్ణయించారు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆ జట్టు 40 ఓవర్లలో 226 పరుగులు మాత్రమే చేయగల్గింది. డక్ వర్త్ లూయిస్ నిబంధనలకు ఈసారి జింబాబ్వే బలైంది. దీంతో వర్షం కారణంగా గెలవాల్సిన మ్యాచ్‌ను జింబాబ్వే చేజార్చుకొని ప్రపంచక్రికెట్ చరిత్రలో తొలిసారి ప్రపంచకప్ ఆడకుండా నిష్క్రమించింది.

ఐర్లాండ్ ఇన్నింగ్స్...

పోర్టర్‌ఫీల్డ్ (సి) రహ్మత్ (బి) నబి	20
స్టెర్లింగ్ (రనౌట్) (ముజీబ్/నజీబుల్లా	55
బాల్‌బెర్నీ (సి) షెన్వారి (బి) జర్దాన్	36
సిమి సింగ్ (సి) షెహజాద్ (బి) రషీద్‌ఖాన్	15
కెవిన్ ఒబ్రయిన్ (బి) రషీద్‌ఖాన్	41
గ్యారీ విల్సన్ (సి) నజిబుల్లా (బి) జర్దాన్	11
ఆండీ మెక్‌బ్రైన్ (నాటౌట్)	11
బెర్రీ మెక్‌కర్టీ (నాటౌట్)	0
అదనపు పరుగులు	9
మొత్తం (50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి)	**209**

బౌలింగ్...

దౌలత్ జర్దాన్ 10-0-54-2, రహ్మాన్ 10-0-31-0
గుల్బుద్దీన్ నైబ్ 5-0-15-0, మహ్మద్ నబి 9-0-48-1
అష్రఫ్ 6-1-18-0, రషీద్ ఖాన్ 10-0-40-3

ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్...

మహ్మద్ షెహజాద్ (సి) రన్కిన్ (బి) సిమిసింగ్	54
గుల్బుద్దీన్ నైబ్ (సి) ఆండీమెక్ బ్రైన్ (బి) రన్కిన్	45
రహ్మత్ షా (సి) విల్సన్ (బి) సిమిసింగ్	12
షెర్వానీ (సి) విల్సన్ (బి)బెర్రీ మెక్‌కర్టీ	27
మహ్మద్ నబి (సి) ఆండీమెక్ బ్రైన్(బి) సిమిసింగ్	12
అస్గర్ (నాటౌట్)	39
మజీబుల్లా జద్రాన్ (నాటౌట్)	17
అదనపు పరుగులు	7
మొత్తం (49.1 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి)	**213**

బౌలింగ్ : మెక్‌కర్టీ 9.1-0-57-1
టిమ్ ముర్టగ్ 10-0-46-0, రన్కిన్ 10-0-41-1, ఆండీ మెక్‌బ్రైన్ 10-1-38-0, సిమిసింగ్ 10-2-30-3

ఆన్‌లైన్‌లో ఉప్పల్ మ్యాచ్ టిక్కెట్లు

ఏప్రిల్ 9న తొలి మ్యాచ్

హైదరాబాద్ : ఐపీఎల్-2018లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టు ఉప్పల్ మైదానంలో తలపడే 7 మ్యాచ్‌ల టిక్కెట్లను ముందస్తుగా ఆన్‌లైన్‌లో పెట్టారు. భాగ్యనగరంలో మ్యాచ్ చూడాలనుకుంటున్న క్రికెట్ అభిమానులు ఈ మ్యాచ్ టిక్కెట్లను ముందే పొందే వెలుసుబాటు కల్పించింది. టిక్కెట్లను పొందాలనుకునేవారు http://www.sunrisershyderabad.in వెబ్‌సైట్ నుంచి తమకు నచ్చిన మ్యాచ్‌ను బుక్ చేసుకోవచ్చని తెలియజేసింది. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌ల టికెట్ ధరలు రూ.500, రూ.781, రూ.976, రూ.1,171, రూ.2,734, రూ. 3,906లుగా నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో సనరైజర్స్ హైదరాబాద్ జట్టు 7మ్యాచ్‌లలో ఇతరజట్లతో తలపడనుంది.

క్రికెట్


స్కివర్స్ ఆల్‌రౌండ్ ప్రతిభ
ఆసీస్‌పై ఇంగ్లండ్ మహిళాజట్టు గెలుపు

టీ20 ట్రై సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్ మహిళాజట్టు 8 వికెట్ల తేడాతో ఆసీస్‌పై గెలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన బ్యాట్స్‌ఉమన్ స్కివర్స్ అజేయంగా 68 రన్స్ చేయడమే గాక 3 వికెట్లు పడగొట్టి జట్టును గెలిపించింది.

దక్షిణాఫ్రికా-311ఆలౌట్(ఎల్గర్141 నాటౌట్)
ఆస్ట్రేలియా-245/9 (బ్యాంక్రాఫ్ట్ 77, లియాన్47)
మోర్కెల్-4/87, రబాడ-3/81

న్యూజిలాండ్-229/4 (విలియమ్సన్-102, నికొలస్-49 నాటౌట్)
అండర్సన్-3/53, బ్రాడ్-1/37
ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్-58 ఆలౌట్

రెండోరౌండ్లో యుకీ



మియామి : భారత యువ సంచలన టెన్నిస్ ఆటగాడు యుకీ బాంబ్రీ మియామి ఓపెన్‌లో తొలిరౌండ్లో గెలుపొందాడు. శుక్రవారం బోస్నియా-హెడ్జ్‌గోనియాకు చెందిన మీర్జా బేసిక్‌తో తొలిరౌండ్‌లో తలపడి 7-5, 6-3 వరుస సెట్లలో గెలుపొందాడు. 25 ఏళ్ళ బాంబ్రీ ఈ మ్యాచ్‌ను కేవలం ఒక గంటా 34 నిమిషాల్లోనే ముగించాడు. తొలిరౌండ్ విజయం అనంతరం బాంబ్రీ రెండో రౌండ్ మ్యాచ్‌లో అమెరికాకు చెందిన 8వ సీడ్ జాక్‌సాక్‌తో శనివారం తలపడనున్నాడు. ఈ టోర్నీ మెయిన్ డ్రాలో పాల్గొనేం దుకు క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడి అర్హతను పొందాడు. ఇటీవల జరిగిన ఇండియన్‌వేల్స్ టోర్నీలోనూ మూడోరౌండ్ వరకు చేరి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

సౌమ్యజిత్ ఘోష్ సస్పెన్షన్

కోల్‌కత్తా : టేబుల్ టెన్నిస్ ఆటగాడు సౌమ్యజిత్ ఘోష్‌పై టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టిటిఎఫ్‌ఐ) సస్పెన్షన్ వేటు వేసింది. కలకత్తాలోని బరాసత్ పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళ రేప్ కేసు పెట్టిన నేపథ్యంలో అతనిపై ఎఫ్ఐఆర్ కేసు నమోదైంది. దీంతో టేబుల్ టెన్నిస్ సమాఖ్య శుక్రవారం అతనిపై సస్పెన్షన్ వేటు వేయడమే గాకుండా... వచ్చే నెలలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ నుండి కూడా ఘోష్‌ను తప్పించింది. టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ జనరల్ సెక్రటరీ ఎంపి సింగ్ మాట్లాడుతూ ఘోష్‌పై పోలీసుల దర్యాప్తు, కోర్టు తీర్పు తదితర కారణాలతో అతనిపై ఈ సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. 24 ఏళ్ల ఘోష్ 2012, 2016 ఒలింపిక్స్‌లో భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించాడు.

మరో రెండు కాంస్యాలు

- ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్



సిడ్నీ : జూనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్లు రెండోరోజూ అదరగొట్టారు. పురుషుల వ్యక్తిగత విభాగంలో వీవన్ కపూర్(16) కాంస్యంతో పాటు జట్టు బృందంగా మరో కాంస్య పతకాన్ని సాధించింది. భారత్‌కు చెందిన వీవన్ ఇటలీలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ విభాగంలో 18వ స్థానంలో నిలిచాడు. ఫైనల్లో చైనీస్ తైపేకి చెందిన కున్-పియంగ్‌పై గెలుపొందాడు. వీవన్ (113), లక్షయ్ (112), అలీ అమన్ ఇలాహి (103) పాయింట్లతో మొత్తం 328 పాయింట్లతో భారతబృందం మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించారు. ఈ విభాగంలో చైనా 335 పాయింట్లతో స్వర్ణం, 331 పాయింట్లతో ఆస్ట్రేలియా రజిత పతకాలను సాధించాయి. వ్యక్తిగతంగా వీవన్ (113) పాయింట్లు సాధించడం ద్వారా చైనీస్ తైపే షూటర్ (4-3) తేడాతో గెలుపొంది కాంస్య పతకాన్ని పొందాడు.



గుజరాత్‌లో నుండి గుంటూరులో జరుగుతున్న శస్త్రచికిత్సన ప్రత్యక్షప్రసారంలో చూస్తున్న వైద్యులు

గుంటూరు టు గుజరాత్

కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

గుజరాత్ రాష్ట్రంలోని వాపి నగరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ 'ఆర్థోపెడిక్ వైద్యుల మాస్టర్స్ కోర్సు' సదస్సుకు గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి (జిజిహెచ్) నుండి మోకీలు ఆపరేషన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ ఆపరేషన్‌ను నగరంలోని సాయిభాస్కర్ ఆసుపత్రి, ఉన్నతి ఫౌండేషన్, జిజిహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయిభాస్కర్ ఆస్పత్రి ఎమ్‌డి బూసిరెడ్డి నరేంద్రరెడ్డి బృందం ద్వారా 57 ఏళ్ల సుబ్బారావు అనే వ్యక్తికి కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేసిన ఆపరేషన్‌తో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు లభించాయన్నారు. రెండేళ్ల నుండి గుండె ఆపరేషన్లను ప్రభుత్వాస్పత్రికి ప్రయివేటు వైద్యులు స్వచ్ఛందంగా వచ్చి సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇది పేదలకు ఎంతో ఉపకరిస్తోందని పేర్కొన్నారు. వైద్యులు నరేంద్రరెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడి ఆపరేషన్ చేయించుకోవటం వలన అదనంగా 30 ఏళ్లపాటు సమస్యలు రావని చెప్పారు. ముమ్ముందు కాలంలో ప్రభుత్వాస్పత్రిలోనే స్వచ్ఛందంగా చికిత్స చేస్తామని చెప్పారు.

27న కాంగ్రెస్ అవిశ్వాసం

- నోటీసు అందజేసిన మల్లికార్జున ఖర్గే
- పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై ఈనెల 27న కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతోందని పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ లోక్‌సభా పక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే స్పీకర్‌కు నోటీసులు కూడా అందజేశారన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కోసం కాంగ్రెస్ రాజీ లేకుండా పోరాడుతోందన్నా. కోటి సంతకాల సేకరణ, మట్టిసత్యాగ్రహం, ప్రజా బ్యాలెట్, ధర్నాలు, దీక్షలు చేపట్టామని గుర్తు చేశారు. మార్చి 5 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, ఆత్మగౌరవ దీక్షలు చేపట్టామని తెలిపారు. వచ్చే సాధారన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...మొదటి ప్రాధాన్యతగా హోదా అమలు చేస్తుందన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించడంతో టిడిపి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలతో పాటు ఇతర పార్టీలు హోదాపై మాట్లాడటం మొదలు పెట్టాయని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో రూల్ 184 కూడా నోటీసు ఇవ్వగా దాన్ని కూడా చర్చకు రాకుండా మోదీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. అవిశ్వాసంపై మోడీ ప్రభుత్వం నేరగ్రస్థగా మాదిరిగా పారిపోతుందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి శైలజానాథ్, ఉపాధ్యక్షులు సూర్యనాయక్, ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్, లీగల్ సెల్ చైర్మన్ సుందర రామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలను పరిరక్షించాలి

కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి పరిటాల సునీత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బాలల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు వారి పరిరక్షణ బాధ్యత సమాజంలో అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. విజయవాడ మధురానగర్‌లో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్‌సిపిసిఆర్) రాష్ట్ర కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత నాలుగేళ్లకు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఏర్పాటు చేసి, రాజధానిలో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. బాల కార్మికుల విముక్తి, బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా శిశు సంక్షేమ శాఖతోపాటు సమన్వయంగా కృషి చేయాలని కమిషన్ సభ్యులకు సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098కి ఫోన్ చేసి సమాచారమివ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కోడిగుడ్లు, పాలు అందించడంలో అవకతవకలు జరిగితే సమాచారమివ్వాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం అందించడంలో ప్రభుత్వంతో కలసి రావాలని, తగిన తోడ్పాటు అందించాలని కోరారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కె. సునీత, ఏపిఎస్‌సిపిసిఆర్ చైర్ పర్సన్ జి. హైమావతి, కమిషన్ సభ్యులు, ఎన్‌జిఒలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పిజి వైద్య సీట్ల భర్తీకి...

వెయిటేజీయే ప్రామాణికం

- సర్వీస్ కోటా కొనసాగించాలని
- ప్రభుత్వ వైద్యుల డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పిజి మెడికల్ సీట్ల భర్తీ విషయంలో ప్రభుత్వ వైద్యులకు వారి ఎంబిబిఎస్ మార్కుల వెయిటేజీకే ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గతేడాది వరకు రాష్ట్రంలోని పిజి సీట్లలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు క్లినికల్‌లో 30 శాతం, నాన్ క్లినికల్‌లో 50 శాతం రిజర్వేషన్ అమలయ్యేది. ఈ ఏడాది నుంచి తెలుగు రాష్ట్రాలు నేషనల్ పూల్‌లోకి వెళ్ళడంతో మొత్తం పిజి సీట్లలో యాభై శాతం సీట్లు ఆలిండియా కోటా కింద కేటాయిస్తారు. ఇక మిగిలిన యాభై శాతం మాత్రం రాష్ట్రానికి కేటాయించి, స్థానికులకు ప్రాధాన్యత ఇస్తారు. అయితే రాష్ట్రానికి కేటాయించే సీట్లలో ప్రభుత్వ వైద్యుల (ఇన్‌సర్వీస్) నీట్ స్కోర్‌కు మార్కుల వెయిటేజీ కలుపుతారు. ఈమేరకు ఇప్పటికే పిజి మెడికల్ సీట్ల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఆ ప్రకారమే సీట్లను భర్తీ చేయాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి కూడా సూచించింది. ఈ వెయిటేజీ ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వైద్యులకు వారు ఎంబిబిఎస్‌లో ఆ ఏడాది వచ్చిన మార్కులకు 8 శాతం చొప్పున మొత్తం మూడేళ్లకు 24 శాతం మార్కులను నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)లో వచ్చిన మార్కులకు కలుపుతారు. ఇక గిరిజన ప్రాంతాల్లో వైద్యులకు వారి ఎంబిబిఎస్ మార్కులకు ఏడాదికి పది శాతం చొప్పున మూడేళ్లకు 30 శాతం మార్కులు నీట్ మార్కులకు కలుపుతారు. ఈ ప్రకారం ఇన్సెంటివ్ కింద మార్కులను జత చేసిన ప్రభుత్వ వైద్యులు పిజి కోర్సు పూర్తి చేసిన తర్వాత కూడా వారు అదే ప్రాంతంలో తప్పనిసరిగా మూడేళ్ల పాటు సేవలందించాలి. అయితే జూనియర్ డాక్టర్లు, పలువురు కాంట్రాక్ట్ వైద్యులు మార్కుల వెయిటేజీని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే పలువురు కాంట్రాక్ట్ ప్రాతిపదికన గిరిజన ప్రాంతాల్లో మూడేళ్లకు పైగా సేవలందిస్తున్నారు. మూడేళ్లకు పైగా గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్ వైద్యులను క్రమబద్ధీకరిస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ విషయం పై మాజీ వైద్యఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కూడా తప్పక రెగ్యులరైజ్ చేస్తామనే చెప్పినా అవి హామీలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు కనీసం రెగ్యులరైజ్ చేయకపోగా కనీసం పిజి మెడికల్ సీట్లలో ఉన్న రిజర్వేషన్ కోటా కూడా తీసివేశారని కాంట్రాక్ట్ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్నట్లుగానే తమ సర్వీస్ కోటా రిజర్వేషన్ కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

బందరుపోర్టుకు మాస్టర్ ప్లాన్ అవసరం

ముడ వైస్ చైర్మన్ పి.విల్సన్‌బాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (మచిలీపట్నం)

బందరు పోర్టు, ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ ఎంతో అవసరమని మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడ) వైస్ చైర్మన్ పి.విల్సన్‌బాబు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. బందరు పోర్టుతో పాటు ఏరియా అభివృద్ధి చేయడానికి మాస్టర్‌ప్లాన్ రూపొందించే బాధ్యతను హాస్కానింగ్ ఏజెన్సీతో ఒప్పందం కుదిరిందన్నారు. ఏజెన్సీకి చెందిన ప్రతినిధులు వచ్చే సోమవారం నుంచి ఈ ప్రాంతాలను పరిశీలించి అంతర్గత, ప్రాంతాల వారీగా అభివృద్ధి చేసేందుకు నివేదిక రూపొందిస్తారని చెప్పారు. పోర్టు నిర్మాణానికి 5,200 ఎకరాలు కావాలన్నారు. ఇప్పటికే 3 వేల ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూమి పోర్టు డైరెక్టర్‌కు అప్పగించామన్నారు. భూ సమీకరణ ద్వారా 700 ఎకరాలు సేకరించామని పేర్కొన్నారు. మిగిలిన 1,600 ఎకరాలను భూసేకరణ చేయనున్నామని చెప్పారు. వీటి పరిధిలో 800 మంది రైతులు ఉన్నారని, సేకరణ అనంతరం నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం విజయ ప్రైవేట్ బ్యాంకు దగ్గర రుణం తీసుకోనుందన్నారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళిక రూపొందించేలా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసేలా ఏజెన్సీని ఆదేశించామన్నారు.



పొలంలోనే చనిపోయిన శివసూర్య నారాయణ

అప్పుల బాధతో

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - నాదెండ్ల (గుంటూరు జిల్లా)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గుం టూరు జిల్లా నాదెండ్ల మండ లం జేష్టవారి పాలెంలో శుక్రవారం చోటు చేసుకుంది. నాదెండ్ల ఎస్ఐ కె.చంద్రశేఖర్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దావనబోయిన శివసూర్య నారాయణ (51) రెండేళ్లుగా 18 ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి సాగు చేస్తున్నాడు. కౌలు రైతు గుర్తింపు కార్డు లేకపోవడంతో పెట్టుబడి కోసం ప్రయివేటు వ్యక్తుల వద్దే అప్పులు చేశాడు. ఈ క్రమంలో రెండేళ్ల వరుసగా పంట దిగుబడి సరిగా రాక అప్పులే మిగిలాయి. దాదాపు రూ.25 లక్షల అప్పులు తేలడంతో వాటిని తీర్చే మార్గం తెలీలేదు. ఈ నెల 19న ఇంటి నుండి వెళ్లిన శివసూర్యనారాయణ ఇంటికి రాలేదు. ఈ క్రమంలో శుక్రవారం పొలాల్లో అతను పడిపోయి ఉండడాన్ని గమనించిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో కుటుంబీకులు వెళ్లి పరిశీలించారు. మృతదేహం సమీపంలో పురుగుల మందు ఉండడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68